ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
ఆదివారం 27, సెప్టెంబర్ 2026 | 16 పేజీలు

## గోదావరి పుష్కరాల పనులు వేగం

భూసేకరణ, టెండర్లలో జాప్యం వద్దు..
క్షేత్రస్థాయిలో వెంటనే పనులు ప్రారంభించాలి
దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్



2లో..



# ఖనిజ దోపిడీ

2 లో..

బరితెగించిన స్టోన్ క్రషర్లు
మైనింగ్ సారధ్యంలోనే మెటల్ అక్రమ రవాణా
ప్రజలు ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోని పోల్యూషన్ అధికారులు
మనుషులతో పాటు పశువులు, పంటలు సర్వనాశనం
పిండిప్రోలు ప్రజల ఆవేదనని చెత్తబుట్టలో పారేశారు
కాలుష్య నివారణకు చర్యలెక్కడ
నెలకు 3000కి పైగా ట్రక్కుల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు రవాణా
పరిమితులకు మించి అధిక బరువు
ఆర్‌టిఐ వారి మొద్దునిద్ర
రూ.లక్షల మామూళ్ళు చేతులు మారుతున్నట్లు ఆరోపణలు
ఎన్‌జిటి గతంలో ఇచ్చిన ఆదేశాలు బేఖాతర్
అసలీ వ్యాపారానికి అనుమతులెవరిచ్చారు

భద్రాచలం, ప్రభాతవార్త: ఉమ్మడి ఖమ్మం జిల్లాలో స్టోన్ క్రషర్లు ఏస్థాయిలో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇక్కడ ఖనిజ సంపద సహజంగానే ఉండటం మూలంగానే ఈ సదవకాశాలు. ఐతే నానాటికీ ఈ మెటల్ క్రషర్ల విచ్చలవిడితనం మానవాళి మనుగడకు చేటు తెచ్చేదుస్థితికి చేరింది. మైనింగ్ ఆ తర్వాత స్టోన్ ప్రాసెసింగ్ తద్వారా చెలరేగే దుమ్ముధూళి కారణంగా ప్రజల, పశుపక్ష్యాదుల ఆరోగ్యాలు క్షీణించడమే కాకుండా.,అనేక పంటలపైనా కాలుష్య ప్రభావం తీవ్రంగా ఉన్నది. దీంతోపాటు అధిక బరువుతో ఉమ్మడి ఖమ్మం జిల్లాకే కాకుండా.,పొరుగునున్న ఆంధ్రాకి సయితం నిరంతరం రవాణా అవుతున్న కారణంగా రహదారులు పాడైపోవడం.,మితిమీరిన నిర్లక్ష్య వేగంవల్ల సామాన్యుల ప్రాణాలకు గ్యారంటీ లేకపోవడం వంటి సమస్యలెన్నింటినో సమాజం రోజూ భరిస్తున్నది. దినదినగండం నూరేళ్ళాయుష్షు మాదిరి బిక్కుబిక్కుమంటూ బతకాల్సిన పరిస్థితి దాపురించింది. దీనికి అడ్డూ అదుపూ లేదు. ఇదివరలో ఇలాంటి క్వారీల విషయంలో సంబంధిత రాష్ట్రాల పొల్యూషన్ కంట్రోల్..

### 20 ఏళ్ల ఇంటి పన్ను
## రసీదులు ఉంటే రిజిస్ట్రేషన్ చేసేస్తాం



డెత్ ఫ్యామిలీ మెంబర్ లింక్ డాక్యుమెంట్స్ ఏమి అవసరం లేదు....
ఇంటి రిజిస్ట్రేషన్ పై స్పష్టత ఇచ్చిన సబ్ రిజిస్టర్ హేమలత
సబ్ రిజిస్టర్ స్పష్టత చూస్తుంటే 76 జీవో అవసరం లేదనిపిస్తుది

ఇల్లందు,సెప్టెంబర్ 26: గత వారం రోజులుగా ఇంటి రిజిస్ట్రేషన్ విషయంలో నకిలీ మరణ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఫ్యామిలీ మెంబర్ నకిలీ సర్టిఫికెట్ ని సృష్టించి ఒకరి పేరు మీద ఉన్న ఇంటి స్థిరాస్తిని మరొక పేరు మీదికి మార్చిన అంశం విషయంలో అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా చర్చించుకుంటున్నారు. ఉన్నాయి. ఈ విషయంలో ఏ శాఖ వారు ఎంతవరకు బాధ్యులు అనేది ఎవరు తేల్చలేని అంశం. దీనికి తోడు ఎవరికి వారే తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు.

2లో..




2లో..

## భద్రగిరి మార్ట్‌కు ప్రతిష్ఠాత్మక పర్యాటక అవార్డు

భద్రాచలం, ప్రభాతవార్త: గిరిజన ఉత్పత్తులకు మార్కెట్ కల్పిస్తూ, వారి సంప్రదాయ సంస్కృతిని ప్రపంచానికి పరిచయం చేస్తున్న భద్రాచలం ఐటీడీఏకు చెందిన భద్రగిరి మార్ట్ ప్రతిష్ఠాత్మక రాష్ట్రస్థాయి పర్యాటక అవార్డును దక్కించుకుంది. 'బెస్ట్ ఇన్నోవేటివ్ టూరిజం ప్రాజెక్ట్/ప్రొడక్ట్' అవార్డుకు భద్రగిరి మార్ట్ ఎంపికైంది. శనివారం హైదరాబాద్ శిల్పారామంలో జరిగిన ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల్లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా ఐటీడీఏ పీవో బి. రాహుల్ అవార్డును..

బెస్ట్ ఇన్నోవేటివ్ టూరిజం ప్రాజెక్ట్‌గా ఎంపిక..
భట్టి చేతుల మీదుగా అవార్డు స్వీకరణ

2లో..

# భద్రగిరి మార్ట్‌కు ప్రతిష్ఠాత్మక పర్యాటక అవార్డు

మొదటి పేజీ తరువాయి..

స్వీకరించారు. గిరిజన మహిళలు తయారు చేసే అటవీ, ఆర్గానిక్, వ్యవసాయ ఉత్పత్తులకు భద్రగిరి మార్ట్ మార్కెటింగ్ వేదికగా నిలుస్తోంది. చిరుధాన్యాలతో తయారు చేస్తున్న బిస్కెట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇప్పటికే వీటికి ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు లభించగా, మార్ట్ ద్వారా మరింత విస్తృత మార్కెట్ అందుబాటులోకి వచ్చింది. వాట్సాప్, ఆన్‌లైన్ సేవలతో విక్రయాలు, బుకింగ్ సదుపాయాలను కల్పించడంతో దేశ, విదేశాల నుంచి పర్యాటకులు ఉత్పత్తులను కొనుగోలు చేస్తున్నారు.

సంప్రదాయ గిరిజన ఉత్పత్తులను ఆధునిక సాంకేతికతతో అనుసంధానం చేస్తూ భద్రగిరి మార్ట్ వినూత్న పర్యాటక ప్రాజెక్టుగా గుర్తింపు పొందింది. ఇప్పటికే 100 మందికి పైగా గిరిజన మహిళలకు సుస్థిర జీవనోపాధి కల్పించడంలో మార్ట్ కీలక పాత్ర పోషిస్తోంది.

అవార్డు రావడం పట్ల పీవో రాహుల్ హర్షం వ్యక్తం చేస్తూ, భద్రగిరి మార్ట్ అభివృద్ధికి కృషి చేస్తున్న అధికారులు, సిబ్బంది, గిరిజన మహిళలను అభినందించారు. గిరిజన ఉత్పత్తులకు మరింత విస్తృత మార్కెట్ కల్పించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా మార్ట్‌ను మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.

# 20 ఏళ్ల ఇంటి పన్ను రసీదులు ఉంటే రిజిస్ట్రేషన్ చేసేస్తాం

మొదటి పేజీ తరువాయి..

**20 ఏళ్ల ఇంటి పన్ను కడితే రిజిస్ట్రేషన్ చేసేస్తా : సబ్ రిజిస్ట్రార్ హేమలత**

గత వారం రోజులుగా ఒక ఇంటి విషయంలో పత్రికల్లో వస్తున్న కథనాలు తదితర అంశాల పైన సబ్ రిజిస్ట్రార్ హేమలతను వివరణ కోరగా... ఒక వ్యక్తి మున్సిపాలిటీ పంచాయతీ తాను నివాసం ఉంటున్న పరిధిలోని ఆ శాఖల పరిధిలో ఇంటి నిర్మాణం ఉండి 20 ఏళ్ల ఇంటి పన్ను చెల్లించిన రసీదులు ఉంటే ఆ ఇంటిని వారి పేరు మీదికి రిజిస్ట్రేషన్ చేస్తామని ఇల్లందు సబ్ రిజిస్ట్రార్ స్పష్టం చేస్తున్నారు. రిజిస్ట్రేషన్ సమయంలో మాకు సంబంధిత వ్యక్తికి సంబంధించిన వారి కుటుంబ సభ్యులు ఇతర వ్యక్తులకు సంబంధించిన డెత్ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లతో ఎలాంటి సంబంధం లేదని కేవలం ఇంటి పన్ను చెల్లించిన రసీదు తో పాటు మార్పులు చేర్పులు చేసుకున్న రసీదు ఉంటే రిజిస్ట్రేషన్ చేసేస్తామని తెలిపారు.

**76 జీవో నెంబర్ అవసరం లేదా..?**

ఇల్లందు సింగరేణి కోల్ బెల్ట్ ప్రాంతాల్లో ఇంటి రిజిస్ట్రేషన్లు భూ రిజిస్ట్రేషన్లకు సంబంధించి ప్రభుత్వం, ఇటు రాజకీయ నాయకులు, ఇంటి యజమానులు అనేక సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నారు. ఇలాంటి సందర్భంలో 76 జీవోతో సంబంధం లేకుండా ఇంటి రిజిస్ట్రేషన్లు చేయొచ్చు అనేది చెప్పకనే చెబుతున్నట్టుగా ఉంది. 20 ఏళ్లకు పైబడి ఎవరైతే సంబంధిత మున్సిపాలిటీ లేదా పంచాయతీ కార్యాలయాల్లో ఇంటి పన్ను చెల్లిస్తే ఆ ఇంటిని ఆ వ్యక్తి పేరు మీద రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అని సబ్ రిజిస్ట్రార్ స్పష్టం చేయడం ఆశ్చర్యాన్ని గురిచేస్తుంది. సబ్ రిజిస్ట్రార్ ఇచ్చిన వివరణ ప్రకారం ఎవరైనా వారి ఇంటిని రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉందా అనుకుంటా. ఇక అందరూ వారి ఇంటి పన్ను రసీదులను సరిచూసుకొని 20 ఏళ్లకు పైబడి ఎవరైతే ఇంటి పన్ను చెల్లిస్తారు వారు నేరుగా ఇంటి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు

# ఖనిజ దోపిడీ

మొదటి పేజీ తరువాయి..

విభాగాలు నిరంతర తనిఖీలు చేపడుతూ నియంత్రణ చేపట్టాలని జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశించిన విషయం తెలియంది కాదు. అయినా అటు మైనింగ్‌కానీ.,ఎన్‌పిసిబి గానీ.,ఆమాటకొస్తే అసలు జిల్లాకలెక్టర్ గానీ చూసీ చూడనట్లు నటించడం నిజంగా దారుణం. నెలకు గరిష్ఠంగా 250 కి పైగా మెటల్ ట్రక్కులు నిబంధనలకు విరుద్ధంగా ప్రయాణిస్తున్నాయి. రూ.లక్షల నెలవారీ మామూళ్ళు అందరికీ అందుతున్నట్లు తీవ్రస్థాయిలో ఆరోపణలున్నాయి. ఒక్కోలారీ రూ.25 వేలు కట్టి కదలాలట. ఇందుకు ఆధారాలను అడిగితే ఎవరూ ఇవ్వలేరు.,కాకపోతే ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదంటే మరి దాని అర్థమేమిటో వారే శెలవివ్వాలి. పాల్వంచ, భూర్గంపాడు, బేకులపల్లి మండలాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉన్నది. ఈఏడాది మొదట్లో పిండిప్రోలుకు చెందిన రైతులు ఈ అక్రమ మైనింగ్ తదనుగుణ కాలుష్యంమీద పెద్దస్థాయిలో కన్నెర్ర చేశారు. కానీ మళ్ళీ అదే దాష్టీకం. కావేటిగుట్టలు, మైసమ్మగుట్టలు, జింకలగుట్టలు హరించుకుపోతున్నాయి. దీనివల్ల పర్యావరణానికి తీవ్ర విఘాతం కలుగుతున్నది.

**ఇంతకీ అనుమతులున్నాయా**

పెద్దఎత్తున ఇబ్బడిముబ్బడిగా విస్తరిస్తున్న ఈ స్టోన్‌క్రషర్లకు మైనింగ్‌కీ... అసలింతకీ "కాన్సెంట్‌ఫర్ ఎస్టాబ్లిష్‌మెంట్ లేదా కాన్సెంట్ ఫర్ ఆపరేషన్స్" ప్రొసీజర్లలో తాత్కాలికంగా పొందబడిన అనుమతులేవైనా ఉంటే అవి ఫోర్స్‌లో ఉన్నాయా లేక ల్యాప్స్ అయ్యాయా అనేదాన్ని తనిఖీచేసే అధికారులే కరవైపోయారంటే ఆశ్చర్యం కలుగుతుంది. ప్రస్తుత ఆపరేటర్లలో ఎంతమందికి అనుమతులు ఫోర్స్‌లో ఉన్నాయో ఎవరూ చెప్పలేకపోతున్నారు. దీంతోపాటు మరో ప్రధానమైందేమంటే ఈ స్టోన్‌క్రషర్ల ఆపరేటర్లు కాలుష్య నివారణకు తీసుకుంటున్న చర్యలేమిటో అర్ధంకావడంలేదు. ప్రమాదకరమైన స్టోన్ డస్ట్ ని నియంత్రించడానికి వీళ్ళు వైబ్రేటర్ స్క్రీన్లమీద విధిగా జిఐ షీట్లు, క్లాత్‌క్లాడింగ్, హైఎఫిషెన్సీ స్ప్రింక్లర్ల వినియోగం వంటివి అనుసరించాలి. వాస్తవంగా దీనిపై అధికారుల పర్యవేక్షణ ఉన్నదా అనేది అనుమానమే. రహదారుల విధ్వంసం, పంటల సంరక్షణ, గ్రీన్‌బెల్ట్ ఉద్ధరణకు అవసరమైన సమస్త సాంకేతిక చర్యల సంగతేంటో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చెప్పాలి. అంతేకాదు పరిమితికి మించి రవాణా చేస్తే మోటారువాహనాల చట్టంలోని సెక్షన్ 113 ద్వారా ఆర్‌టిఓ పేర్కొన్న గరిష్ఠ స్థూల బరువుకు మించినందుకు శిక్షలుంటాయి.

ఓవర్‌లోడ్ కి గానూ టన్నుకి రూ.2వేల చొప్పున మొత్తంమీద రూ.20వేల దాకా జరిమానా విధించే వీలుంది. ఇకపోతే మైనింగ్ వారుకూడా.., అక్రమంగా ఖనిజాన్ని సేకరించినందుకు దాన్ని తక్షణం స్వాధీనపరచుకుని తదనుగుణ చర్యలు తీసుకోవాలి. ఆ వాహనాలకు ట్రాన్సిట్ పాస్‌లేమిటి, బిల్లులున్నాయా అనేది కనీసం చూడట్లేదనే ఆరోపణలున్నాయి. తెలంగాణా మైనింగ్ వెబ్‌సైట్లో 2026/2027 సంవత్సరానికి గానూ మెటల్, మైనర్ మినరల్స్ గ్రావెల్ వంటి రవాణా అంశాలను మొక్కుబడిగా పొందుపరిచారు తప్ప., ఉమ్మడి ఖమ్మం జిల్లాల పరిధిలో నిత్యం రవాణా అవుతున్న భారీ ట్రక్కులు ఏ క్వారీనుంచి లోడ్ అవుతున్నాయి, ఎక్కడికి వెళుతున్నాయి అనే వివరాలను మాత్రం అందులో చూపకుండా జాగ్రత్త పడటం గమనార్హం. ఆదివారం సాయంత్రం భద్రాచలంలో ఒక పెట్రోల్ బంకువద్ద నిలిచి ఉన్న ఈ మెటల్ వాహనాలను గమనించినప్పుడు అవెంత మితిమీరిన బరువుతో వెళుతున్నాయో అర్ధమైంది. ఈ అంశంమీద రేపటినుంచి మరిన్ని ఆసక్తికర అంశాలతో కూడిన విషయాల్ని అందించడం జరుగుతుంది.

# గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పోలీస్ ఫ్యామిలీ క్వార్టర్స్‌లో అన్నదానం

**పోలీస్ కుటుంబాలతో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**గణేష్ విగ్రహ ఊరేగింపులో పాల్గొన్న పోలీస్ సిబ్బంది**

**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.**

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఖమ్మం పోలీస్ ఫ్యామిలీ క్వార్టర్స్‌లో పోలీస్ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా పోలీస్ కుటుంబాలు ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని పోలీస్ కమిషనర్‌తో పాటు పోలీస్ అధికారులు సందర్శించి, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పాల్గొని, పోలీసు సిబ్బందికి మరియు వారి కుటుంబ సభ్యులకు స్వయంగా భోజనాలు వడ్డించారు. పోలీస్ కుటుంబాలతో కలిసి గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనడం ద్వారా సిబ్బందిలో ఆత్మీయత, కుటుంబ భావన మరింత బలపడుతుందని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. గణేష్ విగ్రహ ఊరేగింపులో పాల్గొన్న పోలీస్ సిబ్బందిపది రోజులుగా గణేష్ నవరాత్రుల బందోబస్త్ విధులలో వున్న పోలీస్ సిబ్బంది ఈ రోజు గణేష్ నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన గణేష్ విగ్రహ శోభాయాత్రలో పోలీస్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో సాగిన శోభాయాత్రలో పోలీస్ సిబ్బంది పాల్గొని, ఉత్సవాల నిర్వహణలో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమంలో ఇంటిలిజెన్స్ ఏసీపీ రామానుజం, అడిషనల్ డీసీపీ రామానుజం, ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి, విజయబాబు, టౌన్ ఏసీపీ రమణమూర్తి, రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, ఎస్బి ఏసీపీ మహేష్, సర్వర్, శ్రీనివాసులు, ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, ఆర్ ఐ లు కామరాజు, సురేష్, అప్పలనాయుడు, సాంబశివరావు, సిఐ లు పాల్గొన్నారు.



# గోదావరి పుష్కరాల పనులకు వేగం

**కొత్తగూడెం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:**

గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని చేపట్టిన టైర్2, టైర్3 అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ అధికారులను ఆదేశించారు. పుష్కరాల ఏర్పాట్లు, అభివృద్ధి పనుల పురోగతిపై శనివారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఐడీఓసీలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్ అంకిత్ పాల్గొన్నారు. భూసేకరణ, టెండర్ల ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా అవసరమైన చర్యలు చేపట్టి పనులను క్షేత్రస్థాయిలో వెంటనే ప్రారంభించాలని శైలజ రామయ్యర్ సూచించారు. పుష్కరాల పనులను అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని, నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. భద్రాచలంలో పుష్కర ఘాట్లు, ఆలయాల అభివృద్ధి, రోడ్ల విస్తరణ, భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చేపడుతున్న పనుల పురోగతిని కలెక్టర్ అంకిత్ వివరించారు. అవసరమైన భూమిని సంబంధిత శాఖలకు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, టెండర్లు పూర్తయిన పనులను ఆలస్యం లేకుండా ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ శాఖల సమన్వయంతో పుష్కరాల అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేస్తామని కలెక్టర్ వివరించారు.

# విబిజిరాంజీ వర్క్ షాప్ నుండి సర్పంచులు బాయ్ కాట్

**దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 26) :**

దుమ్ముగూడెం మండలంలోని గంగోలు గ్రామం వద్ద జరిగిన వి బి జి రాంజీ వర్క్ షాప్ నుండి మండలంలోని సర్పంచులు బాయ్ కాట్ చేశారు గత కొన్ని రోజులుగా దుమ్ముగూడెం ఎంపీఓ కు సర్పంచులకు గ్రామపంచాయతీ నిధులు చెల్లింపుల విషయంలో వివాదం తలెత్తింది ఎంపీడీవో జోక్యం చేసుకొని వివాదాన్ని పరిష్కరించాలని సర్పంచులు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు తనకు ఆరోగ్యం సరిగా లేనందున సోమవారం మాట్లాడదామంటూ ఎంపీడీవో సర్పంచులకు తెలిపారు ఇదిఇలా ఉండగా శనివారం జరిగిన వి బి జి రాంజీ వర్క్ షాప్ లో ఎంపీడీవో హాజరయ్యి సమస్యలను పరిష్కరించకపోవడంతో వర్క్ షాప్ నుండి సర్పంచులు బాయ్ కాట్ చేశారు.

# కలెక్టరేట్ వద్ద ధర్నాకు తరలి రండి

**దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 26)**

అక్టోబర్ 5 న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ఎదుట మహా ధర్నాకు ఆదివాసి ఉద్యోగులు యువత తరలిరావాలని ఆదివాసి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు శనివారం దుమ్ముగూడెం మండలంలో నరసాపురం గ్రామం వద్ద ఆదివాసి ఉపాధ్యాయులతో కలిసి మహా ధర్నా కరపత్రాలను విడుదల చేశారు ఈ సందర్భంగా ఆదివాసి నాయకులు మాట్లాడుతూ ఆదివాసి సమాజం హక్కుల కోసం రిజర్వేషన్ ఫలాలు కోసం ఆదివాసి నిరుద్యోగ యువతి యువకులు ఉద్యమించక తప్పదని జీవో నెంబర్ 3 పటిష్ట అమలు కోసం ప్రభుత్వాలతో పోరాడి ఉద్యోగ ఫలాలు దక్కించుకోవాలని వారు పిలుపునిచ్చారు ఆదివాసిలు ఉద్యోగాలు పొందడంలో విఫలం అవుతున్నారని జీవో నెంబర్ 3 ప్రకారం ఉద్యమించి ఉద్యోగ ఫలాలను సాధించాలని అక్టోబర్ 5న జరిగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ముట్టడికి ఆదివాసి సమాజం యువతి యువకులు కదిలి రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏటిఏ రాష్ట్ర అధ్యక్షుడు కల్లూరి జయబాబు ఏ ఎస్ పి జిల్లా అధ్యక్షుడు సోంది మల్లు దొర సర్పంచ్ కుర్సం రవి మట్ట వెంకటేష్ కల్లూరి భద్రయ్య తెల్లం నాగేశ్వరావు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రపంచ బధిరుల దినోత్సవం సందర్భంగా న్యాయ అవగాహన సదస్సు

**ప్రభాతవార్త గాంధీ చౌక్ సెప్టెంబర్ 26:**

ప్రపంచ బధిరుల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పి. దేవి మానస జ్యోతి నివాస్ అంధుల బధిరుల పాఠశాలను సందర్శించి విద్యార్థులకు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగుల హక్కుల చట్టం–2016, న్యాయ సేవాధికార సంస్థల చట్టం గురించి వివరించారు. దివ్యాంగులకు అందుబాటులో ఉండే సమాచార, కమ్యూనికేషన్ సదుపాయాలు, వివక్ష లేకుండా విద్య, ఉపాధి అవకాశాలు, సమాజంలో సమాన భాగస్వామ్యం కల్పించడం యొక్క ప్రాధాన్యాన్ని తెలియజేశారు. న్యాయపరమైన సమస్యలు ఎదురైతే జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించి ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని చెప్పారు. వివిధ రంగాల్లో దివ్యాంగులు సాధించిన విజయాల నుంచి స్ఫూర్తి పొంది, ఆత్మవిశ్వాసంతో తమ లక్ష్యాలను సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, సంకేత భాషా అనువాదకులు పాల్గొన్నారు.

# సీతారాంపురంలో భారీ దొంగతనం

**సుమారు 40 లక్షలకు పైగా మాయం**
**16 తులాల బంగారం కిలో వెండి**
**నగదు ఎత్తుకెళ్లిన దుండగులు**
**క్లూస్ టీం పరిశీలన**
**వరుస దొంగతనాలతో**
**భయాందోళన చెందుతున్న గ్రామస్తులు**





కారేపల్లి సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

ఇంట్లో ఎవరూ లేరని గుర్తించిన దొంగలు ఇంటి తలుపులు పగలగొట్టి సుమారు 40 లక్షల రూపాయల బంగారం వెండి నగదు దొంగలు ఎత్తుకెళ్లిన సంఘటన సింగరేణి మండలం సీతారాంపురం గ్రామంలో చోటు చేసుకుంది. ఇటీవల కాలంలో సీతారాంపురం గ్రామ పరిధిలో వరుసగా సుమారు 10 కి పైగా దొంగతనాలు జరిగాయని వాటిని నియంత్రించడంలో సరైన చర్యలు తీసుకోకపోవడంతో వరుస దొంగతనాలకు అవకాశం కల్పించినట్లు అవుతుందని స్థానికులు తెలిపారు. దీనికి సంబంధించి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి మండల పరిధిలోని సీతారాంపురం గ్రామానికి చెందిన ఉప్పునూరి వెంకట్ రెడ్డి ఇంట్లో ఎవరి లేని సమయం తెలుసుకొని దొంగలు ఇంటి తలుపులు పగలగొట్టి కబోర్డ్ లో ఉన్న 16 తులాల బంగారం కిలోకి పైగా వెండి వస్తువులు నగదు దోచుకెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న క్లూస్ టీం సంఘటన స్థలానికి వచ్చి వేలిముద్రల సేకరించిన తో పాటు పరిసరాలను పరిశీలించారు. ఇంటి యజమాని వెంకట్ రెడ్డి నాలుగు రోజుల క్రితం 24 గంటల కడుపునొప్పి రావడంత ఖమ్మంలో వైద్య చికిత్స పొందుతున్నారు. కుటుంబ సభ్యులు కూడా ఆస్పత్రిలోనే ఉన్న క్రమంలో శుక్రవారం రాత్రి దొంగలు భారీ దొంగతనానికి పథకం వేసినట్లు తెలుస్తుంది. ఇంటి ప్రక్కనే వెల్డింగ్ రాడ్ తో గల నిచ్చెన సహకారంతో ఇంటి పైకి వెళ్లి దొంగతనానికి పాల్పడినట్లు తెలుస్తుంది. శనివారం ఉదయం కుటుంబ సభ్యులు ఇంటికి వచ్చి చూస్తే సరికి గదిలో తలుపు పగలు కొట్టడంతో పాటు సామాన్లు చెల్లాచెదురుగా వడవేసి ఉండటం గమనించారు. దీనికి సంబంధించి కారేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ విషయం కారేపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

# తల్లాడ లో ఘనంగా ఐలమ్మ జయంతి వేడుకలు





తల్లాడ సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

మండల కేంద్రమైన తల్లాడ లో వీరనారి చిట్యాల చిట్యాల ఐలమ్మ ఐలమ్మ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ టీ కరుణాకర్ రెడ్డి ఎంపీడీవో కార్యాలయంలో అంబటి శ్రీధర్ రాజు గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దుండేటి వీరారెడ్డి ఐలమ్మ చిత్రపటాలకు నివాళులర్పించారు స్వాతంత్ర పోరాటంలో నిరంకుశ పాలనపై ఆమె చేసిన త్యాగాలను వివరించారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఆర్ శ్రీహరి కృష్ణ రెవిన్యూ సిబ్బంది స్టాలిన్ వెంకట్ వెంకటకృష్ణ హనుమంతరావు గురవయ్య విజయ్ మమత నూర్జహాన్ ప్రమీల ఆంజనేయులు స్వప్న నాయకులు పగడాల లచ్చిరెడ్డి కోదూరు రాము మారెళ్ళ మల్లికార్జునరావు తాళ్ల జోసెఫ్ పాల్గొన్నారు

# చేయూత లబ్ధిదారుల పత్రాల తనిఖీ



తల్లాడ సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో చేయూత పథకం కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల పత్రాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ శనివారం తనిఖీ చేశారు ఎంపీడీవో అంబటి శ్రీధర్ రాజు స్పెషలాఫీసర్ ఎంపీ తాజుద్దీన్లు పరిశీలిస్తుండగా ఆక్స్మికంగా తనిఖీ చేసి పలు సూచనలు చేశారు ప్రక్రియ సమాధానంగా నిర్వహించాలని కోరారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు ద్వారా సిబ్బంది పాల్గొన్నారు

# లక్ష్మీనగరం గ్రామంలో విషాదం
## రోజుల వ్యవధిలోనే తండ్రి కొడుకు మృతి

దుమ్ముగూడెం :ప్రభాతవార్త (సెప్టెంబర్ 26)



లక్ష్మీనగరం గ్రామంలో తీవ్ర విషాదం అలుముకుంది కొద్ది రోజుల వ్యవధిలోనే ఒకే ఇంట్లో తండ్రి కొడుకులు మృతి చెందారు వివరాల్లోకెళ్తే ఈనెల 14వ తేదీన లక్ష్మీనగరం గ్రామానికి చెందిన మద్ది రామిరెడ్డి (50) అనే వ్యక్తి ఇసుక లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు అదే ఇంట్లో మరో విషాదం చోటుచేసుకుంది మృతుడు మద్ది రాము రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో తీవ్ర మనస్థాపంతో ఉన్న అతని తండ్రి మద్ది సోమిరెడ్డి (75) శనివారం మృతి చెందాడు దీంతో ఆ కుటుంబంతోపాటు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి కొంతకాలంగా అనారోగ్యంతో ఉన్న సోమిరెడ్డి కుటుంబాన్ని పోషించే కొడుకు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో మానసికంగా కృంగిపోయాడు దీంతో అతని ఆరోగ్యం విషమించడంతో శనివారం మృతి చెందాడు

# కొండముచ్చు దాడిలో ఎలక్ట్రిషన్‌కు గాయం

కల్లూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవా ర్త

పట్టణంలో కొండముచ్చుల సంచారం ప్రజలను భయాందోళనకు గురిచేస్తోంది. తాజాగా కల్లూరు మెయిన్‌రోడ్డులో విద్యుత్ పనులు చేస్తున్న ఓ ఎలక్ట్రిషన్‌పై కొండముచ్చు అకస్మాత్తుగా దాడి చేయడంతో అతడి చేతికి తీవ్ర గాయాలయ్యాయి. ఊహించని విధంగా జరిగిన ఈ ఘటనతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో కొండముచ్చులు సంచరిస్తున్నప్పటికీ వాటి నియంత్రణకు సంబంధిత అధికారులు,మున్సిపల్ పాలకవర్గం తగిన చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారులు, నివాస ప్రాంతాలు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాల్లోనే కొండముచ్చులు సంచరిస్తుండటంతో ప్రజలు, ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు బయటకు రావాలంటే భయపడాల్సి న పరిస్థితి నెలకొందని అంటున్నారు. ఇప్పటికే పలువురు కొండముచ్చుల దాడులకు గురవుతున్నప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపకపోవడంపై ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇంకెందరు గాయపడాలి? ఏదైనా ప్రాణనష్టం జరిగే వరకు అధికారులు స్పందించరా? అంటూ కల్లూరు పట్టణ ప్రజలు, మేధావులు, విద్యార్థులు చర్చించుకుంటున్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ అధికారులు, అటవీశాఖ అధికారులు సమన్వయంతో కొండముచ్చుల నియంత్రణకు తక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. సమస్యను నిర్లక్ష్యం చేయకుండా శాశ్వత పరిష్కార మార్గాలను అన్వేషించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



# నేరాలు-దారుణాలు

## ఆధ్యాత్మిక వాతావరణం మధ్య మహా అన్నదానం.



.అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 26:

మండల కేంద్రంలోని బుడగు బజారులో గణనాథుడి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గణనాథుడిని దర్శించుకున్న అనంతరం భక్తులు పెద్ద సంఖ్యలో అన్నప్రసాద కార్యక్రమానికి తరలివచ్చి స్వామివారి ప్రసాదాన్ని భక్తితో స్వీకరించారు.అన్నం పరబ్రహ్మ స్వరూపం,భక్తితో సమర్పించిన అన్నప్రసాదం స్వామివారి ఆశీస్సులతో సమానమనే భావనతో నిర్వాహకులు భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. చిన్నా,పెద్దా అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరికీ ప్రేమాభిమానాలతో భోజనం వడ్డించడం భక్తులను ఆకట్టుకుంది.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బుడగు బజార్ బీబీఆర్ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.క్రమపద్ధతిలో భక్తులను అన్నదాన ప్రాంగణంలోకి అనుమతిస్తూ,అందరికీ సౌకర్యవంతంగా ప్రసాదం అందేలా నిర్వాహకులు చర్యలు చేపట్టారు.భగవంతుడికి పూజ చేయడం ఎంత పవిత్రమో,ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం కూడా అంతే పవిత్రమని,అన్నదానం ద్వారా గణనాథుడి ఆశీస్సులను పొందడం మా అదృష్టం అంటూ నిర్వాహకులు పేర్కొన్నారు. అన్నప్రసాదం స్వీకరించే ప్రతి భక్తుడి ముఖంలో కనిపించే సంతృప్తే మా సేవకు అసలైన ఫలితమని బీబీఆర్ కమిటీ సభ్యులు తెలిపారు.

## భార్యపై కత్తిపీటతో దాడి చేసిన భర్త
## పరిస్థితి విషమం ఖమ్మం హాస్పిటల్ కు తరలింపు

నేలకొండపల్లి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:



కుటుంబ తగాదాల నేపథ్యంలో భర్త ఆగ్రహంతో దారుణంకు పాల్పడ్డాడు. భార్య పై కత్తిపీట తో దాడి చేసి గాయపరిచిన ఘటన మండలం లో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పైనంపల్లి గ్రామానికి చెందిన సిద్దెల వీరలక్ష్మి (25) కి తిరుమలాయపాలెం మండలం లోని బీరోలు గ్రామానికి చెందిన నరసింహారావుతో వివాహమైంది. వారికి ఇరువురు పిల్లలు ఉన్నారు. కొంత కాలంగా భార్యభర్తల మధ్య తరుచూ గొడవలు జరుగుతున్నాయి. దీంతో కుటుంబ కలహాల కారణంగా గత పది రోజుల క్రితం తల్లిదండ్రుల నివాసమైన పైనంపల్లి గ్రామానికి వచ్చి ఇక్కడే ఉంటోంది. ఈ నేపథ్యంలో శనివారం భర్త నరసింహారావు తన భార్య వద్దకు వచ్చి ఘర్షణకు దిగాడు. ఈ క్రమంలో కోపోద్రిక్తుడై ఆమె కూరగాయలు కోస్తుండగా.. అదే కత్తిపీటను తీసుకుని మెడ పై బలంగా దాడి చేశాడు. దీంతో తీవ్ర గాయాలైన వీరలక్ష్మి నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ లో ప్రథమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం హాస్పిటల్ కు తరలించారు. దాడి చేసిన భర్త ను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.






# చాకలి ఐలమ్మ పోరాట పటిమ నేటితరానికి స్ఫూర్తిదాయకం

## జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.

ఖమ్మం కలెక్టరేట్ సెప్టెంబర్ 26: (ప్రభాతవార్త)



సమాజంలోని అసమానతలకు ఎదురొడ్డి, వెట్టిచాకిరి, దోపిడీకి వ్యతిరేకంగా నిర్భయంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని శనివారం ఖమ్మం, వైరా రోడ్డులోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సమీపంలో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకల్లో కలెక్టర్ పాల్గొని, చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, సామాజిక అసమానతలను ప్రశ్నిస్తూ అణగారిన వర్గాల హక్కుల కోసం చాకలి ఐలమ్మ ధైర్యంగా పోరాడారని తెలిపారు. జమీందారుల పాలనలో కొనసాగిన వెట్టిచాకిరి, దోపిడీకి వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం ప్రజల్లో చైతన్యాన్ని నింపిందన్నారు. చాకలి ఐలమ్మ సామాజిక సేవకురాలిగా, భూ పోరాటం, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తనదైన పాత్రను పోషించి చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని కలెక్టర్ పేర్కొన్నారు. ఆమె పోరాట పటిమ, ధైర్యసాహసాలు మహిళా శక్తికి ప్రతీకగా నిలిచాయని, నేటి తరానికి కూడా ఆమె జీవితం ఆదర్శప్రాయమని అన్నారు. సమాజ హితం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను, వారి సేవలను భవిష్యత్ తరాలకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తోందని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచిన చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, మహిళా శక్తిని చాటి చెప్పారని కలెక్టర్ అన్నారు. ఆమె ఆశయాలు, పోరాట విలువలను స్మరించుకుంటూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిణి జి. జ్యోతి, బిసి సంఘ నాయకులు తుపాకుల ఎలగొండ స్వామి, జక్కుల వెంకట రమణ, కొత్తకొండ శ్రీలక్షి  ్మి, తమ్మారపు బ్రహ్మయ్య, సట్టు వెంకటేశ్వర్లు, తెనాలి వీరబాబు, మాచర్ల వేలాద్రి, పగిడల కృష్ణవేణి, కణతాల నరసింహారావు, హరిప్రసాద్, వట్టికోట అప్పారావు, వల్లపు సోమరాజు, అమరగాని వెంకటేశ్వర్లు, లింగబోయిన పుల్లారావు, వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయ సిబ్బంది, బిసి కుల సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు. చాకలి ఐలమ్మ 131 వ జయంతి పురస్కరించుకొని ఖమ్మం కలెక్టరేట్లో లోని సమావేశ మందిరంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి రామ్మూర్తి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# ఖమ్మం కాలవ ఒడ్డు గుంటు మల్లేశ్వర స్వామి దేవస్థానం షాపుల వేలం

ప్రభాతవార్త గాంధీ చౌక్:



ఖమ్మం కాల్వొడ్డు గుంటు మల్లేశ్వర స్వామి దేవస్థానం నందు ఐదు షాపులు, కొబ్బరి చిప్పల సేకరణ, పూల షాపులకు వేలం దేవాదాయ పరిశీలకు రాలు ఆర్. సమతా మరియు, ఆలయ కార్య నిర్వహణ అధికారి చుందూరి రామకోటేశ్వరావు ఆధ్వర్యంలో నిష్పాక్షి  కంగా, అందరి మధ్యలో నిర్వహించడం జరిగింది. ఈ వేలం పాటలో ఔత్సాహికులు ఉత్సాహంగా వేలంలో పాల్గొని షాపులను దక్కించుకున్నారు గత సంవత్సరానీ కన్నా ఈ సంవత్సరం వేలంలో అధికంగా దుకాణాలను పాడుకోవడం వల్ల దేవస్థానానికి, గత సంవత్సరానికన్నా ఆదాయం కూడా పెరిగిందని ఈవో అభిప్రాయపడ్డారు. దేవస్థానం పాలకమండలి సభ్యులు మాడిశెట్టి మదన్ మోహన్, డి. వీరభద్రరావు, ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణ శర్మ, దేవాలయ సిబ్బంది తోట హర వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# బాలింతలకు సీమంత వేడుక: అంగన్వాడీలకు సన్మానం

ఖమ్మం అర్బన్, సెక్టెంబర్ 26(ప్రభాత వార్త ) ఖమ్మం కార్పొరేషన్ 2,4 డివిజన్ లలోని బాలింతలకు సీమంతాలు, అంగన్వాడీ లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. శనివారం పాండురంగాపురం ప్రభుత్వ పాఠశాలలో 2,4 కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, దండా జ్యోతి రెడ్డి వారి స్వంత ఖర్చు తో పలువురు గర్భిణీలకు సంప్రదాయబద్ధంగా సీమంతం నిర్వహించడంతో పాటు, పిల్లలకు పౌష్టికాహారం అందిస్తూ విద్యా బుద్దులు నేర్పిస్తు, అటు సమాజానికి కూడ నిరంతరం సేవనందిస్తున్న అర్బన్ సి డి పి ఓ భద్రమ్మ కు, అంగన్వాడీ టీచర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా సి డి పి ఓ భద్రమ్మ మాట్లాడుతూ..స్థానిక ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ప్రజాప్రతినిధులు ఈ లాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయులని కొనియాడారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమాజంలో ప్రాథమిక ఆరోగ్య పరిరక్షణలో, పిల్లల ఎదుగుదలలో అంగన్వాడీ టీచర్ల పాత్ర వెలకట్టలేనిదని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సేవలు అందిస్తున్న అంగన్వాడీ ఉపాధ్యాయులను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అంగన్వాడీ సూపర్వైజర్లు, ఏఎన్ఎమ్‌లు, ఆశా కార్యకర్తలు, గర్భిణులు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# ప్రపంచ పర్యాటక దినోత్సవం

ఖమ్మం కలెక్టరేట్ సెప్టెంబర్ 26: (ప్రభాతవార్త)

ప్రకృతి ఒడిలో సేద దీరుతూ పర్యావరణం పై అవగాహన పెంచుకునేందుకు ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఒక వేదిక అయింది శనివారం జిల్లా పర్యటన శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆదేశానుసారం ఖమ్మం సోషల్ వెల్ఫేర్ పాఠశాల బాలికలను పులిగుండాల ఎకో ప్రాజెక్టు కు టూర్ తీసుకొని వెళ్లి అక్కడ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఎకో టూరిజంలో ఫారెస్ట్ లోకి ట్రాకింగ్ తీసుకెళ్లడం జరిగింది. వారికి పులి గుండాల ఎకో ప్రాజెక్టు విశిష్టతను అక్కడ ఉన్న మొక్కలు, జంతువులు గురించి పర్యావరణం గురించి మరియు, ప్లాస్టిక్ వంటి వ్యర్థ పదార్థాల వల్ల పర్యావరణం కు అటవీ జంతువులకు జరిగే నష్టాన్ని పిల్లలకు అధికారులు వివరించారు. ఇలాంటి టూర్లు వల్ల పిల్లలకు మానసిక ప్రశాంతతకు. ఏకాగ్రతకు ఉపయోగపడుతుందని తెలిపారు. మనం నివసిస్తున్నటువంటి ప్రాంతం నుండి వేరే ప్రాంతంలోకి వెళ్లి అక్కడ ఉన్నటువంటి విశేషాలను తెలుసుకోవడమే టూరిజం అని దీని ద్వారా కొత్త విషయాలు తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలు ట్రిక్కింగ్ మంచిగా సంతోషంగా గడిపారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా పర్యటక్షక అధికారి సుమన్ చక్రవర్తి, తల్లాడ ఫారెస్ట్ రేంజ్ అధికారి ఉమ, సెక్షన్ఆఫీసర్ కవిత, బీట్ ఆఫీసర్ కేశవరావు. సోషల్ వెల్ఫేర్ విద్యార్థుల స్టాఫ్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.




# తనికెళ్ళ గ్రామంలో డీఎంఅండ్‌హెచ్ఓ ఆకస్మిక తనిఖీ

ఖమ్మం వైద్య విభాగం, సెప్టెంబర్26(ప్రభాత వార్త )

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. డి. రామారావు శనివారం తనికెళ్ళ గ్రామంలో విస్తృతంగా పర్యటించి, పల్లె దవాఖానాను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పల్లె దవాఖానాలో అందుతున్న వైద్య సేవలు, రికార్డుల నిర్వహణ, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల అమలు, టీకా కార్యక్రమం (యూ ఐ పి ) తదితర అంశాలను పరిశీలించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు నిరంతరం అందేలా సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని డీఎంఅండ్‌హెచ్ఓ ఆదేశించారు. అనంతరం ఎస్ సి ఎస్ సి హాస్టల్‌ను సందర్శించి విద్యార్థులకు అందుతున్న వసతులు, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ముఖ్యంగా బాలికలకు హెచ్ పి వి హెచ్ పి వి టీకా ప్రాధాన్యతను వివరించి, సర్వైకల్ క్యాన్సర్ నివారణలో హెచ్ పి వి వ్యాక్సిన్ ఉపయోగకరంగా ఉంటుందని అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల కిచెన్ రూమ్‌ను పరిశీలించి పరిశుభ్రత, ఆహార తయారీ విధానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల ప్రజావాణిలో స్వీకరించిన గ్రీవెన్స్ పిటిషన్లపై ఏ టి ఆర్ (ఏ టి ఆర్ ) ను వెంటనే సమర్పించాలని సిబ్బందిని ఆదేశించారు. కుక్క కాటు, నెలవారి నివేదికలను, నిర్ణీత సమయంలో జిల్లా ఆఫీసులో సమర్పించాలని సూచించారు. అవసరమైన సందర్భాల్లో గర్భిణులను సకాలంలో గవర్నమెంట్ ఆసుపత్రికి రిఫర్ చేయాలని, సూచించారు, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను సాధించేందుకు క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేసి, ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలని డీఎంఅండ్‌హెచ్ఓ డా. డి. రామారావు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్య, ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# నేడే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం

## కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## జిల్లా కాంగ్రెస్ నాయకులు

## బాలగంగాధర్ తిలక్

ప్రభాతవార్త గాంధీ చౌక్ సెప్టెంబర్ 26:

ఖమ్మం నగరంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు సూచన మేరకుసీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ కార్యక్రమం కలదు, రేపు అనగా ఆదివారం (27 92026) తేదీన 17వ డివిజన్ ఉదయం 10:30 నిమిషాలకు శ్రీనివాస్ నగర్ కాలవకట్ట లబ్ధిదారి ఇంటిదగ్గర ప్రారంభం అవుతుంది. 27డివిజన్ 10:45 నిమిషాలకు, 28 డివిజన్ 11:00, గంటలకు29 డివిజన్ 11:30 నిమిషాలకు, 31 డివిజన్11:55 నిమిషములకు, 33డివిజన్ 12గంటలకు, 34డివిజన్ 12:15 నిమిషాలకు, 35 డివిజన్ 12:30 నిమిషాలకు, 47 డివిజన్ 12:40 నిమిషాలకు, 46వ డివిజన్ 12:50 నిమిషాలకు, 48 డివిజన్ ఒంటిగంట 05 నిమిషాలకు సాయిబాబా గుడి ఎదురుగా ముగుస్తుంది.... జిల్లా గ్రంథాలయ చైర్మన్ లీదీ ఖాదర్ బాబా, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్లగర్ల హనుమంతరావు చేతుల మీద చెక్కులు పంపిణీ చేస్తారు ఈ కార్యక్రమంలో ఖమ్మం అర్బన్ జిల్లా అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ నాగండ్ల దీపక్ చౌదరి, నగరపాలక సంస్థ మాజీ మేయర్ పునుకొల్లు నీరజ, మరియు మాజీ డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార్ పాల్గొంటారని యర్రం బాలగంగాధర్ తిలక్ తెలిపారు. లబ్ధిదారుల ఇంటి దగ్గరికి వచ్చి చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుందనీ, చెక్కులు స్వీకరించేందుకు సకాలంలో లబ్ధిదారులు ఇంటిదగ్గర ఉండవలసిందిగా విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సకాలంలో కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాల్సిందిగా తిలక్ ఆహ్వానించారు.




# ఆత్మగౌరవానికి ప్రతీక.. ఐలమ్మ

**అణచివేతను ఎదిరించిన వీరనారి**

**పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకం**

**సింగరేణి డైరెక్టర్ ఎల్.వి.సూర్యనారాయణ**

కొత్తగూడెం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:

భూమి, భుక్తి, హక్కుల కోసం అణచివేతను ధిక్కరించి పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని సింగరేణి ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. హెచ్ఆర్డీ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన కార్యక్రమంలో ఐలమ్మ



చిత్రపటానికి సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు నివాళులర్పించారు. తెలంగాణ రైతాంగ ఉద్యమంలో ఐలమ్మ పోషించిన పాత్రను ఈ సందర్భంగా సింగరేణి అధికారులు, కార్మిక సంఘాల నాయకులు గుర్తుచేశారు. భూస్వామ్య దోపిడీ, వెట్టి చాకిరీ, అణచివేతకు వ్యతిరేకంగా ఆమె నిలిచిన తీరు తెలంగాణ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని డైరెక్టర్ ఎల్.వి.సూర్యనారాయణ పేర్కొన్నారు. హక్కుల కోసం నిలబడిన ధైర్యం.. అన్యాయాన్ని ఎదిరించిన ఆత్మగౌరవం ఐలమ్మ జీవితానికి ప్రధాన గుర్తింపుగా నిలిచాయని ఆయన అన్నారు. సమాజంలో అన్యాయం ఎక్కడ కనిపించినా ప్రశ్నించే తత్వాన్ని ఐలమ్మ పోరాటం నేర్పిందని పేర్కొన్నారు. పేదలు, రైతులు, మహిళలకు ఆమె జీవితం స్ఫూర్తిదాయకమన్నారు. సింగరేణి వ్యాప్తంగా ఐలమ్మ జయంతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో జీఎం కే.అజయ్‌కుమార్, జీఎం ఏ.మనోహర్, ఏఐటీయూసీ నాయకులు ఎస్.రాము, ఐఎన్‌టీయూసీ నాయకులు ఎస్.పీతాంబరరావు, సీఎంఓఏఐ ఉపాధ్యక్షుడు కేశవరావు, పలువురు జనరల్ మేనేజర్లు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## సీఎంఓను కలిసిన ఐఎన్‌టీయూసీ నేత క్రాంతికుమార్

రుద్రంపూర్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:



సత్తుపల్లి సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు అత్యవసర వైద్య సేవలు మెరుగుపరచాలని ఐఎన్‌టీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి తీగల క్రాంతికుమార్ కోరారు. ఈ మేరకు కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన ఆసుపత్రి కార్యాలయంలో చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్‌రాజ్‌ను ఆయన, పోగుల నాగేశ్వరరావుతో కలిసి మర్యాద పూర్వకంగా కలిశారు. సత్తుపల్లి డిస్పెన్సరీని ఆధునికీకరించడంతో పాటు గైనకాలజిస్ట్ వైద్యురాలిని నియమించాలని కోరారు. ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో సత్తుపల్లిలోని ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులను అక్కడి నుంచే ఖమ్మం, హైదరాబాద్, విజయవాడలోని కార్పొరేట్ హయ్యర్ రెఫరల్ ఆస్పత్రులకు తరలించే విధానాన్ని పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. డాక్టర్ కిరణ్‌రాజ్ సానుకూలంగా స్పందిస్తూ.. సమస్యను సింగరేణి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం

**ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి:**

**కలెక్టర్ అంకిత్**

కొత్తగూడెం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:



భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. శనివారం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. 1940–44 మధ్య కాలంలో విస్నూర్‌లో దేశ్‌ముఖ్‌లు, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా ఆమె ధైర్యంగా పోరాడారని, తెలంగాణ రైతాంగ పోరాటంలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి మహిళల్లో స్ఫూర్తిని నింపారని పేర్కొన్నారు. మహనీయుల చరిత్రను భావితరాలకు అందించడంతో పాటు, వారి ఆశయాలకు అనుగుణంగా సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లి ఆమె ఆశయాల సాధనకు కృషి చేయాలని అన్నారు. ఐలమ్మ పోరాటాలు, ఆశయాలను ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి పి. విజయలక్ష్మి, జిల్లా అధికారులు, బీసీ సంఘాల నాయకులు నేరెళ్ల రమేష్, అజిత్ కుమార్, కే వంశీ, పి కొండల్, పి శంకర్, ఎన్ మల్లయ్య, ఎన్ మోహన్ రావు, కొదుమూరి సత్యనారాయణ, జి సత్యనారాయణ తదితరులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ ప్రజల హక్కులు, భూమి, భుక్తి, విముక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటాన్ని అధికారులు స్మరించుకున్నారు. భూస్వామ్య దోపిడీ, వెట్టిచాకిరీ, అన్యాయాలకు వ్యతిరేకంగా ఆమె చూపిన ధైర్యం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ ఇ. శ్రీనివాస్ మాట్లాడుతూ... అణగారిన వర్గాల హక్కుల కోసం చాకలి ఐలమ్మ నిర్భయంగా పోరాడారని, ఆమె త్యాగాలు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. సమాజంలో సమానత్వం, న్యాయం, ఆత్మగౌరవం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ ఆమె ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ ఇ. శ్రీనివాస్, డీసీఆర్‌బీ సీఐ రాజు, ఆర్ఐ ఎంటీఓ సుధాకర్, ఆర్ఐ వెల్ఫేర్ కృష్ణారావు, ఆర్ఎస్ఐ ఎర్ర నాయుడు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జీఎం కార్యాలయంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

రుద్రంపూర్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:

సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏరియా జీఎం సీహెచ్ వెంకటరమణ ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భూమి, భుక్తి, హక్కుల కోసం, భూస్వామ్య దోపిడీ, వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా ఐలమ్మ చేసిన పోరాటం చిరస్మరణీయమన్నారు. ఆమె ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజంలో అన్యాయాలను ఎదుర్కోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ జె.గట్టయ్య, ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్, ఎస్ఓటు జీఎం ఎం.గోవిందరావు, వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.




## జనసేన తెలంగాణ ఆర్గనైజింగ్ సెక్రటరీగా గడల శ్రీనివాసరావు

**సంస్థాగత బలోపేతంపై జనసేన ఫోకస్**

కొత్తగూడెం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:

తెలంగాణలో పార్టీని క్షేత్రస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు మరింత బలోపేతం చేసే దిశగా జనసేన పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. పార్టీ తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా డాక్టర్ గడల శ్రీనివాసరావును నియమించింది. గ్రామస్థాయి నుంచి పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేయడం, పార్టీ శ్రేణుల మధ్య సమన్వయం పెంచడం, రాష్ట్రవ్యాప్తంగా సంస్థాగత కార్యక్రమాలను విస్తృతం చేయడంలో ఆయన కీలకంగా వ్యవహరించనున్నారు. గతంలో తెలంగాణ రాష్ట్ర



ఆరోగ్య శాఖ పరిధిలో రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ హోదాలో స్టేట్ అడ్మినిస్ట్రేషన్ బాధ్యతలు నిర్వహించిన అనుభవం గడల శ్రీనివాసరావుకు ఉంది. పరిపాలనా రంగంలో ఆయనకున్న అనుభవాన్ని పార్టీ సంస్థాగత నిర్మాణానికి వినియోగించుకునేలా జనసేన నాయకత్వం ఈ బాధ్యతలను అప్పగించింది. ఆయన నియామకంతో తెలంగాణలో పార్టీ సంస్థాగత కార్యక్రమాలకు మరింత ఊపం వస్తుందని, పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసేలా కార్యాచరణ వేగవంతమవుతుందని జనసేన వర్గాలు పేర్కొన్నాయి.

# ప్రజా దరఖాస్తులు నిర్ణీత గడువులో పరిష్కరించాలి

### తొలి విడత భూ రీసర్వే పారదర్శకంగా నిర్వహించాలి

### ఎర్రుపాలెం మధిర మండలాల్లో పర్యటించిన కలెక్టర్ దివాకర టిఎస్

మధిర, సెప్టెంబరు26 ప్రభాతవా

ప్రజలకు ప్రభుత్వ సేవలు పారదర్శకంగా, వేగవంతంగా అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శనివారం మధిర నియోజకవర్గంలో ఎర్రుపాలెం మధిర మండలాల్లో ఆయన పర్యటించారు. తొలుత ఎర్రుపాలెం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి, కార్యాలయ పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి మండల పరిధిలోని మొలుగుమాడు గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద నిర్వహించిన రీసర్వే వివరాలు, డేటా ఎంట్రీ పక్రియను పరిశీలించారు. రీసర్వే అనంతరం రైతులకు నూతన పాసుపుస్తకాల జారీ ప్రక్రియపై అధికారులతో చర్చించి సూచనలు చేశారు. ఎర్రుపాలెం మండలంలో మొదటి విడుదలతో ఐదు గ్రామాలలో చేపడుతున్న భూ సర్వే పంచనామ పత్రాలు, కంప్యూటర్ డెటా ఎంట్రీ విధానంను పరిశీలించారు. సర్వే ప్రక్రియలో ఎలాంటి అపోహలకు తావులేకుండా రైతుల సమక్షంలోనే ప్రతి అంశాన్ని పరిశీలించి నమోదు





చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమ పురోగతిపై ఆరా తీశారు. ఓటరు జాబితాల సవరణ ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనామిలిస్, మ్యాపింగ్ కాని ఓటర్ల వివరాలను బిఎల్ఓ లు యాప్ లో నమోదు చేసే విధానం, ప్రత్యక్షంగా హియరింగ్ కు హాజరైన ఓటర్ల కు ఎదురై సమస్యలను పరిషార్కంలో ఎలాంటి లోటుపాట్లు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న వివిధ దస్త్రాలు, స్లాట్ బుకింగ్, రిజిస్ట్రేషన్లు, సాదా బైనామా దరఖాస్తులు, భూ భారతి దరఖాస్తుల స్థితిగతులను సమీక్షించారు. ప్రజల సమస్యల సంబంధించిన దరఖాస్తులను సాధ్యమైనంత వరకు మండల స్థాయిలోనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని, ప్రజలు జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే సేవలు అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. మండల కార్యాలయాలకు వచ్చే ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులో పరిష్కరించి ప్రజల ఇబ్బందులను తగ్గించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మధిర మండలంలో కలెక్టర్ : అనంతరం మధిర మండలంలోని దెందుకూరు గ్రామంలో రైల్వే మూడవ లైను వలన పలు రైతులకు పోలాలకు వెళ్ళే రోడ్డు ఇబ్బందుల విషయమై రైల్వే అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కారానికి సూచనలు ఇచ్చి, తగువిధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, మధిర మండల తహసీల్దారు రాళ్ల బండి రాంబాబు, ఎర్రుపాలెం మండల తహసీల్దార్ సునీత ఎలిజబెత్, డిప్యూటీ తహసీల్దార్ జ్యోతి, ఆర్ఐ శిరీష, సర్వేయర్ రాజశేఖర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంలో కాలయాపన తగదు

బోనకల్, ప్రభాతవార్త : ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో కాలయాపన తగదని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ అన్నారు శనివారం నాడు మండల కేంద్రంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు తదనంతరం ముఖ్యమంత్రి , డిప్యూటీ సీఎం ప్రభుత్వ అధికారులు జరిపిన చర్చలో చేసుకున్న ఒప్పందాల మేరకు సంబంధిత జీవోలు విడుదల చేయడంలో కాలయాపన తగదని, పెండింగ్ లో ఉన్న మిగతా డి ఏ లను కూడా ఇవ్వాలని, జేఏసీ చర్చల్లో జరిగిన ఒప్పందం ప్రకారం రెండు డి ఏ లను విడుదల చేస్తూ సంబంధిత జీవోలను విడుదల చేయాలని, పెండింగ్ బిల్లు



సత్వర పరిష్కారానికై ప్రతినెల 2000 వేల కోట్లు కేటాయించాలని, , పి ఆర్ సి రిపోర్టును వెంటనే కమిటీ సమర్పించే విధంగా తగిన సూచనలు చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు పరచుటకై కమిటీని వేయాలని, బీసీ గురుకుల టైం టేబుల్ మార్చాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం బేసిక్ పై ఇవ్వాలని, ఉపాధ్యాయులపై బోధ నేతర పని ఒత్తిడిని తగ్గించాలని, గురుకుల ఉపాధ్యాయులకు జీరో వన్ జీరో హెడ్ ద్వారా వేతనాలు ఇవ్వాలని, కేర్ టేకర్స్ ను నియమించాలని, హెల్త్ కార్డులు హెచ్ ఎస్ హాస్పిటల్ లో అమలయ్యే విధంగా సంబంధిత ఆసుపత్రులకు తగిన మార్గదర్శకాలు విడుదల చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు సదాబాబు,, మండల అధ్యక్షులు చిన్న రంగారావు, మండల ఉపాధ్యక్షులు పి గోపాలరావు,, మండల ఉపాధ్యక్షురాలు కె. సౌభాగ్య లక్ష్మి, మండల కోశాధికారి పి నరసింహారావు, నరేంద్ర సింహ సీనియర్ నాయకులు నాగ మహేష్, ఉపాధ్యాయులు హరికృష్ణ, ఎం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

**బోనకల్, ప్రభాత వార్త :**

✓ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అంతోటి. తిరుపతి రావు ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ లింగంనేని నళిని శ్రీ అధ్యక్షతన ఐలమ్మ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ నళిని శ్రీ మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో ఒక గొప్ప మహిళా యోధురాలు ధైర్యానికి మరియు ఆత్మ గౌరవానికి ప్రత్యేకగా నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించాము చిట్యాల ఐలమ్మ తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రలో ప్రముఖ మహిళా, నిజాం పాలన కాలంలో, గ్రామీణ ప్రజలు భూస్వాముల పెత్తనం, వెట్టిచాకిరి, అధిక పన్నులు మరియు అనేక రకాల సామాజిక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నా అటువంటి పరిస్థితుల్లో తన హక్కుల కోసం అన్యాయానికి



వ్యతిరేకంగా ఐలమ్మ ధైర్యంగా నిలబడ్డారు ఐలమ్మకు చెందిన భూమిపై భూస్వామ్య శక్తులు హక్కు సాధించడానికి ప్రయత్నించినప్పుడు ఆమె వెనక్కి తగ్గలేదు తన భూమిని కాపాడుకోవడానికి ఆమె చేసిన పోరాటం ప్రజల్లో ధైర్యాన్ని నింపింది ఆమె పోరాటం కేవలం తన కుటుంబం కోసం మాత్రమే కాకుండా అన్యాయాన్ని ఎదుర్కొంటున్న సామాజిక ప్రజల ఆత్మగౌరాణి పతేగా మారింది. భూస్వాముల పెత్తందారి విధానాలకు వ్యతిరేకంగా భూమికోసం, భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడారు. ఈ పోరాటంలో ఆమె ముందుండి భూస్వామ్య దోపిడీ వెట్టిచాకిరి మరి సామాజిక న్యాయాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్య పెరిగేలాగా ఆమె పోరాటం ప్రత్యేక ప్రాథమిక పొందింది ఆమె స్ఫూర్తిగా తీసుకొని మహిళలు అనేక ఉద్యమాలలో పాల్గొన్నారు. చాకలి ఐలమ్మ జీవితం నుంచి మన ముఖ్యంగా నాలుగు విషయాలు నేర్చుకోవాలి ఒకటి అన్యాయాన్ని ప్రశ్నించాలి రెండు మన హక్కులను తెలుసుకోవాలి మూడు కష్టాలు వచ్చినప్పుడు ధైర్యంగా నిలబడాలి నాలుగు సమాజంలో సమానత్వం ఆత్మగౌరం కోసం కృషి చేయాలి. ఆమె ఒక స్ఫూర్తి అణగారిని ప్రజల హక్కుల కోసం తన ఆత్మ వరం కోసం ధైర్యంగా నిలబడిన తెలంగాణ వీరనారి. ఐలమ్మ అన్యాయం ముందు తలవంచకూడదు హక్కుల కోసం ధైర్యంగా నిలబడాలని చెప్పేవారు అని తెలియజేశారు.




## చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

### క్రీడాపోటీల ప్రారంభంలో చైర్పర్సన్ సుజాత



మధిర సెప్టెంబర్ 26 ప్రభాతవా

రాష్ట్ర ప్రభుత్వం విద్య క్రీడలలో అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత స్థితిలోకి ఎదగాలని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత అన్నారు. శనివారం మధిర పట్టణంలోని టీవీఎం పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జీఎఫ్) ఆధ్వర్యంలో



మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయఈ పోటీలను ప్రారంభించిన చైర్ పర్సన్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య తోపాటు క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులను యువతను ప్రోత్సహిస్తుందని ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకొని చదువుతోపాటు క్రీడల్లో తమ ప్రతిభను చాటాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం వివిధ విభాగాలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ఆమె బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె. శామ్యూల్ పాల్, కౌన్సిలర్ నగరికంటి రాజేశ్వరి, టౌన్ ఎస్ ఐ నవిత, కాంగ్రెస్ నాయకులు మిరియాల వెంకటరమణ గుప్తా, పాటిబండ్ల సత్యంబాబు, సామినేని రామనాథం సూర్యదేవర కోటేశ్వరరావు, పిఈటి చిన్ని, ఉపాధ్యాయులు, పీటీలు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## మామ పై అల్లుడు గొడ్డలితో దాడి... పరారి లో నిందుతులు

చింతకాని ప్రభాతవార్త సెప్టెంబర్ 26

బిడ్డా ను ఇచ్చిన మామపై అల్లుడు గొడ్డలితో దాడి చేసిన సంఘటన మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామంలో శనివారం చోటు చేసుకుంది పోలీసులు తెలిపిన వివరాలు మేరకు లచ్చగూడెం గ్రామానికి చెందిన షేక్ ఉద్దండు సాహెబ్ తన కూతురును ఇదే గ్రామానికి చెందిన తన మేనల్లుడు అయిన షేక్ మేరా సాహెబ్ కి ఇచ్చి వివాహం చేశాడని వారు తెలిపారు మేరా సాయబ్ అతని భార్యకు గత కొంతకాలం నుంచి పరస్పర విభేదాలు రావడంతో భర్త ను విడిచి ఆమె తన తండ్రి వద్ద పుట్టింటికి వెళ్ళిపోయింది ఈ క్రమంలో కోపం పెంచుకున్న మేనల్లుడు షేక్ మేరా సాహెబ్ కూతుర్ ను కాపురానికి పంపే విషయమై మామ ఊ ద్దండ్ సాయబు అభ్యంతరం చెప్తున్నాడని ఆగ్రహంతో మేరా సాహెబ్ శనివారం భార్య పుట్టింటికి వెళ్లి ఏకంగా గొడ్డలితోనే దాడి చేశాడు ఈ దాడిలో ఉ ద్దండు కు ఎడమ భుజం పై, చేతి మనికట్టు విరిగిపోయింది దీంతో ఉ ద్దండ్ కేకలు వెయ్యడంతో స్థానికులు రావడంతో వారు పరారయ్యారు ఇట్టి ఘటనపై కుటుంబీకులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందనిఇట్టి పిర్యాదు భాగంగా నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ నరేష్ తెలిపారు

# ఉత్సవాల విజయవంతానికి కృషి చేసిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు

### ఉత్సవ కమిటీ అధ్యక్షులు యెర్రా కామేష్

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:



పదకొండు రోజుల పాటు అత్యంత భక్తి శ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలు జరుపుకుని, నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నామని గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, న్యాయవాది యెర్రా కామేష్ అన్నారు. శనివారం స్థానిక భజనమందిర్ సమీపం లోని వివేకానంద స్కూల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కుల,మతాలకు అతీతంగా జరుగుతున్న ఈ పండుగను, సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటూ చిన్నా, పెద్దా తేడా లేకుండా గణనాధునికి ఘనంగా వీడ్కోలు పలికారని పోలీస్ శాఖ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అద్భుతంగా విధులు నిర్వహించారని, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ఎలక్ట్రిసిటీ,రెవెన్యూ ప్రతీ ప్రభుత్వ శాఖ సహకరించడం వల్ల ఈ వేడుకలు ఇంత ఘనంగా నిర్వహించామని పేర్కొన్నారు.. యువత కూడా చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ మాలలు ధరించి ఆధ్యాత్మిక వాతావరణంలో పండుగను జరుపుకోవడం శుభసూచకమని అభినందించారు... గత 37 సంవత్సరాలుగా పట్టణంలో గణేష్ విగ్రహాలకు వీడ్కోలు పలుకుతూ సూపర్ బజార్ వద్ద ఏర్పాటు చేస్తున్న వేదిక మరోసారి తన ఆనవాయితీ కొనసాగిస్తూ అద్భుతంగా నిర్వహించడం సంతోషాన్ని కలిగించిందనీ వచ్చే ఏడాది కూడా మరింత శోభాయమానంగా నిర్వహించేందుకు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు ఆంధ్రప్రభ లక్ష్మణ్,ప్రధాన కార్యదర్శి దారా రమేష్,కోశాధికారి వందనపు శ్రీధర్, కుడిక్యాల సమ్మయ్య,మెరుగు చింటేశ్వర్,నాగుల రవికుమార్,కూసనా సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# కారుకొండ బౌద్ధారామాల సందర్శ ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా విద్యార్థుల హెరిటేజ్ వాక్

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:



ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా శ్రీ రామచంద్ర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్), కొత్తగూడెం చరిత్ర శాఖ ఆధ్వర్యంలో హెరిటేజ్ వాక్ నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు కారుకొండలోని ప్రాచీన బౌద్ధారామాలు, గుహాలయాలు, స్థూపాలు, బౌద్ధ అవశేషాలను సందర్శించారు. కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డా. పి. పద్మ జెండా ఊపి ప్రారంభించారు. చారిత్రక, సాంస్కృతిక వారసత్వ సంపదను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. కారుకొండ బౌద్ధ గుహాలయాలు ప్రాచీన శిల్పకళా వైభవానికి నిదర్శనమని అధ్యాపకులు విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో చరిత్ర అధ్యాపకులు డా. జి. మధు, డా. వి. కామేశ్వరరావు, డి. ధర్మారావు, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు నైపుణ్యం.. ఉపాధితో ఆర్థిక స్వావలంబన

### విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:



ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యతో పాటు ఉద్యోగ, ఉపాధికి అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బానోత్ ధర్మానాయక్ సూచించారు. కొత్తగూడెం ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో కోఆర్డినేటర్లు, కౌన్సిలర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు ఉన్నత విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు, ఆర్థిక స్వావలంబన కల్పించే లక్ష్యంతో యూనివర్సిటీ పలు కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. స్టైపెండ్‌తో కూడిన అప్రెంటిస్‌షిప్, మహిళా సాధికారత, ఉద్యోగ నైపుణ్య శిక్షణ, ఫెలోషిప్‌లు, సమతా సహాయ పథకం వంటి కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామీణ, గిరిజన యువతకు ప్రత్యేక నైపుణ్య శిక్షణ అందించి ఉపాధి, స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. విద్యతో నైపుణ్యం.. నైపుణ్యంతో ఉపాధి.. ఉపాధితో ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. అసిస్టెంట్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రెడ్యా నాయక్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పోలారపు పద్మ, ఖమ్మం రీజినల్ కోఆర్డినేటర్ డా. గుగులోత్ వీరన్న, డా. పూర్ణ చంద్రరావు, పాల్వంచ కోఆర్డినేటర్ పారెల్లి శ్రీనివాస్, కొత్తగూడెం కోఆర్డినేటర్ డా. వెంకటేశ్వర్లు, దివ్య రాందాసు పాల్గొన్నారు.

# కారుకొండలో నేడు ప్రపంచ పర్యాటక దినోత్సవం విద్యార్థులకు బహుమతుల ప్రదానం

### పర్యాటక వారసత్వంపై అవగాహన

కొత్తగూడెం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:

ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆదివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం కారుకొండ రామవరం బౌద్ధ గుహల వద్ద ఉదయం 10 గంటలకు వేడుకలు జరగనున్నట్లు జిల్లా పర్యాటక నోడల్ అధికారి బి.అనూష తెలిపారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు. యువ టూరిజం క్లబ్ (వైటీసీ) ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయనున్నారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాల ప్రాధాన్యతను యువత, విద్యార్థులు, ప్రజలకు తెలియజేయడంతో పాటు స్థానిక పర్యాటకాన్ని ప్రోత్సహించడం, చారిత్రక-సాంస్కృతిక వారసత్వ పరిరక్షణపై అవగాహన కల్పించడం కార్యక్రమం లక్ష్యమని అనూష తెలిపారు.

# కేంద్రం మొండి వైఖరి వల్లే సమ్మె అనివార్యమైంది

### బ్యాంక్ ఉద్యోగుల సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాం

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:



బ్యాంకింగ్ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిరక్ష్య వైఖరి వల్లే సమ్మె అనివార్యమై ప్రజల, బ్యాంకు ఉద్యోగులు ఇబ్బందుల్లోకి నెట్టివేయబడుతున్నారని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంక్ ఉద్యోగుల సమస్యలపై యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ చేపట్టిన దేశవ్యాప్త సమ్మెకు సంఘీభావం తెలిపారు, శనివారం మేయర్ మూడ్ గణేష్ తో కలిసి ఎస్బిఐ కొత్తగూడెం బ్రాంచిని సందర్శించి ఉద్యోగులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాలకులు మొండివైఖరి విడనాడి ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించకపోవడంతో ఆర్థిక కార్యకలాపాలు స్తంభించి సామాన్య ప్రజలు, ఖాతాదారులు తీవ్ర అవస్థలు పడాల్సి వస్తోందని మండిపడ్డారు. వారానికి 5 రోజుల పని విధానం అమలుపై ఐబీఏ, యూనియన్ల మధ్య కుదిరిన ఒప్పందాన్ని కేంద్రం గత రెండున్నరేళ్లుగా ఆమోదించకుండా తొక్కిపెట్టడం దుర్మార్గమన్నారు. కార్పొరేట్ శక్తులకు మేలు చేసేలా బ్యాంకింగ్ రంగాన్ని నిర్వీర్యం చేసే చర్యలను కేంద్రం వెంటనే విరమించుకోవాలని, లేనిపక్షంలో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# 28న ఉమ్మడి జిల్లాల ఎస్‌జీఎఫ్ బాక్సింగ్ పోటీలు

### అండర్14, అండర్17 విభాగాల్లో ఎంపికలు

**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం ఉమ్మడి జిల్లాల పరిధిలోని బాక్సింగ్ పోటీలు, ఎంపికలు ఈ నెల 28న నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియం ఎదురుగా ఉన్న సిఈఆర్ క్లబ్ బాక్సింగ్ హాల్‌లో ఉదయం 9 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయి.అండర్14 బాలురు, అండర్17 బాలురు, బాలికల విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నారు. గతంలో సీబీఎస్ఈ , ఐసీఎస్ఈ, ఇస్సో పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు, కేంద్రీయ విద్యాలయ, నవోదయ, విద్యాభారతి పాఠశాలల విద్యార్థులు ఈ ఎంపికలకు అర్హులు కారని నిర్వాహకులు స్పష్టం చేశారు. పాల్గొనే క్రీడాకారులు ప్రధానోపాధ్యాయులు/ప్రిన్సిపల్ అటెస్టేషన్ చేసిన పత్రాల జిరాక్స్, ఎలిజిబిలిటీ ఫారం, బోనఫైడ్ సర్టిఫికెట్, ఆధార్, పి ఈ ఎన్ , గత విద్యా సంవత్సరం ప్రోగ్రెస్ రిపోర్ట్ లేదా మార్కుల మెమో, పాఠశాల ఎస్ జి ఎఫ్ అఫిలియేషన్ ఫీజు రసీదును తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. క్రీడాకారులు నిర్దేశిత సమయానికి అవసరమైన ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని ఎస్జిఎఫ్ కార్యదర్శులు డా. యాస రామారావు, బి. భావ్‌సింగ్ కోరారు. పూర్తి వివరాలకు కోచ్ ఆర్. శ్రీనివాస్: 8309378886ను సంప్రదించాలని తెలిపారు.

# హరిత యోధుడి కుటుంబానికి రూ.2 లక్షల సాయం

### విధి నిర్వహణలో మృతి చెందిన ఎఫ్‌బీవో నవీన్ కుటుంబానికి అండ

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:




విధి నిర్వహణలో అక్రమ విద్యుత్ ఉచ్చుకు గురై మృతి చెందిన చెరువుసింగారం వెస్ట్ బీట్ ఎఫ్‌బీవో బి. నవీన్ కుటుంబానికి ఐఎఫ్ఎస్ బెనివోలెంట్ అండ్ వెల్ఫేర్ ట్రస్ట్ రూ.2 లక్షల ఆర్థిక సాయం ప్రకటించింది. ఇందులో తొలి విడతగా రూ.లక్ష చెక్కును జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ చేతుల మీదుగా నవీన్ తండ్రికి అందజేశారు. మిగిలిన రూ.లక్ష త్వరలో అందజేయనున్నారు. ఈ సందర్భంగా డీఎఫ్ఓ మాట్లాడుతూ... అటవీ సంరక్షణలో విధి నిర్వహిస్తూ ప్రాణాలు కోల్పోయిన నవీన్ త్యాగం చిరస్మరణీయమన్నారు. హరిత యోధుల కుటుంబాలకు కష్టకాలంలో అండగా నిలవడం మానవతా బాధ్యతని పేర్కొన్నారు. నవీన్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఐఎఫ్ఎస్ బెనివోలెంట్ అండ్ వెల్ఫేర్ ట్రస్ట్‌కు అటవీ శాఖ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

# 6వ బెటాలియన్‌లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

### పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం: కమాండెంట్ రమణ

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:

6వ బెటాలియన్ చాతకొండలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కమాండెంట్ పి.సి.వి. రమణ ముఖ్య అతిథిగా పాల్గొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అధికారులు, సిబ్బంది కూడా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ చూపిన ధైర్యసాహసాలు, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం చిరస్మరణీయమన్నారు. ఆమె ఆశయాలు, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. అసిస్టెంట్ కమాండెంట్ బి.మరియ దాసు, ఏఓ సత్యవతి, ఆర్ఐలు సి.హెచ్.వి. శ్రీనివాసరెడ్డి, జి.వి. రామారావు, బి.జానయ్య, ఆర్ఎస్ఐలు, పాల్గొన్నారు.



# పుష్కర పనులకు వేగం పెంచాలి

**శ్రీరామనవమికి ముందే ఆలయ పనులు పూర్తి చేయాలి**

**భక్తులకు ఇబ్బందులు లేకుండా మాడవీధుల అభివృద్ధి**



**భద్రాచలం, సెప్టెంబరు 26(ప్రభాతవార్త):** గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని భద్రాచలంలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట అధికారులను ఆదేశించారు. శనివారం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ మాడవీధులు, చప్పిడి దిగువ రూటు లక్ష్మీ నరసింహస్వామి ఆలయ పరిసరాల్లో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను ఆయన పరిశీలించారు. శ్రీరామనవమికి ముందే ఆలయ అభివృద్ధి పనులు పూర్తి చేయాలన్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనల మేరకు పనులు ప్రణాళికాబద్ధంగా కొనసాగించాలని సూచించారు. దేశ, విదేశాల నుంచి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు మౌలిక వసతుల పనులను సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. భక్తుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా రోడ్డు విస్తరణ పనులు సకాలంలో పూర్తయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో దేవస్థానం ఈవో దామోదర్‌రావు, పీవీటీజీ అధికారి గన్యానాయక్, తహసీల్దార్ రామ్‌కుమార్, ఇన్‌చార్జి ఎంపీడీవో, ఈవో జీపీ శ్రీనివాసరావు, పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ, ఇరిగేషన్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పామ్ యిల్ ట్యాంకర్‌లో ఆయిల్ గోల్ మాల్

**నలుగురు నిందితుల రెస్ట్**

**టౌన్ ఏసిపి రమణమూర్తి**



**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.** ఓ పామ్ ఆయిల్ కంపెనీలో కొందరు ట్యాంకర్ డ్రైవర్లు సిబ్బంది ఆయిల్ ట్యాంకర్ తూకంలో మోసానికి పాల్పడుతూ.. పామాయిల్ ను బయట ఇతర వ్యక్తులకు అమ్మకాలు సాగిస్తున్నారని ఫిర్యాదుతో ఖమ్మం ఖానాపురం హవేలి పోలీసులు శనివారం నలుగురు నిందితులను అరెస్ట్ చేసారు. ఆ వివరాలను ఖమ్మం ఏసిపి ఎస్ వి రమణ మూర్తి ఖానాపురం హవేలీ స్టేషన్ సీఐ భాను ప్రకాష్ తో కలిసి విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సీతానగరం లో గల గోద్రెజ్ ఆగ్రోటెక్ లిమిటెడ్ కంపెనీ ఆర్ బి డి పామ్ ఆయిల్ ప్రతిరోజు పామాయిల్ ట్యాంకర్లను హైదరాబాదులోని కాటేదాన్ జగన్ ఇండస్ట్రీస్ కు రవాణా చేస్తుంటారు. ఈ క్రమంలో ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్ కుట్రజేసి ఇతరులతో కలిసి సరుకును మళ్ళించి అక్రమంగా విక్రయించడం ద్వారా కంపెనీకి ఆర్థిక నష్టం కలిగించాడని పోలీసులకు ఫిర్యాదు రావడంతో దర్యాప్తు చేపట్టారు. మొదట తూకం సమయంలో ట్యాంకర్ లో నింపిన వాటర్ క్యాన్లు, రాళ్ల పెట్టి టాంకర్ బరువు పెంచి చూపించడం, అనంతరం ఆయిల్ నింపే ముందు వాటిని తొలగించి, రవాణా సమయంలో టాంకర్ వ్యాల్యూ ను మేనేజ్ చేసి ఆయిల్ ఇతరులకు విక్రయించేవారు. ఈ క్రమంలో ఈ నెల 22 వ తేదీ రాత్రి ఖమ్మం నగర శివారులో ట్యాంకర్ నుండి ఆయిల్ 31 కేంద్రంలో నింపి కోదాడకు చెందిన వ్యాపారి నిందితులకు ఫోన్పే ద్వారా నగదు చెల్లించడంతో అదుపులోకి తీసుకుని విచారించడంతో విషయం వెలుగు చూసిందని టౌన్ ఏసిపి రమణమూర్తి తెలిపారు. ఈ కేసులో గోద్రెజ్ ఆగ్రో లిమిటెడ్ కంపెనీ మేనేజర్ వకలపూడి రామచంద్ర రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ట్యాంకర్ యజమాని డ్రైవర్ అయిన షేక్ కమురుద్దీన్, కోదాడకు చెందిన ఆయిల్ వ్యాపారి చిద్దెల కనకయ్య, ఆటో యజమాని, డ్రైవర్ అయిన బత్తిని గోపీనాథ్, ఉద్యోగి అయిన దారా శ్రీనివాసరావు లను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ కేసులో మరో ఎనిమిది మంది నిందితులు పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. వీరందరూ గత రెండేళ్లుగా గోద్రెజ్ ఆగ్రో లిమిటెడ్ కంపెనీ నుంచి అక్రమ తూకం మోసంతో ట్యాంకర్లలో అధిక మొత్తంలో పామాయిల్ ఆయిల్ నింపుకొని అక్రమంగా బయట ఇతర వ్యాపారస్తులకు అమ్ముతున్నట్లు తద్వారా లబ్ధి పొందుతున్నట్లు పోలీసులు పేర్కొంటున్నారు. ఈ కేసులో ఒక ఆయిల్ ట్యాంకర్ ను, ఒక ఆటోను, 31 ఆయిల్ క్యాన్లను, 4 మొబైల్ ఫోన్లను 1000 నగదును సీజ్ చేసినట్లు ఏసిపి రమణమూర్తి పేర్కొన్నారు.

# సామిల్ మిల్లులపై దుష్ప్రచారం మానుకోవాలి

**టింబర్ డిపోలు దశాబ్దాల కాలంగా జీవనోపాధి కొనసాగిస్తున్నాయి.**

**విలేకరుల సమావేశంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కురివెళ్ల ప్రవీణ్ కుమార్.**



**ఖమ్మం, సెప్టెంబర్ 26, ప్రభాత వార్త:** సామిల్ మిల్లులపై కొందరు వ్యక్తులు చేస్తున్న దుష్ప్రచారాన్ని మానుకోవాలని, అనేక దశాబ్ద కాలంగా జిల్లా ప్రజలకు సామిల్ యాజమాన్యం తమ సేవలను అందిస్తున్నారని, అటువంటి వారిపై భౌతిక దాడులు చేస్తామని బెదిరింపులకు దిగటం తక్షణమే మానుకోవాలని చాంబర్స్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కురివెళ్ల ప్రవీణ్ కుమార్ అన్నారు. ఖమ్మం గాంధీ చౌక్ లోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కురివెళ్ల ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సోము నరసింహారావు, మాజీ అధ్యక్షులు కొప్పు నరేష్ కుమార్, చిన్ని కృష్ణారావులు మాట్లాడుతూ..శ్రీనివాస్ నగర్ ప్రాంతాలలో గత అనేక దశాబ్దాలుగా సామిల్ టింబర్ డిపోలు కొనసాగుతున్నాయని, జిల్లా ప్రజలకు ఎటువంటి అవసరం వచ్చిన వారి అవసరాలకు అనుగుణంగా కలపను వస్తువులుగా తయారు చేసి అందించే చిన్నపాటి వ్యాపారస్తులపై కావాలని కొంతమంది దుమ్ము, ధూళి పడుతుందని సాకుగా చూపి వ్యక్తిగత దూషణలకు దాడులకు దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై త్వరలో జిల్లాకు చెందిన మంత్రులను, ప్రజాప్రతినిధులను, పోలీస్ అధికారులను కలుస్తా మని తెలిపారు. సామిల్ వ్యాపారులకు అన్ని రకాల అనుమతులు ఉన్నాయ ని, నిర్మాణం చేసేటప్పుడు ఆ ప్రాంతం లో నివాసాలు లేవని, ప్రస్తుతం నివాసాలు ఏర్పా టు చేసుకున్నారని కొందరు కావాలని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వాటిని తక్షణమే మానుకోవాలని లేని పక్షములో చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ విలేఖర్ల సమావేశంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షుడు బత్తిని నరసింహారావు, సహాయ కార్యదర్శి బాదే రమేష్, కోశాధికారి తల్లాడ రమేష్, సెంట్రల్ ఈసీ మెంబర్స్ రాయపూడి రవి, వీ హరీష్,ఎస్ శేషగిరిరావు, పొట్ల రామనాథం,జి వై నరేష్ రవి, సామిల్ అసోసియేషన్ కార్యదర్శి రెడ్డివైన శ్రీనివాసరావు, ఈసీ నెంబర్ తొండల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

**ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 26, ప్రభాత వార్త:**



శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల లో ఖమ్మం జాతీయ సేవా పథకం సెల్ ఆధ్వర్యంలో, మ్యాక్స్ విజన్ ఐ హాస్పిటల్ సహకారంతో తల్లంపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 130 మంది గ్రామస్తులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు అందించారు. శస్త్రచికిత్స అవసరమైన వారిని తదుపరి చికిత్స కోసం ఆసుపత్రికి రిఫర్ చేశారు. తల్లంపాడు గ్రామ సర్పంచ్ అంబేద్కర్ ముఖ్య అతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలను అందించడం సామాజిక బాధ్యతలో భాగమని అన్నారు. విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ద్వారా సేవాభావాన్ని అలవర్చుకుని సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ, ఎన్ఎస్ఎస్ యొక్క స్ఫూర్తితో విద్యార్థులు సమాజ సేవలో చురుకుగా పాల్గొంటున్నారని తెలిపారు. ఇలాంటి ఆరోగ్య శిబిరాలు ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించడంతో పాటు విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను మరింత బలపరుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ వి సుదర్శన్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, డిప్లొమా ఇంచార్జి కృష్ణ ప్రసాద్ ,ప్రోగ్రాం కోఆర్డినేటర్ నరేష్ వాలంటీర్లు, పంచాయతీ కార్యదర్శి సిబ్బంది పాల్గొన్నారు..

## శెట్టిపల్లి అప్పారావు కు నివాళ్ళు తెలిపిన శెట్టి

**ఖమ్మం అర్బన్, సెక్టెంబర్ 26(ప్రభాత వార్త )**



ఎన్కూరు మండలం గార్లొడ్డ గ్రామ నివాసి శెట్టిపల్లి అప్పారావు అనారోగ్య కారణం గా మరణించారు. వారి నివాసంకు వెళ్ళి వారి భౌతికకాయానికి నివాళులు అర్పించిన మున్నూరు కాపు జిల్లా ట్రస్టు బోర్డు చైర్మన్ కనకం జనార్ధనరావు, కార్యదర్శి కనిశెట్టి నర్సయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు, తల్లడ మండల నాయకులు దుగ్గిదేవర వెంకట్ తదితరులు. అనంతరం వారి సోదరులు మున్నూరు కాపు సీనియర్ నాయకులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియచేసారు..

## రెడ్‌క్రాస్ జిల్లా కార్యవర్గానికి 15 మంది ఏకగ్రీవ ఎన్నిక

**31 నామినేషన్లు.. 16 ఉపసంహారణలు**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ ఎన్నికల ప్రక్రియలో కీలక ఘట్టం పూర్తయింది. జిల్లా కార్యవర్గ సభ్యులుగా పోటీ చేసేందుకు మొత్తం 31 మంది నామినేషన్లు దాఖలు చేయగా, 16 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో మిగిలిన 15 మంది అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ జె. సునీత ప్రకటించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన 15 మంది సభ్యులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గంలో కొనసాగనున్నారు. ఎన్నికల ప్రక్రియలో పోటీ లేకుండా సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. తదుపరి కార్యవర్గ సభ్యుల ఎన్నిక/ఎంపిక ప్రక్రియను సోమవారం (28 092026) ఉదయం 11:30 గంటలకు నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నికైన 15 మంది సభ్యులు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియను సంబంధిత నిబంధనలు, ఎన్నికల విధివిధానాలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారి జె. సునీత తెలిపారు.

# మణుగూరులో పర్యటించిన డిప్యూటీ డీఎంహెచ్ వో

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26:**

మణుగూరు మండలంలో డిప్యూటీ డీఎంఅండ్ హెచ్ వో డాక్టర్ శ్రీధర్ శనివారం పర్యటించారు. ఈ పర్యటలో భాగంగా ఆయన మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అశోక్‌నగర్ ఆరోగ్య ఉపకేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాన్ని పరిశీలించారు. పిల్లలకు, గర్భిణులకు సరైన సమయంలో టీకాలు అందించాలని, వ్యాక్సిన్ కోల్డ్ చైన్ సిస్టమ్‌ను



ఖచ్చితంగా పాటించాలని సిబ్బందికి సూచించారు. ఏవైనా వికటించే పరిస్థితులు ఎదురైతే తక్షణమే వైద్యం అందించేందుకు ఏఈ ఎఫ్ఐ కిట్‌లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ల్యాబ్, వార్డు రికార్డులను, రోగుల రిజిస్టర్లను తనిఖీ చేశారు. సిబ్బంది ప్రతిరోజూ సమయపాలన పాటిస్తూ, కేటాయించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ ఉమాదేవి, డీపీఎంవో శ్రీనివాస్, సీహెచ్ వో వీరాస్వామి, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వీరనారి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26:**

తన భూమి హక్కుల కోసం భూస్వామ్య శక్తులకు వ్యతిరేకంగా పోరాడి వీరనారి చాకలి ఐలమ్మ తెలంగాణ రైతాంగ ఉద్యమానికి ఆదర్శంగా నిలిచారని, ఆమె పోరాట స్ఫూర్తి, ఆత్మగౌరవాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో ధైర్యం, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, మహిళా సాధికారతకు చాకలి ఐలమ్మ ప్రతీకగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం డి. వెంకట రామారావు, ఏజీఎం (ఐఈడి) సిహెచ్. రాంబాబు, ఏజీఎం (పర్సనల్) ఎస్. రమేశ్, ఏరియా ఇంజినీర్ వి. మధన్ నాయక్, డిజిఎం



(సివిల్) జి. శివ ప్రసాద్, ఫైనాన్స్ మేనేజర్ పి. రమేశ్, అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26:**

తెలంగాణ వీరనారి, సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను శనివారం మణుగూరు మండల వ్యాప్తంగా పలు సంఘాలు, రాజకీయ పార్టీలు, విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మణుగూరు హనుమాన్ టెంపుల్ వద్ద ఉన్న ఐలమ్మ విగ్రహానికి రజక కుల బాంధవులు, కాంగ్రెస్ పార్టీ, సీపీఐ నాయకులు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చిన్నప్పయ్య ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించగా, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు వక్తలు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పిరినాకి నవీన్,





సీపీఐ పట్టణ, మండల కార్యదర్శులు దుర్గ్యాల సుధాకర్, జక్కుల రాజబాబు, రజక సంఘ నాయకులు ఐలమ్మ సేవలను కొనియాడారు. నాటి నిజాం, రజాకార్ల అరాచకాలకు, భూస్వామ్య వెట్టిచాకిరికి ఎదురొడ్డి భూమి కోసం, భుక్తి కోసం ఐలమ్మ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. మహిళా శక్తికి, ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచిన ఆమె పోరాట స్ఫూర్తితో నేటి యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్, సీపీఐ నాయకులు సోందే కుటుంబరావు, సుజాత, కొత్తపల్లి సీతారాములు, బోశెట్టి సంపత్, రంగు ఆంజనేయులు, కలబోయిన మాధవరావు, గాండ్ల సురేష్, కొలపిన్ని మానస, జీవి, కూచిపూడి బాబు, సీతయ్య, బత్తుల సుజాత, కుంజా రంగయ్య, లోడిగా సత్యనారాయణ, ముక్కెర లక్ష్మణ్, ఘనబోయిన నాగేశ్వరరావు, రజక సంఘ నాయకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్ఎంపీ వైద్యంపై ఫిర్యాదు. రంగంలోకి డిప్యూటీ డీఎంహెచ్ఓ

**అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26:**

ండలంలో ఓ ఆర్ఎంపీ వైద్యుడిపై వచ్చిన ఫిర్యాదు నేపథ్యంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు విచారణ చేపట్టారు. రోగికి అధిక మోతాదులో మందులు, వైద్యం అందించడంతో ఆరోగ్య పరిస్థితి దెబ్బతిన్నట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఫిర్యాదుపై స్పందించిన భద్రాచలం డిప్యూటీ డీఎంహెచ్ఓ శ్రీధర్ సంబంధిత ఆర్ఎంపీ నిర్వాహకుడిని విచారించినట్లు సమాచారం. రోగికి అందించిన చికిత్స, వినియోగించిన మందులు, వాటి మోతాదు, చికిత్సకు సంబంధించిన వివరాలను అధికారులు పరిశీలించినట్లు తెలిసింది. నిబంధనలకు అనుగుణంగానే వైద్యం అందించారా, మందులను అధిక మోతాదులో వినియోగించారా, తదితర అంశాలపై అధికారులు ఆరా తీస్తున్నట్లు సమాచారం. అయితే విచారణ పూర్తయ్యే వరకు ఆరోపణలు నిర్ధారణ కాలేదు. విచారణలో నిబంధనలకు విరుద్ధంగా వైద్యం అందించినట్లు తేలితే సంబంధిత వ్యక్తిపై చట్టప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు వైద్య ఆరోగ్యశాఖ వర్గాలు తెలిపాయి. పూర్తి వివరాలు అధికారుల విచారణ అనంతరం వెల్లడికానున్నాయి.

# అశ్వాపురంలో ఐలమ్మ జయంతి



**అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26:**

తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను అశ్వాపురంలో రజక సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. రజక సంఘం నాయకులు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం అణచివేతకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. మహిళా లోకా నికి ఆమె ఆదర్శప్రాయురాలని కొనియాడారు. ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.




# పిల్లల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలి



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26:**

పిల్లలకు పరిశుభ్రమైన, సురక్షితమైన వాతావరణం కల్పిస్తూ వారి సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని మణుగూరు మండల న్యాయ సేవా కమిటీ చైర్మన్, ప్రథమ శ్రేణి జ్యూడీషియల్ మేజిస్ట్రేట్ కంబపు సూరి రెడ్డి అన్నారు. ఆయన శనివారం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని శివలింగాపురం బాలికల సదనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సదనంలోని గదులు, వంటగది, పరిశుభ్రత, వసతి సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం చిన్నారులతో ముచ్చటించి భోజనం, వైద్యం, విద్య, తాగునీరు, భద్రత తదితర సౌకర్యాలపై ఆరా తీశారు.

చిన్నారులు చదువుపై శ్రద్ధ చూపి ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని, బాలల హక్కుల పరిరక్షణకు న్యాయ సేవా సంస్థలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని తెలిపారు. అనంతరం బాలికలకు మేజిస్ట్రేట్ స్వయంగా భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ అధికారిణి దీప్తి రాణి, న్యాయవాది అంకం సర్వేశ్, లీగల్ సెల్ కోఆర్డినేటర్ రవీందర్, అసిస్టెంట్ కుమారి, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిన్ని గణపయ్యను దర్శించుకున్న ఎస్‌కేటీ గ్రూప్ అధినేత

**అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26:**



అశ్వాపురం లోని బుడుగుబజార్‌లో కొలువుదీరిన చిన్ని గణపయ్య నిమజ్జనానికి బయలుదేరిన సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎస్‌కేటీ గ్రూప్ అధినేత దోసపాటి పిచ్చేశ్వరరావు తన మిత్రబృందంతో కలిసి పాల్గొన్నారు. అనంతరం నిమజ్జనానికి బయలుదేరిన గణనాథుడిని చివరిసారిగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశ్వాపురంలో నిమజ్జనానికి బయలుదేరుతున్న చిన్ని గణపయ్యను దర్శించుకోవడం ఎంతో భక్తి, ఆనందాన్ని కలిగించిందన్నారు. గణనాథుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం భక్తులతో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా జల్ జీవన్ మిషన్ జల మహోత్సవం

**అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26:**

జల్ జీవన్ మిషన్ జల మహోత్సవ వేడుకల్లో భాగంగా నెల్లిపాక గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ముంద్రు వెంకట రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా అందుతున్న తాగునీటి సదుపాయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్ బ్ల్యుఎస్ ఏఈ కిశోర్ మిషన్ భగీరథ ద్వారా అందుతున్న మంచినీటి సరఫరా, తాగునీటి వినియోగం తదితర అంశాలపై గ్రామ ప్రజలకు వివరించారు. సర్పంచ్ రామకృష్ణ మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన, పరిశుభ్రమైన తాగునీరు అందుతున్నదని తెలిపారు. నీటిని వృథా చేయకుండా సక్రమంగా వినియోగించుకోవాలని, భవిష్యత్ తరాలకు నీటి కొరత రాకుండా జల సంరక్షణను ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలక మండలి సభ్యులు, గ్రామ ప్రజలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బతికుండగానే డెత్ సర్టిఫికెట్.. ఎలా జారీ చేశారు?

**సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి: ముద్రగడ**

ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:



బతికున్న వ్యక్తికి డెత్ సర్టిఫికెట్ జారీ చేసిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టీడీపీ ఇల్లందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ డిమాండ్ చేశారు. ఇల్లందు పట్టణంలోని 7వ వార్డుకు చెందిన బొల్లం రాములు బతికుండగానే ఆయన పేరిట డెత్ సర్టిఫికెట్ జారీ కావడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమన్నారు. ప్రభుత్వ శాఖల్లో దళారీ వ్యవస్థ చొరబడి, సంబంధిత వ్యక్తుల ప్రమేయం లేకుండానే వారి వివరాలు, ఫోన్ నంబర్లను ఉపయోగించి ఆన్‌లైన్‌లో ధ్రువపత్రాలు పొందుతున్న ఘటనలు గతంలోనూ వెలుగుచూశాయని వంశీ పేర్కొన్నారు. రాములు వ్యవహారంలోనూ ఇలాంటి అక్రమాలు జరిగాయనే ఆరోపణలు ఉన్నందున అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలన్నారు. డెత్ సర్టిఫికెట్ జారీతో పాటు ఆస్తి బదలాయింపు తదితర వ్యవహారాలు చోటుచేసుకున్నాయనే ఆరోపణలపై కూడా అధికారులు దృష్టి సారించాలని కోరారు. బాధితుడి ప్రమేయం లేకుండా ఆస్తికి సంబంధించిన మార్పులు జరగడం ఆందోళనకరమన్నారు. ధ్రువపత్రాల జారీ, ఆన్‌లైన్ ప్రక్రియ, ఆస్తి బదలాయింపులో ఎవరెవరి పాత్ర ఉందో గుర్తించి, తప్పు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బొల్లం రాములకు న్యాయం జరిగే వరకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ముద్రగడ వంశీ తెలిపారు. ప్రభుత్వ అధికారులు ఈ వ్యవహారంపై పారదర్శకంగా విచారణ జరిపి బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు.

# విమర్శించడం మాని అభివృద్ధి పై దృష్టి సారించండి : బి ఆర్ ఎస్

**రేగా కాంతారావు పర్యటిస్తేనే కాంగ్రెస్ పార్టీ వెన్నులో వణుకు పుడుతుంది.**

**మూడు సంవత్సరాలు గడిచిన కాంగ్రెస్ పార్టీ మండలంలో చేసింది శూన్యం.**

గుండాల సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :



అభివృద్ధి చేయటం చేతకాకనే కాంగ్రెస్ పార్టీ కాంతారావు పర్యటనపై విమర్శలకు దిగిందని విమర్శించడం మానుకొని అభివృద్ధిపై దృష్టి సారించాలని మండల బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్, పార్టీ నాయకులు గడ్డం వీరన్న విమర్శించారు. శనివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 30 నెలలు గడిచిన గుండాల మండలానికి చేసింది మాత్రం శూన్యమని అన్నారు. మండలంలో రేగా కాంతారావు చేసిన అభివృద్ధిపై ఎక్కడైనా చర్చకు సిద్ధమేనని వారు సవాల్ విసిరారు. అభివృద్ధి అంటే కట్టిన వాటిని రిబ్బన్లు కట్ చేయటం కాదని కొత్తగా నిధులు తెచ్చి వాటిని పూర్తిచేసి అప్పుడు ప్రారంభోత్సవాలు చేయాలని సూచించారు. మీరు అభివృద్ధి అని చెప్పుకునే అభివృద్ధి ఏంటంటే రైతులకు కరెంటు ఇవ్వకపోవడం, రైతులకు యూరియా దొరకకపోవడం, రైతులకు రుణమాఫీ కాకపోవడం, రైతులకు రైతుబంధు ఇవ్వకపోవడం ఇదేనా మీ హయాంలో చేస్తున్న అభివృద్ధి అని ప్రశ్నించారు. ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామన్నారు కానీ ఉన్న కల్యాణ లక్ష్మిని తీసేసారు ఇదేనా మీ అభివృద్ధి అని ప్రశ్నించారు. ఇలా చెప్పుకుంటూ పోతే రాష్ట్రంలో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో విఫలమైందని వారు విమర్శించారు. మండలంలో అన్ని రహదారులను అన్ని వాగులపై వంతెనలను మంజూరు చేయించి వాటిని సకాలంలో పూర్తి చేయించిన ఘనత రేగా కాంతారావుకు దక్కుతుందని, విమర్శలు చేసేటప్పుడు మనం ఏం అభివృద్ధి చేశాం ఇప్పటికి ఎంత అభివృద్ధి చేశాం అని మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోవాలని వారు సూచించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ప్నాయ వెంకటేశ్వర్లు గుండాల మండలం నాయకులు గుండాల మండలాన్ని అభివృద్ధి పథంలో నిలపాలని మీరు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేసే విధంగా మీరు ముందుకు పోవాలే తప్ప ప్రతిపక్ష నాయకులు పర్యటన చేస్తే ఆరోపణలకు దిగడం సరైనది కాదని అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని అన్ని విధాలుగా ప్రజలలో ఎండగట్టి కాంగ్రెస్ పార్టీని ఓడించటంలో పార్టీ శ్రేణులు ఒక్కతాటి పైన నిలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పార్టీ అధికార ప్రతినిధి టి రాము, నిట్ట రాములు, తాటి కృష్ణ, జాడి ప్రభాకర్, కుంజ సుధాకర్, బొమ్మెర్ల శ్రీను, జిమ్మిడి సాంబయ్య, గొల్లపల్లి రమేష్, బొమ్మెర్ల పద్మారావు, బొమ్మెర్ల రవి, గూగుల్లోతు ఈరు, వాగ బోయిన బాటయ్య, ఈసం సుధాకర్ ,ధనసరి భాస్కర్, గంగాధరి ప్రమోద్, మొక్క ప్రశాంత్, సల్లూరి సురేష్ పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలలో ఐటీడీఏ డీడీ ఆకస్మిక తనిఖీ

**వారధి అమలు తీరుపై ఆరా..**

**విద్యార్థుల అభ్యసన స్థాయిపై పరిశీలన**

ఇల్లందు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:



గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఇందులో భాగంగా భద్రాచలం ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ చందన, ఏటీడీఓ భారతీదేవితో కలిసి శనివారం ఇల్లందు డివిజన్ పరిధిలోని చెన్నంగలగడ్డ ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించిన డీడీ.. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారధి పుస్తకాల వినియోగం, వాటి ద్వారా కలుగుతున్న ప్రయోజనాలు, పాఠ్యాంశాలపై విద్యార్థుల అవగాహనను తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి ఇప్పటివరకు పూర్తయిన పాఠ్యాంశాలు, అభ్యసన స్థాయి, భవిష్యత్ లక్ష్యాలపై ఆరా తీశారు. వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా ప్రణాళికాబద్ధమైన చదువు, క్రమశిక్షణ, నిరంతర సాధనతో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణను పరిశీలించిన చందన.. పచ్చని చెట్లు, మొక్కలతో ఆహ్లాదకరంగా ఉన్న వాతావరణంతో పాటు పరిశుభ్రతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పిస్తున్న సిబ్బందిని అభినందించారు.








## చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తాం.



గుండాల, సెప్టెంబరు 26 ప్రభాతవార్త:

చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తామని రజక సంఘం నాయకులు అన్నారు. మండల కేంద్రంలో శనివారం చాకలి ఐలమ్మ 131 వ జయంతి కార్యక్రమాన్ని రజక సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు గడ్డం లాలయ్య, గడ్డం వీరన్న మాట్లాడుతూ రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 131 జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆమె దొరల గడిల ను బద్దలు కొట్టి పీడిత ప్రజల విముక్తి కోసం ఆమె ఎంతో కృషి చేశారని అన్నారు. బడుగు బలహీన వర్గాలను దొరలు పెత్తందారులు చిత్రహింసలకు గురి చేస్తున్న తరుణంలో ఆయుధం చేతబుని వారికి ఎదురు తిరిగి పోరాడిన వీరనారి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు గడ్డం రవి, గడ్డం నారాయణ, గడ్డం మోహన్, గడ్డం నాగేష్, గామాలపాటి లక్ష్మీనారాయణ, గామాలపాటి నవీన్ కుమార్, గడ్డం శ్రీను, గడ్డం రాజేష్, గడ్డం రమేష్, గడ్డం శ్రీను, సట్టు లాలయ్య, గడ్డం పాపయ్య, గడ్డం శ్రీకాంత్, గడ్డం రామకృష్ణ, గడ్డం సుమంత్, గడ్డం హేమంత్ కుమార్, గామాలపాటి రాహుల్, సంతపురి చైతన్య, ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు బొమ్మెర్ల నాగేష్, మండల నాయకులు కొండ్రు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రోగి బంధువులకు ఐదు లక్షల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే

తల్లాడ సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

మండల పరిధిలోని బిల్లుపాడు కు చెందిన సిరికొండ వీరభద్రరావు అనారోగ్యంతో నిమ్స్ లో వైద్యం చేయించుకుంటుండగా రోగి నిరుపేద కావడంతో మెరుగైన వైద్యం కు డబ్బులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతుండగా గ్రామానికి చెందిన జక్కంపూడి కిషోర్ ఎమ్మెల్యే డాక్టర్ రాగమే దయానందకు ఫోన్ చేసి వివరించగా ఆమె ఐదు లక్షల ఎల్ ఓ సి రోగి బంధువులకు అందజేయడంతో గ్రామస్తులు హర్ష వెలిబుచ్చారు ఈ కార్యక్రమంలో కోడూరు రాము తాళ్ల జోసెఫ్ నాగుల్ మీరా పాల్గొన్నారు

## రైతు సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

తల్లాడ సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

దేశవ్యాప్తంగా రైతులు కార్పొ రేటికరణ విదేశీ వాణిజ్య వ్యాపారాల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు వాడాల్సి వస్తుందని రై సంఘం జిల్లా నేత మాదినేని రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు శనివారం తల్లాడ స్థానిక దొడ్డ కృష్ణయ్య భవనంలో సీపీఎం మండల కమిటీ సమావేశం పులి కృష్ణయ్య అధ్యక్షతన జరిగింది దేశవ్యాప్తంగా రైతులు కార్పొరేటీకరణ, విదేశీ వాణిజ్య ఒప్పందాల వల్ల తీవ్ర నష్టాలను రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, ప్రభుత్వ విధానాలపై నల్లగొండలో నవంబర్ 15 నుంచి 18 వరకు జరిగే రైతు సంఘం జాతీయ మహాసభల్లో విస్తృతంగా చర్చించి, భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రస్తుతం లాభదాయకంగా ఉన్న పామాయిల్ సాగును ప్రోత్సహిస్తూ రైతులను ఆ దిశగా ప్రోత్సహించారని ఆయన పేర్కొన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం విదేశీ దిగుమతులపై సుంకాన్ని తగ్గించడంతో ప్రస్తుతం పామాయిల్ రైతులు నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల వ్యవసాయ రంగం దెబ్బతింటోందని, కార్పొరేట్ విధానాలను ప్రోత్సహించే ప్రయత్నాలు జరుగుతున్నాయని మాదినేని రమేష్ విమర్శించారు. ఈ నేపథ్యంలో జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు మాచర్ల భారతి, డివిజన్ కార్యదర్శి సేలం సత్యనారాయణ రెడ్డి, మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్ రావు, కళ్యాణపు కృష్ణయ్య, సత్తెనపల్లి నరేష్, సేలం ఫకీరమ్మ, చల్లా నాగేశ్వరరావు, ఐలూరి రామిరెడ్డి, కట్టా దర్గయ్య, పులి వెంకట నరసయ్య, వేడి బిక్షం, కర్లకంటి శ్రీనివాసరావు, పారసోని వెంకటయ్య, గండమాల ఆనందరావు, పారసాని లత, అనుమోలు కృష్ణయ్య పాల్గొన్నారు.

# పామాయిల్ దిగుమతి సుంకం తగ్గింపు పై రైతులు ఆందోళన

దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

:పామాయిల్‌పై ప్రాథమిక దిగుమతి సుంకాన్ని 10 శాతం నుంచి 5 శాతానికి తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఆయిల్‌పామ్ రైతులు, అఖిలపక్ష నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో మీడియా సమావేశం లో పామాయిల్ రాష్ట్ర సంఘ అధ్యక్షులు ఆలపాటి ప్రసాద్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్, సిపిఎం మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, మాజీ జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దేశీయ ఆయిల్‌పామ్ రైతుల ప్రయోజనాలను దెబ్బతీస్తుందని సంఘాల ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు.ఆయిల్‌పామ్ సాగు వ్యయం భారీగా పెరిగిన నేపథ్యంలో దిగుమతి సుంకం తగ్గించడం వల్ల విదేశీ పామాయిల్ చౌకగా దేశీయ



మార్కెట్‌లోకి వచ్చే అవకాశం ఉందని, దీంతో రైతులకు గిట్టుబాటు ధర లభించక నష్టాలు ఎదురయ్యే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. దేశీయ వంటనూనెల ఉత్పత్తిని ప్రోత్సహించి, స్వయం సమృద్ధి సాధించాల్సిన సమయంలో దిగుమతులకు అనుకూలంగా నిర్ణయం తీసుకోవడం సరికాదన్నారు. పామాయిల్‌పై దిగుమతి సుంకం పెంచడంతో పాటు ఎఫ్.ఎఫ్.బి కు టన్నుకు రూ.25,000 కనీస మద్దతు ధర కల్పించాలని కోరారు. 202122లో ఉన్న 49 శాతం దిగుమతి సుంకాన్ని పునరుద్ధరించాలని,పెరిగిన సాగు వ్యయానికి



అనుగుణంగా ఎఫ్.ఎఫ్.బి మద్దతు ధరను రూ.25,000కు పెంచాలని రైతు సంఘాలు డిమాండ్ చేశాయి. దేశీయ ఆయిల్‌పామ్ సాగు, వంటనూనెల ఉత్పత్తికి దీర్ఘకాలిక రక్షణ కల్పించే విధానాలను కేంద్రం అమలు చేయాలని కోరాయి. ఈ కార్యక్రమంలో కక్కిరాల రమేష్,పైడి వెంకటేశ్వరరావు, కె.వి సత్యనారాయణ, దొడ్డ ప్రసాద్, అంకత ఉమామహేశ్వరరావు, రావు గంగాధరరావు, సోయం ప్రసాద్, ఎర్ర వసంతం, ఎర్ర గొర్ల రాధయ్య, కాసాని ప్రసాద్ , కొయ్యల అచ్యుతరావు, మన్యం అప్పారావు పామాయిల్ రైతులు పాల్గొన్నారు.




## తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

:టోర్నడో తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని బిజెపి నాయకులు తంబళ్ల రవి డిమాండ్ చేశారు. శనివారం గురువాయి గూడెం లో తుఫాను వల్ల దెబ్బతిన్న, పామాయిల్, మామిడి, జీడి తోటలు సందర్శించారు. తుఫాను దాటికి 30 మంది రైతులు తీవ్రంగా నష్టపోయారని క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలన చేసి ఆర్థిక సాయం అందించాలని కోరారు. విరిగిన చెట్లను అమ్ముకోవడానికి ఫారెస్ట్ రేంజ్ అధికారులు వెసులుబాటు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గూడా ముత్యాలరావు, పూచి ప్రసాద్, రైతులు కారం శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మ: జారె ఆది నారాయణ

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:

సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ అని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు.రజక సంఘం ఆధ్వర్యంలో స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఐలమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో చాకలి ఐలమ్మ పేరు పోరాట స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిందన్నారు. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల ప్రజలు ఎదుర్కొన్న అన్యాయాలపై ఆమె ధైర్యంగా గళమెత్తారని తెలిపారు. తన ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడంతో పాటు, అన్యాయానికి తలొగ్గకుండా పోరాడిన తీరు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఆ



కాలంలో మహిళలు సామాజిక, రాజకీయ ఉద్యమాల్లో ముందుకు రావడం అంత సులభం కాదని, అలాంటి పరిస్థితుల్లో ఐలమ్మ చూపిన ధైర్యం, పట్టుదల, నిబద్ధత ప్రత్యేకమైనవని పేర్కొన్నారు. ప్రజలహక్కుల కోసం ఆమె చేసిన పోరాటం తెలంగాణ ఉద్యమ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. ఐలమ్మ విగ్రహాన్ని అశ్వారావుపేట పట్టణంలో ఏర్పాటు చేయడం ద్వారా ఆమె చరిత్రను స్థానిక ప్రజలకు, ముఖ్యంగా యువతకు మరింత చేరువ చేసే



అవకాశం ఏర్పడిందని ఎమ్మెల్యే జారె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జూపల్లి శశికళ, మున్సిపల్ వైస్ చైర్మన్ జుపల్లి రమేష్, సత్యనారాయణ, సుంకవల్లి వీరభద్రం, సిపిఎం పుల్లయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారు మహేష్, మున్సిపల్ కౌన్సిలర్లు మిండా హరిబాబు, నార్లపాటి దివాకర్, కొల్లు రవి కిరణ్, ఆకుల శ్రీను, దండబత్తుల రమేష్, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళిక్తపై జిల్లా స్థాయి శిక్షణ



దమ్మపేట, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:

మండలంలోని పట్వారిగూడెం గ్రామంలో నియోజకవర్గ పరిధిలోని అశ్వారావుపేట, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ, దమ్మపేట, ములకలపల్లి ఐదు మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులకు వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళిక్తపై జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్, అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్లతో పాటు ఐదు మండలాల అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ గ్రామీణ్ కార్యక్రమం కింద ప్రతి గ్రామ పంచాయతీకి రాబోయే మూడు సంవత్సరాలకు సంబంధించిన అభివృద్ధి ప్రణాళికను రూపొందించాలని అధికారులు తెలిపారు.

అక్టోబర్ 2వ తేదీన నిర్వహించనున్న గ్రామ సభల్లో స్థానిక అవసరాలు, ప్రాధాన్యతలను గుర్తించి, 375 రకాల అర్హత కలిగిన పనుల నుండి విడతల వారీగా పనులను ఎంపిక చేసి 3 ఏళ్ల ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు. స్థానిక వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ, ప్రజలను భాగస్వాములను చేస్తూ గ్రామాల సమగ్ర వికాసానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని అధికారులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ.. సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పరస్పర సమన్వయంతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి బాటలు వేయాలని పిలుపునిచ్చారు.

విబిజిరామ్‌జి కింద అర్హత కలిగిన పనులను సమర్థవంతంగా అమలు చేసి, గ్రామీణాభివృద్ధికి తోడ్పడాలని, మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్య సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాలకు చెందిన ఎంపీడీఓలు , ఎంపీఓలు, ఏపీఓలు, ఈసీలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తుఫాన్‌తో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

## మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య డిమాండ్

దమ్మపేట, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:

తుఫాన్ ప్రబావంతో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం అన్ని విధాలాఆదుకోవాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, సిపిఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు గుమ్మడి నర్సయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మండలంలోని గండుగులపల్లిలో అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణను కలుసుకొని వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ ఇటీవల రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు తుఫాన్ బీభత్సానికి జిల్లాలోని అన్ని మండలాలలో



పంటలు దెబ్బతిన్నాయని ప్రధానంగా దమ్మపేట మండలంలో జగ్గారం, గురవాయిగూడెం తదితర గ్రామాలలో మామిడి జీడి మామిడి పామ్ ఆయిల్ తోటలు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. అసలే రైతాంగం ఈ సంవత్సరం ఎల్‌నినో ప్రభావం వలన అనేక సమస్యలతో పంటల సాగు చేశారని పంటలు చేతికి వస్తాయా రావా అనే సమయంలో ఈ వర్షాల వలన రైతాంగానికి తీవ్రమైన ఇబ్బందులు ఏర్పడ్డాయన్నారు. పంటలు దెబ్బతిన్న రైతాంగానికి ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నిరుపేదలకు ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని, వెంటనే ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పోడుభూమి సాగు చేసుకుంటున్న గిరిజన గిరిజనేతర పేదలకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్, మండల కార్యదర్శి కురసం ముత్యాలరావు, పండూరి వీరబాబు, బండి ఆదినారాయణ, కేసరి వెంకటేష్,లింగాలపల్లి గ్రామ సర్పంచ్ వూకే అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కళాశాలలో ఐలమ్మ జయంతి

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:

స్థానిక వ్యవసాయ కళాశాలలో శనివారం చాకలి ఐలమ్మ 131వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ హేమంత్ కుమార్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాలతో శ్రద్ధాంజలి ఘటించారు. తెలంగాణ సాయుధ పోరాట వనిత ఐలమ్మ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర



సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




# తెలంగాణలో పూరి గుడిసె లేని నవ సమాజమే లక్ష్యం

**ఏన్కూరు, సెప్టెంబర్ 26: ప్రభాత వార్త :**



వ్యాప్తంగా ఏ ఒక్క పేదవాడు పూరి గుడిసెలో నివసించకూడదన్నదే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ స్పష్టం చేశారు. జన్నారం గ్రామంలో లబ్ధిదారుడు బాలపాటి సాయి నూతన గృహ నిర్మాణం పూర్తికావడంతో శనివారం ఇంటిని ప్రారంభించారు. రాందాస్ నాయక్ మాట్లాడుతూ.. .పేద..మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కల ఎంతో ముఖ్యమైనదని..ఆ కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తే కుటుంబాలు మరింత అభివృద్ధి చెందుతాయని అన్నారు. .ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్క రించేందుకు నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ నరేందర్, కొప్పుల ప్రభావతి రెడ్డి, తంబళ్ల సామేలు, నిమ్మ ల నాగేశ్వరరావు, మొగిలి నాగరాజు, మేడా ధర్మారావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, నల్లమల శివకుమార్, తాళ్లూరి నవీన్, పంతగాని నరేష్, చందమామ నరసింహారావు, పూర్ణ కంటి మైస వరావు, పమ్మి అశోక్, స్వర్ణ శ్రీనివాసరావు, చీకటి రమే ష్, గుత్తా నాగేశ్వరరావు, స్వర్ణ కృష్ణయ్య, షేక్ నాసర్, షేక్ అజ్గ ర్, చీకటి శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నా రు.

## బతుకమ్మ ఘాటు వద్దకు కరెంట్ లైన్ ఏర్పాటు



**వైరాసెప్టెంబర్ 26 (ప్రభాత వార్త)**

నాలుగో వార్డ్ లో ఉన్న వైరా రిజర్వాయర్ బతుకమ్మ ఘాటు వద్దకు వార్డు కౌన్సిలర్ వేముల శ్రావణి రత్నాకర్ ప్రతిపాదనల మేరకు నూతన విద్యుత్ లైన్ ను ఏర్పాటు చేసేందుకు పనులను ప్రారంభించారు. ఈ పనులను కౌన్సిలర్ వేముల శ్రావణి తో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వేముల శ్రావణి మాట్లాడుతూ పర్యాటకుల సౌకర్యాల కోసం మరియు బతుకమ్మ ఘాటు వద్ద విద్యుత్ వెలుగులు నింపేందుకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రావు, సుధీర్, మార్కెట్ చైర్మన్ బోళ్ల గంగారావు, జిల్లా కాంగ్రెస్ మెడికల్ అధ్యక్షులు డాక్టర్ కాప మురళీకృష్ణ ముళ్లపాటి సీతారాములు కౌన్సిలర్ పనితీ సైదులు, మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సేలం చంద్రశేఖర్ రెడ్డి సీతారాములు , ఉండు శ్యాంబాబు వీరయ్య, పాలేటి నరసింహారావు వద్దంటూ మేర విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## చాకలి ఐలమ్మ..మన్మోహన్ సింగ్ సేవలు స్ఫూర్తిదాయకం

**ఏన్కూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చాకలి ఐలమ్మ జయం తి..మాజీ ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్‌సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సుందర్ ఆధ్వర్యంలో అధ్యాపక..అధ్యాపకేతర సిబ్బంది..విద్యార్థినీ విద్యా ర్థులు పాల్గొన్నారు. భూస్వామ్య..జమీందారీ వ్యవస్థల అణచివేతకు వ్యతిరేకం గా ఆమె సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్‌సింగ్ దేశ ఆర్థిక వ్యవస్థలో కీలకమైన మార్పులకు శ్రీకారం చుట్టిన ఆర్థికవే త్తగా..ప్రధానమంత్రిగా దేశానికి సేవలందించారని అధ్యాపకులు పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ..డాక్టర్ మన్మోహన్‌సింగ్ చిత్ర ప టాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కృష్ణ ప్రసాద్, సుందరం, బాబూలాల్, రామారావు, వెంకటేశ్వరరావు, నరసింహారావు, విజయ లక్ష్మి, రాజ్య లక్ష్మి, కవిత, కిషోర్ బాబు, రాజన్న, సాంబశివరావు, నవీన్ కుమార్, అధ్యాపకేతర సిబ్బంది నందకిషోర్, లావణ్య పాల్గొన్నారు.

## ఎంపీ నిధులతో పూర్తయిన డ్రైనేజీ నిర్మాణం

**కారేపల్లి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో రూ.3 లక్షల ఎంపీ నిధులతో నిర్మించిన సైడ్ డ్రైనేజీ కాలువను శనివారం స్థానిక సర్పంచ్ మేదరి వీరప్రతాప్(టోనీ) ప్రారంభించారు. ఎమ్మెల్యే సహకారంతో కోట్ల రూపాయలు నిధులతో సిసి రహదారి పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. డ్రైనేజీ కాలువ నిర్మాణంతో వర్షపు నీరు, మురుగు నీరు సాఫీగా వెళ్లేందుకు అవకాశం ఏర్పడి స్థానికులకు ఇబ్బందులు తగ్గనున్నాయని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు భీమవరపు శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూరి రాంబాబు, ఇమ్మడి తిరుపతిరావు, యాకూబ్, పెద్దమ్మ భాగ్యలక్ష్మి, తాజుద్దీన్, తొగర శ్రీను, విజయ్, అదేర్ల అంజయ్య, కాంట్రాక్టర్ గుగులోత్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శెట్టిపల్లి అప్పారావు అంతిమయాత్రలో ఎమ్మెల్యే



**ఏన్కూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**

గార్లఒడ్డు గ్రామానికి చెందిన సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు సోదరుడు శెట్టిపల్లి.అప్పా రావు (90) అనారోగ్యంతో మృతి చెందారు. ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నా యక్ అప్పారావు పార్థివ దేహం సందర్శించి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అప్పారావుతో తనకు ఉన్న పరిచయాన్ని..ఆయనతో ఉన్న అనుబంధాన్ని ఎమ్మెల్యే గుర్తుచేసుకున్నా రు. కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో పాటు మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతి నిధులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్థులుఅంతిమ యాత్రలో అప్పారావు కు ఘనంగా నివాళులర్పించారు.

## న్యూ లిటిల్ ఫ్లవర్ విద్యార్థుల క్షేత్ర పర్యటన



**వైరా సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త)**

న్యూ లిటిల్ ఫ్లవర్ విద్యార్థుల క్షేత్ర పర్యటన వైరాలోని న్యూ లిటిల్ ఫ్లవర్ విద్యార్థులు క్షేత్ర పర్యటన నిమిత్తం ప్రైమరీ విద్యార్థులు శ్రీ వైష్ణవి మిల్క్ ప్రొడక్ట్స్, శ్రీ వెంకట సాయి రైస్ మిల్ మరియు వ్యవసాయ క్షేత్రం వద్దకు వెళ్లారు. పాల ఉత్పత్తులు ఎలా తయారవుతున్నాయి రైతులు పండించే ధాన్యము నుండి బియ్యం ఎలా వస్తున్నాయి రైతులు వ్యవసాయ క్షేత్రంలో వరి పంటను ఎలా పండిస్తున్నారు వంటి విషయాలను ప్రత్యక్షంగా చూసి అనుభూతి చెందారు కరస్పాండెంట్ డాక్టర్ పి భూమేష్ రావు మాట్లాడుతూ క్షేత్ర పర్యటన వలన విద్యార్థులు తరగతి గదిలో విన్నది ఇక్కడ ప్రత్యక్షంగా చూడటం వలన అవి విద్యార్థుల మనసులలో దీర్ఘకాలికంగా గుర్తుండిపోతాయి , రైతులు వ్యవసాయ క్షేత్రంలో కష్టించి మనకు ఆహారాన్ని ఎలా అందిస్తున్నారు పాలను సేకరించి వాటిని వివిధ రకాలైన పాల ఉత్పత్తులు ఎలా తయారవుతున్నాయి వంటి విషయాలను తెలుసుకుని భవిష్యత్తులో పాల ఉత్పత్తుల తయారీ పరిశ్రమల గురించి మరియు ధాన్యం నుండి బియ్యం తయారయ్యే టెక్నాలజీని తెలుసుకొని టెక్నికల్ విషయాల పట్ల అవగాహన ఏర్పడుతుందని మాట్లాడారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ షాజీ మ్యాథ్యూ ఏవో నరసింహారావులు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## నూతన పారిశుద్ధ్య వాహనాల ప్రారంభం



**వైరా టౌన్ సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త)**

వైరా మున్సిపాలిటీ పరిధిలో తడి, పొడి చెత్త సేకరణ కోసం ఏర్పాటు చేసిన నూతన పారిశుద్ధ్య వాహనాలను వైరా ఎమ్మెల్యే రామదాస్ నాయక్ మరియు ఖమ్మం సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ కాపా చంద్రకళ కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరచడంతో పాటు తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి పరిశుభ్రమైన వైరా పట్టణంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక విగ్రహం వద్ద అన్నదానం



**వైరా సెప్టెంబర్ 26 ( ప్రభాతవార్త):**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో వినాయక విగ్రహం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి నాయకులు పాల్గొన్నారు స. భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కొత్త వెంకటేశ్వరావు బీఆర్ఎస్ మాజీ వైరా పట్టణ అధ్యక్షుడు అప్పం సురేష్, 17వ వార్డు మాజీ కౌన్సిలర్ తడికమళ్ల నాగేశ్వరరావు, గుజ్జర్లపూడి దేవరాజు, గూగులోతు రాము, నలబోలు వెంకటరెడ్డి, మాజీ వార్డు సభ్యులు కారుకొండ బోసు, బొగ్గుల శ్రీనివాస్‌రెడ్డి, వంకోడోత్ వీరన్న, మాచర్ల శంకర్, మండల నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ఉప్పె వెంకటేశ్వర్లు, బత్తుల వెంకటేశ్వర్లు, ఆర్ఎంపీ బానోత్ కృష్ణ, ఎల్ఐసీ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో నాగ వెంకట కృష్ణ మృతి

**వైరా సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త)**



కేజీ సిరిపురం గ్రామానికి చెందిన నంబూరు నాగ వెంకటకృష్ణ శనివారం గుండెపోటుతో మృతి చెందాడు గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు మరియు బీఆర్ఎస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబంలో తల్లిదండ్రులను పరామర్శించి అనంతరం బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కుటుంబానికి అండగా ఉంటాము అధైర్య పడొద్దు అంటూ ధైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో వైరా మండల బిఆర్ఎస్ నాయకులు కొత్త వెంకటేశ్వరరావు, కారుకొండ బోసు, అప్పం సురేష్, రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు..

# అభివృద్ధిలో" రేజర్లను ఆదర్శంగా" తీర్చేదిద్దుతా....

**త్వరలో 300 మందికి ఇళ్ల స్థలాలు పంపిణీ....**

**రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీలో ఎమ్మెల్యే..**

... సత్తుపల్లి సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

పట్టణానికి అతి సమీపంలో ఉన్న రేజర్ల గ్రామం 10 సంవత్సరాలుగా వివక్షతకు గురైందని ఈ గ్రామాన్ని ఇందిరమ్మ పాలనలో అభివృద్ధిలో నియోజకవర్గంలోని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు అన్నారు. ప్రభుత్వం నూతనంగా రేషన్ స్మార్ట్ కార్డులను ఏర్పాటు చేయగా శనివారం లబ్ధిదారులకు దయానంద్ అందించారు. ండల పార్టీ అధ్యక్షుడు భీమిరెడ్డి సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రేజర్ల గ్రామంలో ఇప్పటివరకు ఎనిమిది కోట్ల రూపాయలు ఖర్చు చేసి సిమెంట్ రోడ్లు, సైడ్ కాలువలు, తదితర పనులు చేయించడం జరిగిందని, ఈ గ్రామంలో మట్టి రోడ్లు లేని గ్రామంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే అన్నారు. త్వరలో గ్రామంలో సింగరేణి సౌజన్యంతో బేతపల్లి కాలువ చదును చేసిన ఎనిమిది ఎకరాల ప్రదేశాన్ని నిరుపేదలైన 300 మంది కుటుంబాల వారికి ఇళ్ల స్థలాలు పంపిణీ చేయనున్నట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇల్లు



ఇస్తామని ఎమ్మెల్యే అన్నారు. తాను ఎన్నికల దగ్గర్నుంచి ఎప్పుడు వచ్చినా ఈ గ్రామ ప్రజలు తనను ఆడబిడ్డగా చూసుకుంటున్నారని అలాంటి ఈ గ్రామానికి ఏమి కావాలన్నా ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని పథకాలు అందిస్తానని ఈ సందర్భంగా గ్రామస్తులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం మండలంలో, 38 రేషన్ షాపుల్లోని 24,373 కుటుంబాల వారికి నూతన స్మార్ట్ రేషన్ కార్డులు మంజూరు కాగా తొలి రోజున, రేజర్ల, రామ గోవిందాపురం, నారాయణ పురం, పాకల గూడెం గ్రామపంచాయతీలో దాదాపు 200 పైగా రేషన్ స్మార్ట్ కార్డులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. అనంతరం ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని గృహలక్ష్మి, మహాలక్ష్మి, వడ్డీ లేని రుణాలు, (వివో



లకు)మహిళకు కమిటీ హాళ్లు, అంగన్వాడి భవనాలు, ఏర్పాటు చేయటం జరిగిందని అన్నారు. గతంలో ఎన్నడూ అనుభవించని విధంగా నేటి ఇందిరమ్మ పాలనలో మహిళలు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్లు ఉచిత కరెంటు, నూతనంగా రేషన్ స్మార్ట్ కార్డులు, పంపిణీ ఇలా ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఈ ప్రభుత్వాన్ని మీరందరూ పెద్ద మనసుతో దీవించాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సర్పంచులు భీమిరెడ్డి అరుణ, తేలూరి లక్ష్మి, ధారావత్ సునీత, మందపాటి మోనిక రెడ్డి, ఉప సర్పంచ్లు తుంబూరు తిరుమలరెడ్డి, చిన్న శెట్టి మాధవరావు, తాసిల్దార్ పున్నం సత్యనారాయణ, ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు, ఆర్ ఐ ఉమామహేశ్వరరావు,గ్రామ జిపిఓలు, అధికారులు ఆనాధికారులు హాజరైన వారిలో ఉన్నారు.

# చాకలి ఐలమ్మఆశయాలను కొనసాగించాలి

సత్తుపల్లి సెప్టెంబర్ 26 ప్రభాతవా ర్త

తెలంగాణ రైతాంగ పోరాట వీరనారి, ధీరవనిత చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలు సత్తుపల్లి పట్టణంలోని మెయిన్ రోడ్డులో బీఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదురుగా ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, సత్తుపల్లి మున్సిపల్ చైర్పర్సన్ మహమ్మద్ రెహనా కమల్ పాష, హాజరై విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నియోజకవర్గ అధ్యక్షులు ఉప్పు హనుమంతు రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో బీసీ సంఘం ఖమ్మం జిల్లాఅధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, సత్తుపల్లి మునిసిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్ పాషా, లు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ కేవలం ఒక వర్గానికి చెందిన నాయకురాలు కాదని, అన్యాయానికి, దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన



ధైర్యానికి ప్రతీక అని అన్నారు. తెలంగాణ రైతాంగ హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవం కోసం ఐలమ్మ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. బీసీలు, పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. చాకలిఐలమ్మధైర్యసాహసాలు మహిళలకు, యువతకు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. ఆమె సేవలను, పోరాట చరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు దుస్స వెంకటేశ్వర్లు, వీరివాడ అపర్ణ నాగభూషణం, మరీదు ప్రసాద్,కోమటి తిరుమలరావు, తమిశేటి గణేష్, దేవళ్ళ శ్రీను, పలు పార్టీల నాయకులు మహమ్మద్ కమల్ పాషా, షరీఫ్, కంటేఅప్పారావు,ఎం పాండుసర్వేశ్వరరావు ,రిటైర్ ఉద్యోగ సంఘాల నాయకులు గుండాల కృష్ణయ్య, మాల మహానాడు నాయకులు పిల్లి మల్లికార్జున్, సామెల్,ఎమ్మార్పీఎస్ నాయకులు అర్జున్ రావు ,జనసేన నాయకులు అప్పారావు, చైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ మురళి, రజక సంఘం నాయకులు తెలగారపు అప్పారావు, సాయి శ్రీను, కోట సత్యనారాయణ ,టోపీ శ్రీను, చెన్నారావు బీసీ సంఘాల నాయకులు, పాల్గొని చాకలి ఐలమ్మకు ఘనంగానివాళులర్పించారు.

# అంగన్వాడి కేంద్రంలో సీమంతాలు, అన్న ప్రాసన, వేడుకలు....

సత్తుపల్లి సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

సత్తుపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అయ్యగారి పేట సెక్టార్ పరిధిలోని సత్తుపల్లి 5వ అంగన్వాడీ కేంద్రంలో జిల్లా మహిళా అభివృద్ధి అధికారిని ప్రమీల సూచనలు మేరకు ప్రాజెక్ట్ అధికారిని భవిరిశెట్టి సత్యవతి, సూపర్వైజర్ మహాలక్ష్మి ల ఆధ్వర్యంలో శనివారం పోషణ మాస ఉత్సవాలు సందర్భంగా సీమంతాలు అన్నప్రాసన వేడుకలు నిర్వహించారు. అనంతరం అంగన్వాడి కేంద్రాల్లో కొత్తగా నమోదైన గర్భిణీకిసీమంతాలు చేసి పిల్లలకు అన్నప్రాసన



కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలకు ఉచితంగా పంపిణీ చేస్తున్న ఆరోగ్య లక్ష్మి భోజనం, బాలామృతం, కోడిగుడ్డు, తదితరబలవర్ధకమైనటువంటి పోషకాలు కలిగిన ఈ పదార్థాలను ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రాలకు వచ్చి గర్భిణీలు, బాలింత లు, తల్లులు, పిల్లలు తీసుకొని ఆరోగ్యం అంతగా ఉండాలని సిడిపిఓ సత్యవతి, సూపర్వైజర్ మహాలక్ష్మి తల్లులకు సూచించారు. బాలామృతం ఏడు నెలల నుండి రెండు సంవత్సరాల పిల్లలు వరకు ఏ విధంగా ఉపయోగించాలి అనే దానిపై తల్లులకు అధికారులు సమగ్రంగావివరించారు. అనంతరం పోషణ మాస ఉత్సవాలు పై సిడిపిఓ సత్యవతి సూపర్వైజర్ల మహాలక్ష్మి, కమల, టీచర్లు రమతునిషా, స్వాతి, తల్లులు, కిషోర్, బాలికలసే ప్రతిజ్ఞ చేయించారు.

# కరెంటు షాక్ తో బాలుడు మృతి

పెనుబల్లి సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :

కరెంటు షాక్ గురై బాలుడు తోట గౌతమ్(16)మృతి చెందాడు. మండల కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన నరసింహారావు సంధ్య దంపతులకు కుమారుడు తోట గౌతమ్, ఒక కుమార్తె ఉన్నారు. శనివారం సాయంత్రం మృతుడు గౌతమ్ ఇంట్లో బల్బు పెట్టేందుకు ప్రయత్నిస్తుండగా జాయింట్ ఉన్న తీగలు శరీరానికి తగిలి కరెంటు షాక్ కు గురైయ్యాడు. అది గమనించిన తల్లి సంధ్య తప్పించే ప్రయత్నం చేసిన ఫలితం లేకుండా పోయింది. అపస్మారక స్థితిలోకి వెళ్లిన యువకుడిని హుటా హుటిన ఖమ్మం తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు అని కుటుంబ సభ్యులు తెలిపారు.తిరిగి మృతదేహాన్ని పెనుబల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.




# గంగారంలో ఐలమ్మ జయంతి వేడుకలు



సత్తుపల్లి సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలో శ్రీ వీరభద్ర రజక సంఘం ఆధ్వర్యంలో సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, వీరనారి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గ్రామాభివృద్ధి ప్రదాత మండల యువ నేత, దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) సూచనలు మేరకు రజక సంఘం సభ్యులు, రజక కుటుంబాలతో ముందుగా గ్రామంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి, అనంతరం పతాకావిష్కరణ కార్యక్రమంనిర్వహించారు. అనంతరం పిల్లలకు స్వీట్లు మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల ఉపాధ్యక్షులు దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) శ్రీ వీరభద్ర రజక సంఘం అధ్యక్షులు కొండపల్లి ఫల్గుణుడు, కావేటి అప్పారావు ,కోలగట్ల చెన్నారావు, కరాటేరమేషు, బండారుమారేశ్వరరావు,రజక సంఘ సభ్యులు, రజక కుటుంబాలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వేంసూరు అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం,

వేంసూర్,సెప్టెంబర్ 26,ప్రభాతవార్త.

మండల కేంద్రమైన వేంసూర్ లోని అంబేద్కర్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో శనివారం అక్షరాభ్యాసం,శ్రీమంతం కార్యక్రమాలను అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎండి.ఫకృద్దీన్



విచ్చేసి మాట్లాడారు.అంగన్వాడీ సీడీపీఓ సత్యవతి,సూపర్వైజర్ కమల పాల్గొని,చిన్న పిల్లలకు పలకా,బలపాలు అందించి అక్షరాభ్యాసం చేయించారు.అనంతరం గర్భిణీ స్త్రీలకు సాంప్రదాయబద్ధంగా శ్రీమంతం వేడుకను నిర్వహించి పండ్లు,తాంబూలాలు అందించారు.అంగన్వాడీ కేంద్రాలు చిన్నారుల ప్రాథమిక విద్యకు,గర్భిణులు బాలుర ఆరోగ్య రక్షణకు వేదికలుగా నిలుస్తున్నాయని,అధికారులు ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఈడ కొండల్,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నరసింహాస్వామి,వార్డు మెంబర్ పిల్లి రమణ,అంగన్వాడీ సిబ్బంది,హెల్త్ డిపార్ట్మెంట్ ప్రతినిధులు,చిన్నారులు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ రజక సంఘం నూతన కమ్యూనిటీ హాల్ ప్రారంభం పెనుబల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్తపెనుబల్లి మండలం లంకపల్లి గ్రామంలో శనివారం గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్, రజకుల కులానికి ఆరోగ్య దైవంగా పిలిచే తెలంగాణ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ప్రారంభించారు. రజక కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి గ్రామానికి చెందిన కీర్తిశేషులు మాచినేని రామకృష్ణ కుమారుడు స్థలాన్ని దానం చేయటం తో రజకులు ఈ భవనాన్ని సొంతంగా నిర్మించుకున్నారు. ఈ భవనాన్ని స్థలదాత మనవడు లంకపల్లి సర్పంచ్ మాచినేని రాజ చంద్రశేఖర్ ప్రారంభించారు. అలాగే నూతనంగా ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని లంకపల్లి మాజీ సర్పంచ్ మువ్వా సరోజినీ దేవి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లంకపల్లి ఉప సర్పంచ్ మందపాటి వెంకటరెడ్డి, గ్రామ పెద్దలు మాచినేని జనార్దన్ రావు, చిలుకూరి వెంకటరామారావు, పురుషోత్తం, రజక సంఘం నాయకులు పంతంగి వెంకటేశ్వరరావు, సురిటి కృష్ణ, సూరిడి అప్పారావు, భోగి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## రేపు రక్తదాన శిబిరం ఏర్పాటు

**కూసుమంచి, సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త ) :**



కూసుమంచి పిహెచ్సిలో సోమవారం ఏర్పాటు చేయనున్న స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారి సాయికుమార్ శనివారం కోరారు. .ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ప్రాణదానం చేసే ఉద్దేశంతో, ఖమ్మం ప్రభుత్వ సర్వజనాసుపత్రి బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో కూసుమంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఒక మెగా స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. రక్తదానం అనేది మహాదానం. మీరు ఇచ్చే ప్రతి చుక్క రక్తమూ ఒక ప్రాణాన్ని కాపాడుతుంది. 18 నుండి 60 సంవత్సరాల వయస్సు కలిగి, ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయాలని వైద్యాధికారి కోరారు. రక్తదానం పట్ల అపోహలు వీడి, ప్రాణాలను రక్షించే ఈ బృహత్ కార్యక్రమంలో యువకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కామేపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

**వర్షాలు లేక వరి పంట వేయని రైతులకు ప్రభుత్వం పరిహారం**



**కామేపల్లి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త**

: కామేపల్లి మండలాన్ని ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించాలని తెలంగాణ రైతు సంఘం వైరా డివిజన్ కార్యదర్శి దుగ్గి కృష్ణ డిమాండ్ చేశారు.ఎల్ నినో ప్రభావం తో వర్షాలు లేక వరి పంట సాగు చేయని రైతులకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు.శనివారం కామే పల్లి మండల పరిధిలోని జాస్తిపల్లి, లింగాల, కొండాయిగూడెం, మద్దులపల్లి,ఊట్కూరు, పింజ రమడుగు,గోవిందాల, పొన్నెకల్లు,కామేపల్లి



తదితర గ్రామాలలో వరి వర్షాధారం లేకపోవడం వలన వరి నాట్లు వెయ్యని రైతుల పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.రైతుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం దుగ్గి కృష్ణ మాట్లాడుతూ సకాలంలో సరైన వర్షాలు లేక వరి పంటను సాగు చేయక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు బాదావత్ శ్రీను,కిలారి కృష్ణయ్య,రైతు సంఘం మండల అధ్యక్షులు రాయల సత్యనారాయణ,కొండేటి గోపి,బావు సింగ్,కిలారి వెంకటేశ్వర్లు,రాంజీ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వార్త కథనానికి కదిలిన యంత్రాంగం.

**.కూసుమంచి, సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త ) :**

ప్రభాతవార్త దినపత్రికలో శనివారం ప్రచురితమైన ప్రభుత్వ హాజరు ప్రైవేటు కోచింగ్ కథనానికి విద్యాశాఖ అధికారులు స్పందించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి రాయల వీరస్వామి మండల కేంద్రంలోని సంబంధిత ప్రాథమిక పాఠశాలను కోచింగ్ సెంటర్లను సందర్శించినట్లు సమాచారం. ప్రాథమిక పాఠశాలలోని హాజరు పట్టికలో సంబంధిత విద్యార్థుల పేర్లను తొలగించినట్లు సమాచారం. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల సిబ్బందికి హెచ్చరిక చేసినట్లు సమాచారం. కోచింగ్ సెంటర్ల యాజమాన్యాల రికార్డులు కూడా పరిశీలించినట్లు సమాచారం. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ పొంది, ప్రైవేటు కోచింగ్ సెంటర్లో కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులకు సహకరించిన ఉపాధ్యాయులపై రేపో మాపో వేటు పడనున్నట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం.

## నకిలీ ఎరువులు విక్రయిస్తే చర్యలు తప్పవు



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:**

నకిలీ ఎరువులను విక్రయిస్తే చర్యలు తప్పక ఉంటాయని నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం.రాధ హెచ్చరించారు. శనివారం నేలకొండపల్లి లోని వివిధ ఎరువుల దుకాణాలను ఆమె ఆకస్మికంగా తనీఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. ఎరువుల ధరల పట్టికను పరిశీలించారు. రికార్డుల ప్రకారం స్టాక్ ఉందా లేదా తెలుసుకోవటానికి గోడౌన్ లను తనీఖీ చేశారు. దుకాణాల యజమానులకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా మండల వ్యవసాయ అధికారి యం. రాధ మాట్లాడుతూ రైతులకు నకిలీ ఎరువులు విక్రయించి ఎవరైనా మోసం చేయాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఎరువుల ధరలను ఎమ్మార్పీకి మించి విక్రయిస్తే సహించేది లేదన్నారు. రైతులు తీసుకున్న ప్రతీ బస్తాకు రశీదులు ఇవ్వాలని చెప్పారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీరణాధికారులు, పెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ డీలర్స్ పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ జీవితం నేటి తరానికి ఆదర్శం



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:**

సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ జీవితం నేటి తరం కు ఆదర్శమని వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు కొనియాడారు. శనివారం బీసీ సంఘాల ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి నిర్వహించారు. ఐలమ్మ విగ్రహాంకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సీతారాములు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాట స్పూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ఐలమ్మ పోరాట చరిత్ర ను గుర్తిస్తూ ప్రభుత్వం అధికారికంగా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలు, బీసీ సంఘాల ప్రతినిధులు కాసాని నాగేశ్వరరావు, బచ్చలకూరి నాగరాజు, మేకల వెంకటేశ్వర్లు, పాగర్తి సుధాకర్, మన్నె కృష్ణారావు, జెర్రిపోతుల అంజని, కట్టెకోల నాగార్జున, పగిడికత్తుల నాగేశ్వరరావు, మారిశెట్టి వెంకటేశ్వరరావు, పగిడికత్తుల ఈదయ్య కడియాల నరేష్, సూరేపల్లి జ్ఞానరత్నం, గరిడేపల్లి రామారావు, మల్లెబోయిన గోవిందరావు, కొండా హర్షవర్ధన్, బాజా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై ని పరామర్శించిన మందడి



**తిరుమలాయపాలెం సెప్టెంబర్ 26 ప్రభాత వార్త.**

గణేష్ నిమజ్జనం జరుగుతున్న సందర్భంగా పర్యవేక్షణ నిమిత్తం గ్రామాలల్లో పర్యటించి రాత్రి ఒంటిగంట సమయంలో తిరిగి పోలీస్ స్టేషన్ కు చేరుకునే సమయంలో భవానీ హోటల్ దగ్గర (గౌరమ్మ రాయి చెట్టు మూల మడతవద్ద) జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎస్సై కూచిపూడి జగదీష్, డ్రైవర్ రాకేష్ గాయపడ్డ విషయం తెలిసి ఆయన చికిత్స పొందుతున్న ఖమ్మం పట్టణం లోని ప్రైవేట్ ఆసుపత్రికి జిల్లా టీజేసి చైర్మన్ మందడి ఇజ్రాయల్, ఎస్సై జగదీశ్ ని డ్రైవర్ రాకేష్ ని పరామర్శించి , కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఆనందరావు, గాదరి బాబు, గండమల్ల జోసెఫ్ పాల్గొన్నారు.




## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కందాళ



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:**

ఇటీవల నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో పలు కారణాలతో మృతి చెందిన మృతుల కుటుంబాలను శనివారం పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల ముజ్జుగూడెం గ్రామ సర్పంచ్ బొడ్డు వసంత కుమారుడు బొడ్డు అశోక్ మృతి చెందిన విషయం తెలుసుకున్న పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి మృతుని ఇంటికి వెళ్లి మృతుడి అశోక్ చిత్రపటం వద్ద పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చి ధైర్యం చెప్పి సంతాపం తెలిపారు. అలాగే, ఇటీవల నేలకొండపల్లి గ్రామంలో మృతి చెందిన కొటారి వెంకట నరసమ్మ చిత్రపటం వద్ద ఆయన పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు ఆయన తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. అంతేకాక, ఆచార్లగూడెం గ్రామంలో ఇటీవల మృతి చెందిన మార్తి సైదయ్య చిత్రపటం వద్ద ఆయన పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చి ధైర్యం చెప్పి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, కోనాయిగూడెం గ్రామ సర్పంచ్ కోటి సైదారెడ్డి, నాచేపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు తన్నీరు సత్యనారాయణ, నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, జిల్లా, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, ఎండి.వాజిద్, షేక్.హుస్సేన్, లింగం యలమంద, అనగాని నరసింహారావు, కొండా కనక ప్రసాద్, గొలుసు రవి, పగిడి కత్తుల రాంబాబు, చాగంటి మధుసూదనరావు, కొటారి ప్రసాద్, ఖాజా మొయినుద్దీన్, ఉన్నం నాగయ్య, దండా రాణి, గోళ్ళ అనంత్, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## లడ్డూ రూ.1, 20, 116 వేలం కైవసం



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:**

రాజారాంపేట గ్రామంలో శనివారం వినాయక విగ్రహాంను నిమజ్జనం చేశారు. మండపం వద్ద ఏర్పాటు చేసిన లడ్డూ ను వేలం పాట నిర్వహించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ రాయపూడి రామారావు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన కుండా నారాయణ, ముక్కిరాల రామయ్య, వెన్నబోయిన నాగేశ్వరరావు, బండ్ల నాగయ్య, బొల్లా పెద్ద వెంకటి లు సమూహంగా ఏర్పడి రూ.1,20,116 లకు వేలం లో లడ్డూను దక్కించుకున్నారు. అనంతరం కోలాటం, డప్పు వాయిద్యాలు, మేళతాళాలతో నిమజ్జన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండలం లోనే అతి చిన్న గ్రామమైన 400 జనాభా కలిగిన ఈ గ్రామంలో పెద్ద మొత్తంలో లడ్డూ వేలం పాట నిర్వహించటం సర్వత్ర చర్చంశనీయంగా మారింది.

# శభాష్ ... చర్ల పొలీస్

**ప్రమాదం అని తెలిసినా...పడవ ప్రయాణం**
**కూలీల రక్షణ ధ్యేయం..**
**విధుల పట్ల అంకిత భావం**
**గోదావరిలో చిక్కుకున్న కూలీలు సురక్షితం..**
**చేపల పడవల ద్వారా ఒడ్డుకు చేరిన 200 మంది..**
**తహసిల్దార్ సి.ఐ రాజువర్మ ఎస్.ఐ లు నర్సిరెడ్డి కేశవ్ ల సేవలు భేష్**



చర్ల, సెప్టెంబర్ 26,( ప్రభాతవార్త )

ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరిలో నాటుపడవలపై ప్రయాణం అత్యంత ప్రమాధకరం...ప్రమాదం అని తెలిసినా తప్పని ప్రయాణం గోదావరి మద్యలో చిక్కుకున్న కూలీల రక్షణే ధ్యేయంగా సహాయక చర్యలే ప్రామాణికంగా తీసుకొని సాయం అందించడంలో చర్ల పోలీస్ లు మరోసారి శభాస్ అనిపించుకున్నారు.నెలరోజుల క్రితం వచ్చిన గోదావరి వరదలో చిక్కుకున్న వారిని రక్షించేందుకు పాయ దాటేందుకుతెప్పపై సి.ఐ రాజువర్మ ఎస్.ఐ నర్సి రెడ్డి లు వెళ్లిన క్రమంలో రాజువర్మ కూర్చున్న తెప్ప నీటమునిగిన క్రమంలో చాకచక్యంగా బయటపడ్డారు.గత నాలుగు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు గోదావరి మరోసారి ఉగ్రరూపం దాల్చింది.శనివారం గోదావరి మద్యలో ఉన్న భూముల్లో ఇక్కడి రైతులు మిర్చి మొక్కేతలు వేసేందుకు వెళ్లారు.అకస్మాత్తుగా వచ్చిన గోదావరి వరద కారణంగా పాయలోకి నీళ్ల ఉధృతంగా వచ్చాయి.ఈక్రమంలో



కూలీలు గోదావరి మద్యలో చిక్కుకున్నారు.విషయం తెలుసుకున్న తహసీల్దారు శ్రీనివాసరావు సి.ఐ రాజువర్మ ఎస్.ఐ నర్సి రెడ్డి కేశవ్ లు హుటాహుటిన వీరాపురంలోని గోదావరి ఒడ్డుకు చేరుకొని జాలార్లకు చెందిన నాటు పడవలను పిలిపించారు.గోదావరివమద్యలో ఎంత మంది ఉన్నారనేది స్పష్టత లేకపోవడంతో పడవలో సిఐ రాజువర్మ కేశవ్ లు గోదావరి (పాయ ) దాటి వెళ్లి కూలీలను అందరినీ ఒక చోటుకు చేర్చి పడవల ద్వారా 200 మంది కూలీలను సురక్షి తంగా ఒడ్డుకు చేర్చారు.క్రమం క్రమంగా వరధ పెరగడంతో కొంత ఆందోళన చెందినా కూలీలు అందరూ క్షేమంగా ఒడ్డుకు చేరడంతో ఊపిరి పీల్చుకున్నారు.చర్ల పోలీసుల అంకితభావంతో పనిచేసినతీరు గోదావరికి ఎప్పుడు వరదలు వచ్చినా సహయ సహకారాలు అందించే ఇర్పా వసంత్ ఎడారి శ్రీనివాసరావు మత్స కారులను పలువురు అభినందనలు తెలిపారు..

# ప్రశాంతంగా గణేష్ నవరాత్రి వేడుకలు

**నిర్వాహకులకు అభినందనలు తెలిపిన కొత్వాల శ్రీనివాసరావు**

**శోభాయాత్రలో ఉత్సాహంగా పాల్గొన్న కొత్వాల దంపతులు**

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:



గణేష్ నవరాత్రి మహోత్సవాలను ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించిన నిర్వాహకులకు డీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు. పాత పాల్వంచలో టీయువ శక్తి యూత్, తూర్పుబజార్ సనాతన యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నిమజ్జన శోభాయాత్రల్లో కొత్వాల శ్రీనివాసరావుతో పాటు 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి పాల్గొన్నారు. శోభాయాత్రలో కొత్వాల ఉత్సాహంగా డ్యాన్స్ చేస్తూ భక్తులను అలరించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ తొమ్మిది రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలతో గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారని తెలిపారు. ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు తావులేకుండా నిర్వాహకులు తీసుకున్న చర్యలు అభినందనీయమన్నారు. ప్రజలంతా భక్తిశ్రద్ధలతో ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# భూమి.. భుక్తి.. ఆత్మగౌరవం కోసం పోరాడిన వీరనారి ఐలమ్మ

**నేటి తరానికి ఆమె జీవితం స్ఫూర్తిదాయకం: న్యాయవాదులు**

కొత్తగూడెం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:



భూస్వామ్య పెత్తందారులు, నిజాం పాలనలోని దోపిడీ, అణచివేతకు ఎదురొడ్డి భూమి కోసం.. భుక్తి కోసం.. ఆత్మగౌరవం కోసం తెలంగాణ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన వీరనారి చాకలి ఐలమ్మ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు న్యాయవాదులు పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ సామాజిక వివక్ష, దోపిడీకి వ్యతిరేకంగా ఐలమ్మ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఆమె ఆశయాలను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

# ఆర్‌టీఐ అవగాహన సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

**అక్టోబర్ 7న హైదరాబాద్‌లో కార్యక్రమం**

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:



అక్టోబర్ 7న హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించనున్న సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆవిర్భావ దినోత్సవం, అవగాహన సదస్సు పోస్టర్‌ను డీఎస్పీ ఆదినారాయణ శనివారం ఆవిష్కరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నెకంటి సంజీవరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కనుకుంట్ల కుమార్, కమిటీ సభ్యులు సందీప్, నాగరాజు, వీరభద్రం, తరుణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడంలో ఆర్‌టీఐ చట్టం కీలకమన్నారు. సదస్సులో ఆర్‌టీఐ చట్టం ప్రాధాన్యత, వినియోగ విధానంపై అవగాహన కల్పించనున్నట్లు సంజీవరాజు తెలిపారు. ప్రజలు, ఆర్‌టీఐ కార్యకర్తలు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

# విద్యార్థులే భావిభారత పౌరులు

**ఖమ్మం కొత్తగుడెం ఎక్సైజ్ డిప్యూటి కమీషనర్ సోమిరెడ్డి**

**వైభవంగా శ్రీ చైతన్య కళాశాలల సాంస్కృతిక ఉత్సవం**

ఖమ్మం సెప్టెంబర్ 26, ప్రభాత వార్త:



ఇంటర్ విద్య అనేది అత్యంత కీలకం అని, చేసే ప్రతి పనిని ఆత్మ విశ్వాసంతో చేస్తే



సాధారణ విద్యర్థులు సైతం అసాధరణ లక్ష్యలను సాధించగలరు అని దీనికి శ్రీ చైతన్య విద్యాసంస్థలే నిదర్శనం అని ఖమ్మం కొత్తగుడెం ఎక్సైజ్ డిప్యూటి కమీషనర్ సోమిరెడ్డి అన్నారు.ఖమ్మం నగరంలోని ఇల్లెందు రోడ్ లోని హరిత గార్డెన్ లో శనివారం శ్రీచైతన్య జూనియర్ కళాశాల సాంస్కృతిక ఉత్సవం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఖమ్మం కొత్తగుడెం ఎక్సైజ్ డిప్యూటి కమీషనర్ సోమిరెడ్డి మాట్లాడారు.పట్టుదల, నమ్మకం, క్రమశిక్షణ, సాధన ఉంటే అత్యంత ప్రతిభ పాటవాలు కలిగిన విద్యార్థుల కంటే సాధరణ విద్యార్ధులే విజయులు సాధించగలరని అన్నారు.విద్యా సంస్థల చైర్మన్ శ్రీ మల్లెంపాటి శ్రీధర్ మట్లాడుతూ.. కెవలం 135 మంది విద్యార్థులతో ఒకేఒక్క క్యాంపస్ తో ప్రారంభమైన శ్రీ చైతన్య జూనియర్ కళశాల నేడు శాఖోపశాఖలుగా విస్తరించిందన్నారు. పోటీ పరీక్షలలో ఎదురయ్యే ఒత్తిడిని తొలగించి విద్యార్థులలో మానసిక ఉత్సాహంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుటకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్స్ మల్లెంపాటి శ్రీవిద్య మాట్లాడుతూ... శ్రీ చైతన్య విద్యాసంస్థలలో విద్యనభ్యసించిన ఎందరో విద్యార్థులు నేడు రాష్ట్ర, దేశ, విదేశాలలో వివిధ స్థాయిలలో ఉన్నతంగా స్థిరపడ్డారన్నారు.ఈ కార్యక్రమానికి చాప సత్యనారయణ ప్రసాద్, గురుదక్షణ ఫౌండేషన్, నాగేశ్వరరావు రిటైర్డ్ లెక్చరర్ , ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్ డా. బి. సాయిగీతిక, డాక్టర్ రావుతేజ్ డి.జి.యం. చేతన్ మాధుర్ ఎ.జి.యంలు సి.హెచ్. బ్రహ్మం , జి. గోపాలక్రిష్ణ , జి. ప్రకాష్ , డీన్స్ వంశీ , డి. శ్రీనివాస్ రావు, కృష్ణ , కళాశాలల ప్రిన్సిపాల్స్,



అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు కల్గించిన వారిపై కఠిన చర్యలు

**రఘునాథపాలెం సీఐ ఉస్మాన్ షరీఫ్**

ఖమ్మం అర్బన్/రఘునాథపాలెం26(ప్రభాత వార్త )

శాంతి భద్రతలకు కల్గించిన వారిపై కఠిన చర్యలు తప్పవని రఘునాథపాలెం సీఐ ఉస్మాన్ షరీఫ్ అన్నారు.పోలీస్ తెలిపిన వివరాల ప్రకారం రఘునాథపాలెం మండలం పువ్వాడ ఉదయ నగర్ గ్రామం లో రాత్రి సమయం లో గణేష్ నిమజ్జనం కార్యక్రమం లో 39 సంవత్సరాల సొందుమియా, పువ్వాడ ఉదయ నగర్ గ్రామం అనే వ్యక్తి ఒక డమ్మీ కత్తి తో వినాయక నిమజ్జనం యాత్రలో డ్యాన్స్ చేయడం జరిగింది. ఇట్టి వీడియో సోషల్ మీడియాలో రావడం జరిగినది. ఇలా ఆయుధాలు లేదా వాటిని పోలిన వాటిని పబ్లిక్ లో ప్రదర్శించడం నేరం కావున సదరు షేక్ రఫీ పై రఘునాథపాలెం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగింది. ఎవరైనా భవిష్యత్తులో ఇలాంటి చర్యలకు పాల్పడిన కేసులు నమోదు చేయడం జరుగుతుంది. శాంతి భద్రతకు భంగం కలిగించే వారి పై కటిన చర్యలు తీసుకుంటామని సీఐ ఉస్మాన్ షరీఫ్ తెలిపా.రు

## ఆసరా పింఛన్ దరఖాస్తుల పరిశీలన



**అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 26:**

వెంకటాపురం గ్రామపంచాయతీ పరిధిలో ఆసరా పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అశ్వాపురం మండల ఎంపీడీవో ముత్యాలరావు ముఖ్య అతిథిగా హాజరై దరఖాస్తులను పరిశీలించారు. దరఖాస్తుదారుల అర్హతలు, సమర్పించిన వివరాలను పరిశీలించి సంబంధిత రికార్డులను అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం గ్రామ సర్పంచ్ మడకం మూలమ్మ, పంచాయతీ కార్యదర్శి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ

### రజక సంఘం నూతన కమ్యూనిటీ హాల్ ప్రారంభం



**పెనుబల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**

పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామంలో శనివారం గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్, రజకుల కులానికి ఆరోగ్య దైవంగా పిలిచే తెలంగాణ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ప్రారంభించారు. రజక కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి గ్రామానికి చెందిన కీర్తిశేషులు మాచినేని రామకృష్ణ కుమారుడు స్థలాన్ని దానం చేయటం తో రజకులు ఈ భవనాన్ని సొంతంగా నిర్మించుకున్నారు. ఈ భవనాన్ని స్థలదాత మనవడు లంకపల్లి సర్పంచ్ మాచినేని రాజ చంద్రశేఖర్ ప్రారంభించారు. అలాగే నూతనంగా ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని లంకపల్లి మాజీ సర్పంచ్ ముష్వా సరోజినీ దేవి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లంకపల్లి ఉప సర్పంచ్ మందపాటి వెంకటరెడ్డి, గ్రామ పెద్దలు మాచినేని జనార్ధన్ రావు, చిలుకూరి వెంకటరామారావు, పురుషోత్తం, రజక సంఘం నాయకులు పంతంగి వెంకటేశ్వరరావు, సురిటి కృష్ణ, సూరిడి అప్పారావు, భోగి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అభివృద్ధిపై పలు కీలక తీర్మానాలు



**అశ్వారావుపేట అర్బన్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:**

అశ్వారావుపేట పురపాలక సంఘ కార్యాలయంలో శనివారం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. పట్టణాభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు,పారిశుద్ధ్య నిర్వహణ, పట్టణ సుందరీకరణే లక్ష్యంగా ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించి తీర్మానాలను ఆమోదించారు. ముఖ్యంగా పట్టణంలో వీధి కుక్కల నివారణ, వీధి జంతువులు, కోతుల నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. ప్రజలకు తాగునీటి ఎద్దడి తలెత్తకుండా నీటి సరఫరాకు సంబంధించి 7 కొత్త మోటార్ల కొనుగోలుకు ఆమోదం తెలిపారు. పారిశుద్ధ్య పనులను మెరుగుపరిచేందుకు బ్లీచింగ్, సున్నం కొనుగోలు చేయడంతో పాటు జెసిబి యంత్రాల ద్వారా ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలనితీర్మానించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా కౌన్సిల్ తీర్మానించింది. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, మున్సిపల్ కమిషనర్ తూడి దిలీప్ రెడ్డి, అసిస్టెంట్ ఇంజినీర్ వేముల సురేష్, టౌన్ ప్లానింగ్ అధికారి వంశి కృష్ణ, వివిధ వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ఎస్సీ కాలనీలో విజృంభిస్తున్న విషజ్వరాలు..!

### తక్షణమే హెల్త్ క్యాంప్ నిర్వహించాలి.

### బీఆర్ఎస్ యువజన అధ్యక్షుడు గద్దల

**అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 26:**



మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న నేపథ్యంలో అధికారులు వెంటనే అప్రమత్తమై ప్రత్యేక హెల్త్ క్యాంప్ నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షుడు గద్దల రామకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. కాలనీలోని పలు కుటుంబాల్లో జ్వరం, జలుబు, గొంతునొప్పి వంటి అనారోగ్య సమస్యలతో ప్రజలు బాధపడుతున్నారని,ప్రభుత్వ,ప్రైవేటు ఆస్పత్రులతో పాటు మెడికల్ దుకాణాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొందని ఆయన తెలిపారు.సీజనల్ వ్యాధులు మరింత విస్తరించకుండా ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు అనారోగ్యంతో ఆస్పత్రుల చుట్టూ తిరిగే పరిస్థితి రాకముందే అధికారులు కాలనీలోకి వచ్చి వైద్య సేవలు అందించాలని,ప్రతి ఇంటిని సందర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, అవసరమైన వారికి అక్కడికక్కడే మందులు అందించాలని రామకృష్ణ కోరారు.పంచాయతీ, వైద్యారోగ్యశాఖ సిబ్బంది సమన్వయంతో ఇంటింటి ఆరోగ్య సర్వే నిర్వహించి, జ్వరాలతో బాధపడుతున్న వారిని గుర్తించాలని సూచించారు.అలాగే కాలనీలో పారిశుద్ధ్య లోపాలు,నిల్వ నీరు, దోమల సమస్యలు ఉన్న ప్రాంతాలను గుర్తించి వెంటనే పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని కోరారు.జ్వరాలు ముదిరిన తర్వాత స్పందించడం కంటే, వ్యాధులు వ్యాప్తి చెందకముందే నివారణ చర్యలు చేపట్టడం ముఖ్యమని,ఎస్సీ కాలనీ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని అధికారులు తక్షణమే హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయాలన్నారు.

## 28న భద్రాచలంలో మాలల నిరసన

**"అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్26:"**



28న భద్రాచలం అంబేద్కర్ సెంటర్లో నిర్వహించనున్న మాలల న్యాయమైన నిరసన దీక్షను విజయవంతం చేయాలని మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాలవ శాంసన్ పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు దాసరి శేఖర్ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని మాలలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ సందర్భంగా కాలవ శాంసన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. కులాల ఓటు బ్యాంకు రాజకీయాలకు మాలలను ఉపయోగించుకుంటున్నారని ఆయన విమర్శించారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన సమాధానం చెప్పేందుకు తెలంగాణ రాష్ట్రంలోని మాలలు సిద్ధంగా ఉన్నారని శాంసన్ పేర్కొన్నారు.మాలల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

## మిషన్ భగీరథ నీటిని ప్రజలు వినియోగించుకోవాలి

**అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 26:**



జలజీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా హర్ ఘర్ జల్-జల మహోత్సవం కార్యక్రమాన్ని శనివారం గ్రామ సర్పంచ్ మచ్చా నరసింహారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కిషోర్ పాల్గొని మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న తాగునీటి నాణ్యత, వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. మిషన్ భగీరథ నీటిని ప్రయోగశాలలో పరీక్షించగా తాగునీటికి అనుకూలంగా ఉన్నట్లు నిర్ధారణ అయిందని తెలిపారు. ప్రజలు మిషన్ భగీరథ నీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మచ్చా నరసింహారావు మాట్లాడుతూ మిషన్ భగీరథ ద్వారా అందుతున్న నీరు సురక్షితమైనదని,ప్రజలందరూ ఎలాంటి అపోహలకు తావులేకుండా తాగునీటిగా వినియోగించుకోవాలని సూచించారు.గ్రామంలో ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించడమే జలజీవన్ మిషన్ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గాడిద మహేష్,పాలకవర్గ సభ్యులు దండి రాములు,బొడ్డు తిరుపతమ్మ,కోడి వెంకన్న,పిట్ట ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీలో చేయూత పింఛన్ల పరిశీలన



**కారేపల్లి సెప్టెంబర్ 26 ప్రభాతవార్త**

సింగరేణి మండలం మాదారం గ్రామ పంచాయతీ పరిధిలో చేయూత పింఛన్ల లబ్ధిదారుల పరిశీలన పంచాయతీరాజ్ ఏఈ రాజశేఖర్ పర్యవేక్షణలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉమా నరేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ అందుతుందని ఏ ఒక్కరు దళారులను ఆశ్రయించవద్దని లబ్ధిదారుడే నేరుగా పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి కి సమస్యలు తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సెక్రెటరీ విజయ్ జ్యోర్ బాలాజీ భారతి వీరన్న కాసాని లక్ష్మీనారాయణ కోయాల శీను బట్టు నరసయ్య బట్టు సంగయ్య పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి



**కారేపల్లి సెప్టెంబర్ 27 ప్రభాతవార్త**

విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకుంటే ఉన్నత స్థానం పొందవచ్చని సింగరేణి సర్పంచ్ వీర ప్రతాప్ టోనీ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలోప్రపంచ టూరిజం డే సందర్భంగా ప్రిన్సిపల్ ఎన్ విజయ కుమారి పర్యవేక్షణలో కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులను సింగరేణి సర్పంచ్ అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశయాల కనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. విద్యార్థులు ప్రధానంగా కమ్యూనికేషన్ స్కిల్స్ అలవర్చుకోవడంతోపాటు పోటీ పరీక్షలకు తయారు కావాలన్నారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విద్యా ప్రమాణాలను మెరుగుపరచుకుంటేనే నేడు పోటీ యుగంలో విజేతలమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పోరాట జ్యోతి వీరనారి చాకలి ఐలమ్మ

**కామేపల్లి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త**

:భారతదేశ స్వాతంత్రం కోసం ఝాన్సీ లక్ష్మీబాయి పోరాటం చేస్తే తెలంగాణ కోసం వీరనారి చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య లాంటి వారు చేసిన అసాధారణ పోరాట ఫలితంగానే నేడు మనం తెలంగాణ ఫలితాలు అనుభవిస్తున్నామని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ తెలిపారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో చాకలి ఐలమ్మ 131వ, జయంతి సందర్భంగా బీసీ కులాల ప్రతినిధుల సమక్షంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి శుక్రవారం పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ నిజాం నిరంకుశ పరిపాలనలో గ్రామాలలో దొరలు భూస్వాములు దేశముఖ్ లు ప్రజలను, మహిళలను బానిసలుగా చేసి వెట్టి చాకిరి పేరుతో ప్రజల శ్రమను దోపిడీ చేస్తూ, రైతుల భూములను అక్రమంగా లాక్కొని, ఉచితంగా పనులు చేయించు కుంటున్న ఆ రోజులలో అందరూ భయపడి ఊరుకున్నారు. కానీ తనకున్న 4ఎకరాల భూమిని ఇవ్వనని చావనైన చస్తాను గాని భూమి ఇవ్వనని, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా దొరల అహంకారానికి వ్యతిరేకంగా ఎదురొడ్డి నిలబడి పోరాటం చేసిన చాకలి ఐలమ్మకు మద్దతుగా చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు, ఆంధ్ర మహాసభ కమ్యూనిస్టు పార్టీల సహకారంతో తిరుగుబాటు చేశారు.ఐలమ్మకు చదువు లేకపోయినా ఆత్మ గౌరవం కోసం పోరాటం చేసింది. భూమి మనది, శ్రమ మనది, పంటమ న్నది. అనుభవించేది పాలించేది దొరలా అని ప్రశ్నించే మొదటి గొంతుక అయింది చాకలి ఐలమ్మ అని కొనియాడారు.సమాజంలో జరిగే ప్రతి అన్యాయానికి ఒక మహిళగా ఆమె ఒక్కతే ఆదర్శం అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, శీలం పుల్లయ్య, పాటిబండ్ల ప్రసాద్, తురక బిక్షం,ఓబీసీ జిల్లా నాయకులు చల్ల మల్లయ్య, చింతలపెద్ద వెంకయ్య,బాధావత్ నాగరాజు, జక్కంపూడి వెంకటేశ్వర్లు,గుగులోత్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## వీబీజీ రాంజీ లో పనులు గుర్తించండి



కామేపల్లి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :

వీబీజీ రాంజీ పథకం లో భాగంగా ప్రణాళిక బద్ధంగా కొత్త పనులను గుర్తించాలని ఎంపీడీవో ధరావత్ సోంలాల్ కోరారు.కామేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో కొత్త పనుల గుర్తింపు పై శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్ లకు ఎంపీడీవో పలు సూచనలు చేశారు. ప్రణాళిక బద్ధంగా సోషల్ మ్యాప్, రిసోర్స్ మ్యాప్ ఆధారంగా పనులను గుర్తించాలని కోరారు. అందుకు సంబంధించిన నివేదికలను రూపొందించి అక్టోబర్ 2న జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయాలలో సర్పంచ్ ల అధ్యక్షతన నిర్వహించే గ్రామ సభలో నివేదికను చదివి గ్రామస్తులకు వివరించాలని కోరారు.అందుకు సంబంధించి తీర్మానాలను కూడా సభలో చేయాలని కోరారు.పథకంపై అందరికీ అవగాహన కల్పించాలన్నా రు.చేపట్టబోవు పనులను కూడా వివరించాలని అన్నారు.ఈ సమావేశంలో ఎం పి ఓ వి వి ఎస్ శాస్త్రి, ఏపీవో అద్దంకి శ్రీరాణి,ఈసీ దామాల వెంకటేశ్వర్లు, పి ఆర్ ఏ ఈ వేములపల్లి కేశవులు, టెక్నికల్ అసిస్టెంట్లు భాస్కర్, బావ్ సింగ్, సుప్రియ, కుమార్, మండల పరిధిలోని ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## అంబడిపూడి సునిల్‌కు డాక్టరేట్

కామేపల్లి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :



ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో అంబడిపూడి సునీల్ డాక్టరేట్ ( పీహెచ్డీ ) పట్టా అందుకున్నారు. ఖమ్మం జిల్లా మధిర మండల వాసి అంబటిపూడి జార్జి కుమారుడు సునీల్ ప్రస్తుతం కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా జేఎన్టీయూ పాలేరు లో విధులు నిర్వర్తిస్తున్నారు.

ఖిఎక్స్‌పెరిమెంటల్ ఇన్వెస్టిగేషన్ ఆన్ సెల్ఫ్‌హీలింగ్ బిహేవియర్, మెకానికల్ ప్రాపర్టీస్ అండ్ ట్రైబలాజికల్ బిహేవియర్ ఆఫ్ ఏఎల్ 2024 అలాయ్ విత్ పిబిఎస్ఎన్ అండ్ ఎన్ ఐ టి ఐ పార్టికల్స్‌ఖి అనే అంశంపై ఆయన చేసిన పరిశోధనకు ఈ డాక్టరేట్ ప్రదానం చేశారు.సీబీఐటీ (ఏ ) మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ ఎన్.వి. శ్రీనివాసులు, ప్రొఫెసరు, సిబిఐటీ , హైదరాబాద్ వారి పర్యవేక్షణలో (గైడ్), ఓయూ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం సీనియర్ ప్రొఫెసర్ పి. రమేష్ బాబు సహ పర్యవేక్షకులుగా (కోసూపర్వైజర్) వ్యవహరించగా ఆయన ఈ పరిశోధనను పూర్తి చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం పరీక్షల శాఖ ఈ మేరకు అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసింది.

## కొత్త లంకపల్లి గ్రామపంచాయతీలో పోషణ మాసం

పెనుబల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవా ర్త



కొత్త లంకపల్లి గ్రామపంచాయతీ నందు పోషణ మాసం సందర్భంగా ఏసీడీపీఓ మెహరున్నీసా ఆధ్వర్యంలో పోషణ మాసం ప్రోగ్రాం నిర్వహించారు. అంగన్వాడి కేంద్రాలలో ప్రీస్కూల్ నిర్వహణ విధానం గురించి ఈసీసీఈ డే నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలచే తయారుచేసిన ప్రీ స్కూలు మెటీరియల్స్ ప్రదర్శించడం మరియు గర్భవతులకు శ్రీమంతాలు, పిల్లలకు అక్షరాభ్యాసాలు నిర్వహించారు. తల్లులు తక్కువ ఖర్చుతో తీసుకోవలసిన పోషకాహారం గురించి ఎసిడిపీఓ వివరించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అనురాధ, ఆశ వెంకట లీల, అంగన్వాడీ టీచర్స్ పుష్ప, దేవిక, రాణి, గ్రామంలోని తల్లులు పాల్గొన్నారు.

## కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి రాజీనామా చేయాలి

కల్లూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవా ర్తే



ఒంద్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి డిమాండ్ చేశారు. శనివారం పార్టీ నిరసన కార్యక్రమం లో మాదినేని రమేష్‌కలిసి మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిష్పాక్షికంగా వ్యవహరించడంలో విఫలమైందని మండిపడ్డారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను, రాజ్యాంగ బద్ధ సంస్థలను కేంద్రంలోని అధికార పార్టీ తన స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుంటోందని, దీనికి ఎన్నికల కమీషనర్ సహకరించడం దారుణమని విమర్శించారు. తన్నీరు కృష్ణార్జునరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, పారదర్శకమైన ఎన్నికల విధానం కోసం ప్రతీ ఒక్కరూ పోరాడాలని పిలుపునిచ్చారు. . ఈ నిరసన కార్యక్రమంలో శీలం సత్యనారా యణ రెడ్డి, మాదల వెంకటేశ్వరరావు, వ దోమతోటి పుల్లయ్య, సామినేని హనుమయ్య, తిగుళ్ల బాబు, గంపల శ్రీనివాసరావు, తన్నీరు కృష్ణవేణి ,సామినేని వీరభద్రం శీలం పకీరమ్మ, పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ నేటి తరానికి ఆదర్శం :జిఎం.

.. సత్తుపల్లి సెప్టెంబర్ 26 ప్రభాత వార్త



సత్తుపల్లి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోతెలంగాణ రైతాంగ పోరాట వీరనారి, ధీరవనిత చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను ఏరియా జనరల్ మేనేజర్ సరికొండ వెంకటాచారి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు . ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. చాకలి ఐలమ్మ కేవలం ఒక వర్గానికి చెందిన నాయకురాలు కాదని, అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. భూస్వామ్య దోపిడీకి, అన్యాయానికి వ్యతిరేకంగా ఆమె చూపిన ధైర్యం, తెగువ, పోరాట స్ఫూర్తి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.చాకలి ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. యూనియన్ ప్రతినిధులు దారా భీమయ్య, నాగ ప్రకాష్ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ తెలంగాణ మహిళా శక్తికి, ఆత్మగౌరవ పోరాటానికి గొప్ప ప్రతీక అని అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన ఐలమ్మ చరిత్రను ప్రతి కుటుంబంతెలుసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం శ్రీనివాస్, కిష్టారం ప్రాజెక్ట్ ఆఫీసర్ సునీల్ వర్మ, ఏరియా ఇంజనీర్ సోమశేఖర్ ,సిహెచ్ పి డీజీఎం సాయినాథ్, జెవిఆర్ ఆపరేషన్ మేనేజర్ కళ్యాణ్రామ్,గుర్తింపుసంఘం నాయకులుసత్తుపల్లి ఏరియా హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్స్ అధికారులు సివిల్ సూపర్వైజర్లు నవీన్, రవీందర్, వెల్ఫేర్ అధికారి దారా కావ్య, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ వీరాభిమాని మృతి

పెనుబల్లి సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :



మండల పరిధిలోని కరాలపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వీరాభిమాని ఆళ్ళ. ముత్తయ్య 80 శనివారం ఉదయం మృతి చెందారు. ముత్తయ్య గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ శనివారం మృతి చెందారు. ముత్తయ్య మరణ వార్త తెలుసుకున్న పరిసర గ్రామాల ప్రజలు అనేకమంది ముత్తయి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు.వివిధ పార్టీల సీనియర్ రాజకీయ నాయకులు కనగాల. సాంబశివరావు కనగాల. వెంకటరావు, కాకా.సీతారాములు తేజావత్. తావు నాయక్, వివిధ గ్రామాల సర్పంచులు,మాజీ సర్పంచులు,అభిమానులు తదితరులు నివాళులర్పించారు.

## రోగి బంధువులకు ఐదు లక్షల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే



తల్లాడ సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

మండల పరిధిలోని బిల్లుపాడు కు చెందిన సిరికొండ వీరభద్రరావు అనారోగ్యంతో నిమ్స్ లో వైద్యం చేయించుకుంటుండగా రోగి నిరుపేద కావడంతో మెరుగైన వైద్యం కు డబ్బులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతుండగా గ్రామానికి చెందిన జక్కంపూడి కిషోర్ ఎమ్మెల్యే డాక్టర్ రాగమే దయానందకు ఫోన్ చేసి వివరించగా ఆమె ఐదు లక్షల ఎల్ ఓ సి రోగి బంధువులకు అందజేయడంతో గ్రామస్తులు హర్ష వెలిబుచ్చారు ఈ కార్యక్రమంలో కోడూరు రాము తాళ్ల జోసెఫ్ నాగుల్ మీరా పాల్గొన్నారు

## రైతు సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

తల్లాడ సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

దేశవ్యాప్తంగా రైతులు కార్పొ రేటికరణ విదేశీ వాణిజ్య వ్యాపారాల వల్ల



రైతులు తీవ్ర ఇబ్బందులు వాడాల్సి వస్తుందని రై సంఘం జిల్లా నేత మాదినేని రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు శనివారం తల్లాడ స్థానిక దొడ్డ కృష్ణయ్య భవనంలో సీపీఎం మండల కమిటీ సమావేశం పులి కృష్ణయ్య అధ్యక్షతన జరిగింది దేశవ్యాప్తంగా రైతులు కార్పొరేటీకరణ, విదేశీ వాణిజ్య ఒప్పందాల వల్ల తీవ్ర నష్టాలను రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, ప్రభుత్వ విధానాలపై నల్లగొండలో నవంబర్ 15 నుంచి 18 వరకు జరిగే రైతు సంఘం జాతీయ మహాసభల్లో విస్తృతంగా చర్చించి, భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రస్తుతం లాభదాయకంగా ఉన్న పామాయిల్ సాగును ప్రోత్సహిస్తూ రైతులను ఆ దిశగా ప్రోత్సహించారని ఆయన పేర్కొన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం విదేశీ దిగుమతులపై సుంకాన్ని తగ్గించడంతో ప్రస్తుతం పామాయిల్ రైతులు నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల వ్యవసాయ రంగం దెబ్బతింటోందని, కార్పొరేట్ విధానాలను ప్రోత్సహించే ప్రయత్నాలు జరుగుతున్నాయని మాదినేని రమేష్ విమర్శించారు. ఈ నేపథ్యంలో జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు మాచర్ల భారతి, డివిజన్ కార్యదర్శి సేలం సత్యనారాయణ రెడ్డి, మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్ రావు, కళ్యాణపు కృష్ణయ్య, సత్తెనపల్లి నరేష్, సేలం ఫకీరమ్మ, చల్లా నాగేశ్వరరావు, ఐలూరి రామిరెడ్డి, కట్టా దర్గయ్య, పులి వెంకట నరసయ్య, వేడి బిక్షం, కర్లకంటి శ్రీనివాసరావు, పారసోని వెంకటయ్య, గండమాల ఆనందరావు, పారసాని లత, అనుమోలు కృష్ణయ్య పాల్గొన్నారు.

## గెస్ట్, కాంట్రాక్ట్ లెక్చరర్ల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26:



తెలంగాణలోని గెస్ట్, కాంట్రాక్ట్ లెక్చరర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి, అసెంబ్లీ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. లెక్చరర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, సమస్యలను పరిశీలించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని, తగిన పరిష్కారం లభించేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్లలో అవినీతికి తావులేదు

## లబ్ధిదారులు ఎవరికీ లంచాలు ఇవ్వొద్దు..

**పారదర్శకంగా నిర్మాణాలు చేపట్టాలి**

**అధికారులతో రాష్ట్ర విజిలెన్స్ ఆఫీసర్ బలరాం ప్రమాణం**

కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో అవినీతికి ఏమాత్రం తావులేకుండా పటిష్టమైన పర్యవేక్షణ చేపట్టాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ విజిలెన్స్ ఆఫీసర్ పీ. బలరాం అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలు, నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా జరిగేలా క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షి ంచాలని సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కార్యాలయంలో శనివారం జిల్లాలోని గృహ నిర్మాణ శాఖ అసిస్టెంట్ ఇంజినీర్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రగతిపై బలరాం సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఇప్పటివరకు చేపట్టిన ఇళ్ల నిర్మాణం, పనుల పురోగతి, నాణ్యతా ప్రమాణాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఏ స్థాయి అధికారికైనా, సిబ్బందికైనా లంచం ఇవ్వకూడదని స్పష్టం చేశారు. లబ్ధిదారులకు ఈ విషయంపై విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. అవినీతి రహితంగా విధులు నిర్వహిస్తామని అధికారులతో ఆయన ప్రమాణం చేయించారు. సమీక్షలో జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ (పీడీ) సవేరాం, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, అసిస్టెంట్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

## కోతుల సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం

**డివిజన్లలో ప్రత్యేక బోన్ల ఏర్పాటు**

**కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్**

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

:పట్టణ ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్న కోతుల బెడదను శాశ్వతంగా పరిష్కరించడమే ధ్యేయంగా కార్పొరేషన్ యంత్రాంగం పనిచేస్తోందని కొత్తగూడెం నగర మేయర్ మూడ్ గణేష్ స్పష్టం చేశారు. కార్పొరేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో కోతుల బెడద తీవ్రరూపం దాల్చిన నేపథ్యంలో శనివారం 16వ డివిజన్ పరిధిలోని రామవరం అంబేడ్కర్ చమన్ వద్ద కోతులను బంధించేందుకు ప్రత్యేక బోన్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బోన్ల ఏర్పాటు ప్రక్రియతో పాటు కోతులను బంధించే విధానాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పట్టణంలోని 60 డివిజన్లలో ఎక్కడెక్కడ కోతుల బెడద ఎక్కువగా ఉందో ఆయా ప్రాంతాలను గుర్తించి సమస్యను పరిష్కరించేందుకు నిపుణులైన బృందాలను రప్పించినట్లు వెల్లడించారు. పలు డివిజన్లలో ఇప్పటికే కోతుల దాడుల్లో స్థానికులు గాయపడిన ఘటనలు తమ దృష్టికి వచ్చాయని, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆదేశాలతో పాటు స్థానిక కార్పొరేటర్లు, ప్రజల విజ్ఞప్తుల మేరకు యుద్ధప్రాతిపదికన ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం, భయాందోళనలు కలగకుండా అన్ని డివిజన్లలో విడతలవారీగా కోతులను పట్టుకుని సురక్షి తమైన అటవీ ప్రాంతాలకు తరలించేలా ప్రత్యేక ప్రణాళికతో ముందడుగు వేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో 16వ డివిజన్ కార్పొరేటర్ మునిగడప పద్మ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మునిగడప వెంకటేశ్వర్లు, బ్రాంచ్ కార్యదర్శి మర్రి గోపికృష్ణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు బాలకృష్ణ, చారి, జవాన్ లక్ష్మణ్, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.



## దోపిడీపై తిరుగుబాటు స్ఫూర్తిని నేర్పిన సాయుధ పోరాట యోధులు

**సిపిఐ జిల్లా కార్యదర్శి**

**ఎస్ కె సాబీర్ పాషా**

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:



నాటి సాయుధ పోరాట అమరవీరుల త్యాగాల పునాదులపైనే నేటి స్వేచ్ఛా తెలంగాణ ఆవిష్కృతమైందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా స్పష్టం చేశారు. వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని శనివారం కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దొరల గడీల అణచివేతపై, భూస్వామ్య దోపిడీపై ఐలమ్మ సాగించిన వీరోచిత పోరాటం తరతరాలకు ఆదర్శప్రాయమని కొనియాడారు. నాడు కమ్యూనిస్టు పార్టీ అందించిన ఎర్రజెండా అండతోనే సామాన్య మహిళ సైతం తుపాకీ పట్టి నిజాం గుండాలను ఎదిరించిందని గుర్తుచేశారు. భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను పాలకులు మరుగున పరిచే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. నేటికీ పేదలకు భూమి, గూడు అందని ద్రాక్షగానే మిగిలాయని, కార్పొరేట్ శక్తుల దోపిడీ రోజురోజుకూ పెరిగిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, నాయకులు నేరెళ్ల రమేష్, బోయిన విజయ్ కుమార్, ధనరాజ్, అన్నం లక్ష్మీ నారాయణ, సుంకర అజిత్, భూస రాజు, చింతాల రాజు, వసంత రావు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవ ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయాలి

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:




విద్యార్థుల హక్కులు, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం ఏఐఎస్ఎఫ్ నిరంతరం పోరాడుతోందని జిల్లా కార్యదర్శి వరక అజిత్ అన్నారు. హనుమకొండ వేదికగా 28, 29, 30 తేదీల్లో నిర్వహించనున్న ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవ ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఉత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అజిత్ మాట్లాడుతూ విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, హాస్టల్ సమస్యలు, అధ్యాపకుల కొరత, ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి ఉద్యమాలను ఉధృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మాణిక్యాల వినయ్, రాజ్‌కమల్, మురళి, సమీర్, కళ్యాణి, వసంత, కవిత తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో జరిగే ఏఐకేఎంఎస్ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26:

రైతు కూలీల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 28, 29, 30 తేదీల్లో ఖమ్మం పట్టణంలో జరిగే ఏఐకేఎంఎస్ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఇఫ్టూ జిల్లా కార్యదర్శి సీతారామయ్య నాయకులు, కార్యకర్తలను కోరారు. మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ నాయకులు శనివారం మండలంలోని పలు గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. అనంతరం మండల కార్యదర్శి వల్లోజు రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఇఫ్టూ జిల్లా కార్యదర్శి సీతారామయ్య మాట్లాడుతూ పత్తికి గిట్టుబాటు ధర కల్పించి, పత్తి క్వింటా ధర పది వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతంగ సమస్యలపై సెప్టెంబర్ 28న ఖమ్మంలో జరిగే భారీ ప్రదర్శన, బహిరంగ సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు జవ్వాజి నరసరావు, బత్తుల గోపి, తెల్లం వెంకటరావు, కల్తి రామయ్య, కూరాకుల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.




## జీజీహెచ్‌లో తాగునీటి సమస్యకు చెక్‌రూ.2.50 లక్షలతో కొత్త బోరు

**మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం: మేయర్ మూడ్ గణేష్**

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:



కొత్తగూడెం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా మున్సిపల్ కార్పొరేషన్ చర్యలు చేపట్టింది. కార్పొరేషన్ సాధారణ నిధుల నుంచి రూ.2.50 లక్షలతో ఏర్పాటు చేసిన కొత్త బోరు పనులను శనివారం మేయర్ మూడ్ గణేష్ పరిశీలించారు. బోరు ద్వారా సమృద్ధిగా భూగర్భ జలాలు లభించడంతో మేయర్ సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా నలుమూలల నుంచి ప్రతిరోజూ వందలాది మంది రోగులు, వారి సహాయకులు ఆస్పత్రికి వస్తుంటారని, గత కొంతకాలంగా తాగునీటి కొరతతో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. సమస్యను గుర్తించిన వెంటనే కార్పొరేషన్ నిధులతో బోరు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజారోగ్య కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని, ప్రజోపయోగ కేంద్రాల్లో సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపడతామని మేయర్ తెలిపారు. మున్సిపల్ అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బంది, ఆస్పత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గాలివాన బీభత్సం..

**దంతలబోర ఎస్సీ కాలనీని పరిశీలించిన ఎంపీడీవో పి. రాజారావు**

పాల్వంచ, సెప్టెంబర్ 26,ప్రభాత వార్త:



పాల్వంచ మండలంలోని దంతలబోర గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో బుధవారం సాయంత్రం వీచిన భారీ గాలివాన బీభత్సం సృష్టించింది. గాలివాన ధాటికి పలు ఇళ్లు దెబ్బతినగా, కొన్ని గృహాలు పాక్షి కంగా కూలిపోయాయి. అలాగే పలుచోట్ల చెట్లు విరిగి పడటంతో పాటు విద్యుత్ స్తంభాలు నేలకొరిగి స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.సంఘటనపై సమాచారం అందుకున్న పాల్వంచ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) పి. రాజారావు గురువారం దంతలబోర ఎస్సీ కాలనీని సందర్శించి గాలివాన ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించి బాధిత కుటుంబాలతో మాట్లాడి వారి సమస్యలు, నష్ట వివరాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీడీవో పి. రాజారావు మాట్లాడుతూ, గాలివాన వల్ల జరిగిన నష్టాన్ని సంబంధిత అధికారులతో వెంటనే నమోదు చేయించి, ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హులైన బాధితులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు, విరిగిపడిన చెట్ల తొలగింపుతో పాటు అవసరమైన పునరుద్ధరణ పనులను సంబంధిత శాఖల సమన్వయంతో త్వరితగతిన చేపడతామని పేర్కొన్నారు.బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి అందాల్సిన అన్ని రకాల సహాయాన్ని అందించేందుకు అధికారులు కట్టుబడి ఉన్నారని ఎంపీడీవో భరోసా ఇచ్చారు.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం

**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:**



జిల్లా కేంద్ర గ్రంథాలయంలో తెలంగాణ ఉద్యమ వీరవనిత చాకలి ఐలమ్మ 131వ జయంతిని ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, కార్యదర్శి కె. కరుణకుమారి ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భూమి, భుక్తి, వెట్టి చాకిరీ విముక్తి కోసం ఐలమ్మ చేసిన పోరాటం చిరస్మరణీయమని, అణగారిన వర్గాల హక్కులు, ఆత్మగౌరవం కోసం ఆమె చూపిన ధైర్యం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. విద్యార్థులు, యువత ఆమె జీవిత చరిత్రను తెలుసుకుని పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రేడ్2 గ్రంథాలయాధికారి ఎస్. లలితకుమారి, జి. మణిమృదుల, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల అభివృద్ధికి అండగా ఉంటా:

**ఎమ్మెల్యే జారె**

**ఎమ్మెల్యేను కలిసిన ములకలపల్లి సర్పంచుల బృందం**

**ములకలపల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:**

ములకలపల్లి మండలంలోని గ్రామ పంచాయతీల అభివృద్ధికి అండగా ఉంటూ ప్రజా సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ హామీ ఇచ్చారు. మండలంలోని పలువురు సర్పంచులు శనివారం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. నిధుల కొరత కారణంగా రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు, పంచాయతీ భవనాల మరమ్మతులు తదితర పనులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు. సర్పంచులు తెలిపిన సమస్యలపై ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సానుకూలంగా స్పందించారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. పంచాయతీల వారీగా సమస్యలను పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. దశలవారీగా అన్ని గ్రామ పంచాయతీల్లో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముత్యాలంపాడు సర్పంచ్ కల్లూరి కిషోర్, రాచన్నగూడెం సర్పంచ్ మడకం విజయ్, మూకమామిడి సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి ్మ, తిమ్మంపేట సర్పంచ్ తుర్ర శీను, పాతగంగారం సర్పంచ్ సోడె చైతన్య, పొంగళ్ళపల్లి సర్పంచ్ మడకం రవి, కమలాపురం సర్పంచ్ వగ్గేల రాధ, చవిటిగూడెం సర్పంచ్ తనం పద్మ, పూసుగూడెం సర్పంచ్ బానోత్ ధర్మ తదితరులు పాల్గొన్నారు.



# వైద్య ఆరోగ్యసేవల్లో నిరక్ష్యం వహించొద్దు

**వైద్య ఆరోగ్యశాఖ జిల్లాధికారి తుకారం రాథోడ్..**

**నిబంధనలు ఉల్లంఘిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవు..**

**ప్రభుత్వ ఆరోగ్య సేవల పట్ల పల్లె ప్రజల్లో విశ్వాసం పెరగాలి**

**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 26(ప్రభాతవార్త):**



ప్రజలకు అందుతున్న ప్రభుత్వ వైద్య ఆరోగ్య సేవలను మెరుగుపరచడంతో పాటు ప్రైవేట్ వైద్య సంస్థల నిబంధనల అమలు. తదితర అంశాలను నిరంతరం పర్యవేక్షి స్తున్నట్లు... తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ జిల్లాధికారి డాక్టరు తుకారం రాథోడ్ తెలిపారు. అన్నపురెడ్డిపల్లి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్నపురెడ్డిపల్లి పల్లె దవాఖాన. ప్రైవేటు డయాగ్నస్టిక్ సెంటర్లను డిఎంహెచ్ఓ ఆకస్మికంగా శనివారం తనిఖీ చేశారు. పల్లె దవాఖానాలో నిర్వహిస్తున్న ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన రికార్డులు. ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. గర్భిణీలు బాలింతలు చిన్నారులు వృద్ధులు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులకు అందుతున్న ఆరోగ్య సేవలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రాల్లో రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా ఖచ్చితమైన వివరాలతో నమోదు చేసి నిర్వహించాలని సిబ్బందికి సూచనలు చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆరోగ్య సేవలను సమయానికి అందించడంతో పాటు అవసరమైన సందర్భాల్లో జిల్లా కేంద్రంలోని ఆరోగ్య వైద్య కేంద్రాలకు పంపించి. వైద్య చికిత్సలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పల్లె ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలపై విశ్వాసం పెరిగేలా సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు.

**డయాగ్నస్టిక్ సెంటర్లలో తనిఖీలు:**

అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని రెండు ప్రైవేట్ డయాగ్నస్టిక్ సెంటర్లలను ఆకస్మికంగా డీఎంహెచ్ఓ తనిఖీ చేశారు. ఆయా కేంద్రాల్లో నిర్వహిస్తున్న కార్యకలాపాలు. డయాగ్నస్టిక్ సెంటర్ల రిజిస్ట్రేషన్లు. అనుమతుల వివరాలను పరిశీలించారు. ఒక డయాగ్నస్టిక్ సెంటర్ నమోదు లేకుండా నిర్వహిస్తున్నట్లు గుర్తించి. సంబంధిత నిర్వాహకుడికి డీఎంహెచ్ఓ నోటీసు జారీ చేశారు. నిబంధనలకు అనుగుణంగా అవసరమైన వివరాలతో మూడు రోజుల్లోగా వివరణ సమర్పించాలని ఆదేశించారు. ప్రభుత్వ అనుమతి నిబంధనలను ప్రైవేట్ డయాగ్నస్టిక్ కేంద్రాలు పాటించాలని. ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న వైద్య నిర్ధారణ సేవల్లో నిరక్ష ్యం వహించొద్దన్నారు. నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారి పేర్కొన్నారు.

**బాలికలకు ఆరోగ్యంపై అవగాహన:**

అన్నపురెడ్డిపల్లి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)ను సందర్శించారు. విద్యార్థినిలుతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకున్నారు. వ్యక్తిగత పరిశుభ్రత. ఆహారపు అలవాట్లు. అంటువ్యాధులు. శ్వాసకోస వ్యాధులపై అవగాహన కల్పించారు. యాంటీ రేబీస్ వారోత్సవం సందర్భంగా ప్రాణాంతకమైన రాబిస్ వ్యాధి నివారణ. కుక్కలతో అప్రమత్తంగా వ్యవహరించడం. కుక్కకాటు గురైనప్పుడు భయపడకుండా వెంటనే గాయాన్ని శుభ్రమైన నీరు. సబ్బుతో కడిగి ఆలస్యం చేయకుండా సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి వెళ్లి. వైద్యుల చికిత్స తీసుకోవడం ద్వారా దానిని నివారించవచ్చని తెలిపారు. విద్యార్థినులు రోజువారీ ఆహారంలో ఆకుకూరలు కూరగాయలు పండ్లు. పప్పుధాన్యాలు పాలు. ఇతర పోషక పదార్థాలను తగిన మోతాదులో తీసుకోవాలని. శారీరక మానసిక ఆరోగ్యానికి పోషకాహారం ఎంతో అవసరమని. సమతుల్య పోషకాహారం ప్రాముఖ్యతను డీఎంహెచ్ఓ వివరించారు. ఈ సందర్భంగా ఆరోగ్యకరమైన విద్యార్థులే ఆరోగ్యకరమైన సమాజానికి పునాదని డీఎంహెచ్ఓ హితవుపలికారు. ప్రతి ఒక్కరి రోజువారి జీవితంలో ఆరోగ్య రక్షణ అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వి బి జి రాంజీ పథకంపై వర్క్ షాప్

**దుమ్ముగూడెం :ప్రభాతవార్త (సెప్టెంబర్ 26)**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వి బిజి రామ్ జి పథకంపై శనివారం గంగోలు గ్రామం వద్ద రైతు వేదికలో అధికారులు వర్క్ షాప్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి భద్రాచలం శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో రాబోయే మూడు సంవత్సరాలకుగాను అక్టోబర్ నెల నుండి ఒక విడతగా జూన్ మాసం వరకు ఒక ప్రణాళికను అధికారులు సిద్ధం చేశారు అలాగే రాబోవు మూడు సంవత్సరాలకు కూడా ప్రాణాలికలు తయారు చేయనున్నట్లు అధికారులు వర్క్ షాప్ లో తెలిపారు వీబీజీ రాంజీ సంబంధించి 375 పనులు ఉన్నాయని వాటిని సమర్థవంతంగా ఉపయోగించుకుంటూ ప్రణాళికను ప్రతి గ్రామ పంచాయతీ నుంచి తయారు చేయవలసి ఉంటుందనీ ఎంపీడీవో వివేక్ రామ్ తెలిపారు చేపట్టే పనులకు సంబంధించి ప్రభుత్వ పాఠశాలల్లో అడిషనల్ క్లాస్ రూమ్స్ కిచెన్ షెడ్లు కాంపౌండ్ వాల్స్ అంగన్వాడీ బిల్డింగ్ రిపేర్సు అంగన్వాడీ బిల్డింగు కాంపౌండ్ వాల్ ఉన్నాయని ప్రతి స్కూల్ నందు టాయిలెట్స్ నిర్మాణం గ్రామపంచాయతీ సంబంధించి రచ్చబండలు లైబ్రరీ ఇతర పనులు కూడా ఇందులో పొందుపరచడం జరిగిందని సమావేశంలో అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో సి ఈ ఓ నాగలక్ష్మి ్మ దుమ్ముగూడెం చర్ల మండలాలకు చెందిన అధికారులు వివిధ శాఖల అధికారులు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు




## ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలి

**ఎస్సై మేడా ప్రసాద్**

**ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు**

**బూర్గంపహాడ్ ,ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేనిప్రోలు గ్రామంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని గ్రామంలోని ఐలమ్మ విగ్రహానికి బూర్గంపహాడ్ ఎస్సై మేడా ప్రసాద్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రజక సంఘం మండల అధ్యక్షులు ముదిగొండ వీరన్న, సంఘం నాయకులు సత్తిబాబు, మహిళలు ఎస్సై మేడా ప్రసాద్‌తో కలిసి కేక్ కట్ చేసి ఐలమ్మ జయంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం ఐలమ్మ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలు, సామాజిక న్యాయం కోసం ఆమె చేసిన పోరాటం సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సంఘం మండల అధ్యక్షులు ముదిగొండ వీరన్న మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. మహిళలు ధైర్యంగా ముందుకు సాగేందుకు ఐలమ్మ జీవితం ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో రజక సంఘం నాయకులు, మహిళలు, గ్రామస్థులు పాల్గొని చాకలి ఐలమ్మకు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాటం వెంకటరామిరెడ్డి, సీతారామిరెడ్డి, నాయకులు చెంచలపు రాములు, చెంచలపు చంటి, చెంచలపు శ్రీకాంత్, కోటేశ్వరరావు, నాగరాజ, భరత్ పాల్గొన్నారు.

